స్వాతంత్ర్య సమరానికి అక్షరాయుధాలు అందించిన అగ్రశ్రేణి దినపత్రిక

ఆంధ్రపత్రిక

వ్యవస్థాపకులు : దేశోద్ధారక కాశీనాథుని నాగేశ్వరరావు పంతులు

ANDHRA PATRIKA — Simultaneously Published From VIJAYAWADA & HYDERABAD — Regd. H/VJ No. 49

సంపుటం: 77; సంచిక: 339 ఉదయం * * * — విజయవాడ ఆదివారం 10-3-91 — పుటలు: 8, + ఆదివారం అనుబంధం పుటలు 16; వెల: రు. 1-75 పైసలు

కలువపూల లో
డైనమిక్ లేడీరైటర్ ఆదూరి సావిత్రి
సీరియల్
ఈతరం ఆడది
పై సంచికలో ప్రారంభం!

లేడీస్&జంట్స్ షోరూమ్
సూటింగ్స్,షర్టింగ్స్,శారీస్
&డ్రస్ మెటీరియల్స్
కామధేను టెక్స్‌టైల్ కాంప్లెక్స్
బిసెంట్‌రోడ్ - విజయవాడ-2

ఊహాగానాలకు ఊరి, ప్రతిష్టంభనకు తెర!

ఎన్నికల కేరాజీవ్ వోటు!

న్యూఢిల్లీ, మార్చి 9 : ప్రభుత్వం ఏర్పాటుకు తమకు అవకాశం ఇవ్వవలసిందిగా కోరరాదన్న తమ పార్టీ వైఖరిని కాంగ్రెస్ [ఐ] అధ్యక్షుడు శ్రీ రాజీవ్‌గాంధీ నేడు వ్యక్తం చేస్తూ లోక్‌సభకు సత్వరమే ఎన్నికలు జరగాలని తాము కోరుతున్నామని చెప్పారు.

శ్రీ రాజీవ్‌గాంధీ నేడు రాష్ట్రపతి శ్రీ ఆర్. వెంకట్రామన్‌ను కలుసుకొన్న అనంతరం విలేకరులతో మాట్లాడుతూ పలువురు జనతాదళ్ (ఎస్) ఎం.పి.లు తమకు మద్దతు ఇవ్వగలమని చెప్పినప్పటికి ప్రభుత్వం ఏర్పాటు చేయాలన్న ఉద్దేశ్యం కాంగ్రెస్ [ఐ]కి లేదని స్పష్టం చేశారు.

పలువురు ప్రతిపక్ష నాయకులు చెబుతున్నట్టు దొడ్డిదారిన అధికారంలోకి రావాలని కాంగ్రెస్ [ఐ] ప్రయత్నిస్తోందన్న ఊహాగానాలన్నింటికి శ్రీ రాజీవ్ ప్రకటన వల్ల తెరపడినట్టయింది. తమ పార్టీ మధ్యంతర ఎన్నికలను కోరుతోందని తాను రాష్ట్రపతికి స్పష్టంగా తెలిపానని శ్రీ రాజీవ్ అన్నారు. చంద్రశేఖర్ తమ ప్రభుత్వం రాజీనామా సమర్పించిన తర్వాత, ప్రభుత్వం ఏర్పాటుకు కాంగ్రెస్ [ఐ] ప్రయత్నిస్తోందన్న అనుమానాన్ని వ్యక్తం చేస్తూ పత్రికల్లో గందర

గోళపూరితమైన వార్తలు వస్తున్న దృష్ట్యా తాను రాష్ట్రపతిని కలుసుకొని తమ పార్టీ వైఖరి స్పష్టం చేశానని శ్రీ రాజీవ్ తెలియజేశారు. ఇప్పుడు సత్వరంగా ఎన్నికలు జరగాలని, దీనిపై ఇక రాష్ట్రపతి ప్రకటన వెలువడడమే తరువాయి అని ఆయన అన్నారు. ఎన్నికల్లో జనతాదళ్ (ఎస్)తో మీ పార్టీ పొత్తు పెట్టుకుంటుందా అని అడగ్గా, ఆ విషయంపై ఇంకా నిర్ణయం తీసుకోవాల్సి వున్నదని శ్రీ రాజీవ్ బదులు చెప్పారు.

చంద్రశేఖర్ ప్రభుత్వం రాజ్యాంగ సంక్షోభం సృష్టిస్తోందని ఆయన ఆరోపించారు. శ్రీ చంద్రశేఖర్‌కు తమ పార్టీ మద్దతు ఉపసంహరించుకోలేదని ఆయన స్పష్టం చేశారు. ఇప్పటికే కాంగ్రెస్ [ఐ] మద్దతు శ్రీ చంద్రశేఖర్‌కు కొనసాగుతోందని ఆయన చెప్పారు. గుజరాత్, ఉత్తరప్రదేశ్ ప్రభుత్వాలకు తమ పార్టీలు మద్దతును గురించి శ్రీ రాజీవ్ ప్రస్తావిస్తూ ఈ విషయమై ఇంతవరకు తాము ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని చెప్పారు. గుజరాత్ ముఖ్యమంత్రి శ్రీ చిమన్‌భాయ్ పటేల్ తమ మంత్రివర్గానికి కాంగ్రెస్ [ఐ] మద్దతు కోరే విషయాన్ని తమ పార్టీ ప్రధాన కార్యదర్శితో చర్చలు జరిపారని ఆయన తెలిపారు.

గుజరాత్ వ్యవహారాలు చూసే కాంగ్రెస్ [ఐ] ప్రధాన కార్యదర్శి ఈ చర్చల ఫలితాలు తనకు తెలుపుతారని ఆయన అన్నారు. తన రాజీనామా విషయంలో ప్రధాని శ్రీ చంద్రశేఖర్ ఏకపక్షంగా నిర్ణయం తీసుకొని సంక్షోభాన్ని సృష్టించారని శ్రీ రాజీవ్ అన్నారు. రాష్ట్రపతి ప్రసంగానికి అభినందన తెలిపే తీర్మానం మీద చర్చకు సభా వ్యవహారాల కమిటీ తగిన సమయం కేటాయించింది. కనుక దీనిని పొడిగించి వుండవచ్చునని ఆయన అన్నారు. ఈ చర్చను

ప్రభుత్వంఏర్పాటు పై మోజు లేదు

పొడిగించడం కోసం జనతాదళ్ (ఎస్) పలువురు సభ్యులు మాట్లాడడానికి వ్యవధి కేటాయించి, సమస్య పరిష్కారానికి ఆ విధంగా సమయం చిక్కించుకొని వుండాల్సిందని ఆయన పేర్కొన్నారు. లోక్‌సభలో కాంగ్రెస్ [ఐ]కి 400కు పైగా సీట్లు వున్నపుడు తాను ఇదే విధమైన సమస్యను ఎదుర్కొన్నానని ఆయన అన్నారు.

రాష్ట్రపతికిగాని, ప్రధానికిగాని తాను లేఖ వ్రాసినట్లు వచ్చిన వార్త లను శ్రీ రాజీవ్ ఖండించారు.

అయితే శ్రీ చంద్రశేఖర్‌తో టెలిఫోన్‌లో సంభాషణలు జరిపానని ఆయన ధృవపరిచారు. కాని వివరాలు వెల్లడించడానికి నిరాకరించారు.

శ్రీ చంద్రశేఖర్ రాజీనామా వల్ల ఏర్పడిన రాజ్యాంగ సంక్షోభాన్ని గురించి ఆయన ప్రస్తావిస్తూ అతి తక్కువ ప్రమాదకర ప్రభావాలు కలిగించే మార్గాన్ని రాష్ట్రపతి అవలంబించాల్సి వున్నదని అన్నారు.

వోట్ ఆన్ అక్కౌంట్, నాలుగు రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతమైన పుదుచ్చేరి బడ్జెట్‌ల ఆమోదం, పంజాబ్‌లో రాష్ట్రపతి పాలన పొడిగింపు, రాష్ట్రపతి ప్రసంగానికి అభినందన తెలిపే తీర్మానం ఆమోదానికి తమ పార్టీ మద్దతు ఇవ్వగలదని శ్రీ రాజీవ్ తెలిపారు.

ఆపద్ధర్మ ప్రధాని అన్నిటికీ అర్హుడే

న్యూఢిల్లీ, మార్చి 9 : ఆపద్ధర్మ ప్రభుత్వం ఫైనాన్స్ బిల్లులు ప్రవేశపెట్టడానికి రాజ్యాంగ రీత్యా ఎలాంటి అవరోధం లేదని రాష్ట్రపతి శ్రీ ఆర్. వెంకట్రామన్ లోక్‌సభ సభాపతి శ్రీ రబీరేకు, శ్రీ చంద్రశేఖర్‌కు వ్రాసిన ఒక లేఖలో స్పష్టం చేశారు.

ఆపద్ధర్మ ప్రధానికి ప్రధానితో సమానమైన ప్రతిపత్తి వుందని రాష్ట్రపతి స్పష్టం చేసినట్లు తెలుస్తున్నది.

ఇది ఇలా వుండగా ప్రస్తుత ప్రతిష్టంభనను తొలగించే ప్రయత్నంగా శ్రీ వెంకట్రామన్ వివిధ న్యాయ, రాజ్యాంగ నిపుణులతో చర్చలు కొనసాగిస్తున్నారు.

"వేగుల వ్యవహారం నాకేమి తెలియదు"

న్యూఢిల్లీ, మార్చి 9 : ప్రస్తుత రాజకీయ సంక్షోభానికి పరిష్కారం కనుగొనేందుకు అన్ని రాజకీయ పక్షాల నాయకులను రాష్ట్రపతి ఆహ్వానించి చర్చించాలని, ఇదొక్కటే ఉత్తమ పరిష్కారమార్గమని జనతాదళ్ (ఎస్) ప్రధాన కార్యదర్శి శ్రీ ఓమ్‌ప్రకాష్ చౌతాలా అన్నారు.

హర్యానా ముఖ్యమంత్రిగా కూడా పనిచేసిన శ్రీ చౌతాలా శనివారమే లండన్ నుండి తిరిగి వచ్చారు. ప్రస్తుత దశలో ఎన్నికలపట్ల రాజకీయ పక్షాలు గాని, సాధారణ ప్రజలు గాని ఆసక్తితో లేరని, దేశం ఇప్పుడు అనేక సమస్యలను ఎదుర్కొంటున్నదని అన్నారు. అందువల్ల ఏకాభిప్రాయాన్ని రూపొందించేందుకు వివిధ రాజకీయ పక్షాలతో రాష్ట్రపతి సంప్రదింపులు జరపాలని కోరారు. అయితే నైతిక విలువలను కాపాడేందుకు పదవీత్యాగం చేసిన శ్రీ చంద్రశేఖర్ మినహా మరొకరు ఎవరిని ప్రధానమంత్రిగా తమ పార్టీ అంగీకరించదని శ్రీ చౌతాలా అన్నారు.

కాంగ్రెస్ (ఐ) అధ్యక్షులు శ్రీ రాజీవ్‌గాంధీ ఇంటి వద్ద హర్యానా వేగులు నిఘా చేశారనే ఘటనలో తన హస్తమేమీలేదని శ్రీ చౌతాలా వివరించారు. అయినా ఐదు సంవత్సరాలపాటు ప్రధానమంత్రిగా పనిచేసిన శ్రీ రాజీవ్‌గాంధీ ఈ వ్యవహారంలో బాల్య చాపల్యంతో వ్యవహరించటం బాగోలేదన్నారు. కావాలంటే దీనిపై శ్రీ రాజీవ్ గాంధీ స్వయంగా కాని తన మనుషుల ద్వారా గాని దర్యాప్తు జరిపించుకోవచ్చని, ఇందులో తనకు పాత్ర ఉన్నదని నిరూపిస్తే రాజకీయాల నుండి నిష్క్రమించడానికి సిద్ధమేనని శ్రీ చౌతాలా పేర్కొన్నారు. జనతాదళ్ (ఎస్) ప్రభుత్వాన్ని బలపరుస్తున్న కాంగ్రెస్ పార్టీ ప్రస్తుత రాజకీయ సంక్షోభానికి కారణమన్నారు. ఉత్తరప్రదేశ్, గుజరాత్‌లలోని జనతాదళ్ (ఎస్) ప్రభుత్వాలు గతి ఎమవుతుందని ప్రశ్నించగా ఇప్పటికి కూడా కాంగ్రెస్ (ఐ) మద్దతును ఉపసంహరించుకోలేదని, మద్దతు ఉపసంహరిస్తే మాత్రం ప్రభుత్వాలు పడిపోతాయని చెప్పారు. వేచి

'వార్' దాడిలో యం.సి.పి.ఐ. కార్యకర్త హత్య

హైదరాబాద్, మార్చి 9: వరంగల్ జిల్లా బిక్కోజిపల్లి గ్రామం వద్ద పీపుల్స్‌వార్ గ్రూప్ నక్సలైట్‌లు దాడి జరిపి యం.సి.పి.ఐ. కార్యకర్త శ్రీ యం. మల్లయ్యను హత్యచేశారు. 11 మంది సాయుధ తీవ్రవాదుల దళం ఈ దాడి జరిపింది. మల్లయ్య ఇంట్లోకి వీరందరు చొరబడి పోలీసు ఇన్‌ఫార్మర్ అనే అనుమానంపై కాల్చివేసారు.

దాడిచేసిన నక్సలైట్‌ల దళంలో ఇద్దరు మహిళలు కూడా వున్నారని జిల్లా పోలీసు సూపరింటెండెంట్ శ్రీ పి. కోటేశ్వరరావు తెలియజేశారు. అయితే మల్లయ్య ఇన్‌ఫార్మర్ కాదని ఆయన చెప్పారు.

ఈ హత్య పట్ల యం.సి.పి.ఐ. నాయకుడు శ్రీ యం. ఓంకార్ తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. గత నెలలో జిల్లా కేంద్ర సహకార బ్యాంక్ ఉపాధ్యక్షులు, రంగంపేట సర్పంచ్ శ్రీ పి. లక్ష్మీనారాయణను హత్యచేసేందుకు వార్ గ్రూప్ నక్సలైట్‌లు విఫలప్రయత్నం చేసిన విషయాన్ని శ్రీ ఓంకార్ ప్రస్తావించారు.

రాష్ట్రపతివద్దకు ముఖ్యమంత్రులు రాయబారం?

న్యూఢిల్లీ, మార్చి 9 : ఉత్తరప్రదేశ్, గుజరాత్, హర్యానాల ముఖ్యమంత్రులు శ్రీ ములాయంసింగ్ యాదవ్, శ్రీ చిమన్‌భాయ్‌పటేల్, శ్రీ హుకుం సింగ్‌లు శనివారం నాడు రాష్ట్రపతి శ్రీ ఆర్. వెంకట్రామన్‌ను కలుసుకొని సంభాషణలు జరిపారు.

ప్రస్తుత రాజకీయ సంక్షోభాన్ని అధిగమించేందుకు కాంగ్రెస్ (ఐ), జనతాదళ్ (ఎస్)ల మధ్య రాజీని సాధించేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయనే వార్తల పూర్వరంగంలో ఈ సంభాషణలు జరిగాయి. ఈ రాజీ ప్రయత్నాలను శ్రీ చిమన్‌భాయ్ పటేల్, శ్రీ ములాయంసింగ్ యాదవ్‌లు ప్రారంభించినట్లు చెబుతున్నారు. రాష్ట్రపతిని అంతకుముందు కాంగ్రెస్ (ఐ) అధ్యక్షులు శ్రీ రాజీవ్‌గాంధీ కలుసుకొని వెళ్ళిన తర్వాత ముఖ్యమంత్రుల సమావేశం జరిగింది. ప్రధానమంత్రి రాజీనామాచేసిన తమ రాష్ట్రవేగుల నిఘా వ్యవహారాన్ని రాష్ట్రపతికి హర్యానా ముఖ్యమంత్రి వివరించినట్లు తెలియవచ్చింది. కాగా తాము మర్యాదపూర్వకంగా రాష్ట్రపతిని కలుసుకున్నామని శ్రీ ములాయం సింగ్ యాదవ్ తదనంతరం విలేకరులతో మాట్లాడుతూ చెప్పారు.

దేశంలో నెలకొన్న సాధారణ రాజకీయ పరిస్థితులపై తాము రాష్ట్రపతితో చర్చించామని శ్రీ చిమన్‌భాయ్ పటేల్ తెలిపారు.

వివిధ ప్రశ్నలకు శ్రీ ములాయంసింగ్ యాదవ్ సమాధానాలను దాటవేశారు. కాంగ్రెస్(ఐ) అధ్యక్షులు శ్రీ రాజీవ్‌గాంధిని కూడా తాము కలుసుకుంటామని శ్రీ యాదవ్ అన్నారు. ప్రస్తుతానికి తాను లక్నో వెళుతున్నానని, సోమవారంనాడు తిరిగి ఢిల్లీకి రాగలనని చెప్పారు.

మధ్యంతర ఎన్నికలను నివారించే అవకాశం వున్నదా అని ప్రశ్నించగా "ఇది రాష్ట్రపతికి మాత్రమే తెలుస్తుంది" శ్రీ యాదవ్ అన్నారు. మరో ప్రశ్నకు శ్రీ చిమన్‌భాయ్ పటేల్ సమాధానమిస్తూ, జనతాదళ్(యస్)కు కాంగ్రెస్‌పార్టీ ఇంకా తోడ్పాటును పునఃసంపారించుకోలేదన్నారు. ఇందుకు భిన్నంగా ప్రకటన వెలువడేవరకు మద్దతు కొనసాగుతున్నట్లే భావించవలసి వుంటుందని శ్రీ పటేల్ చెప్పారు. ప్రధానమంత్రిగా శ్రీ చంద్రశేఖర్‌ను కొనసాగించేందుకు ప్రయత్నిస్తున్నారా అని ప్రశ్నించగా తాముగా ఎటువంటి ప్రయత్నం చేయటం లేదని వారు అన్నారు.

కాగా కాంగ్రెస్(ఐ) తోడ్పాటుతో తిరిగి జనతాదళ్ (యస్) ప్రభుత్వాన్ని పునరుద్ధరించేందుకు రెండు పార్టీలలోని పలుకుబడిగల వ్యక్తులు తీవ్రంగా ప్రయత్నిస్తున్నట్లుగా రాజధానిలో బలంగా వదంతులు వినిపిస్తున్నాయి. ఈ రకమైన ప్రయత్నం జరుగుతున్నట్లు రెండు పార్టీలలోని సీనియర్ నాయకులు అంగీకరించారు.

'కర' చాలనమా?

న్యూఢిల్లీ, మార్చి 9 : ప్రధాన మంత్రి శ్రీ చంద్రశేఖర్‌తో సమోద్యకు కాంగ్రెస్ [ఐ] అధ్యక్షులు శ్రీ రాజీవ్‌గాంధీ చేస్తున్న రాజీ ప్రయత్నాలు ఆ పార్టీ బరితెగింపు ధోరణిని ప్రతిబింబిస్తున్నదని ప్రతిపక్ష నాయకులు, భారతీయ జనతా పార్టీ మాజీ అధ్యక్షులు శ్రీ ఎల్.కె. అద్వానీ వ్యాఖ్యానించారు.

"కాంగ్రెస్ [ఐ] ఎంతటి గందరగోళ, కంగారు పరిస్థితులలో వున్నదో ఈ ప్రయత్నాలు వ్యక్తీకరిస్తాయి" అని పాత్రికేయులతో ముచ్చటిస్తూ బి.జె.పి. నాయకుడు అన్నారు. ప్రధాన మంత్రి ధోరణిని చూసినట్లయితే ఈ ప్రయత్నాలు విజయవంతమవుతాయని తాము భావించటంలేదని తెలిపారు. కాంగ్రెస్ [ఐ], జనతాదళ్ [ఎస్]ల మధ్య రాజీకుదిరితే బి.జె.పి. ఎలా వ్యవహరిస్తుందని ప్రశ్నించగా అటువంటి పరిస్థితి ఉత్పన్నమైనప్పుడు ఆ పరిస్థితి ప్రకారం వ్యవహరించగలమని అన్నారు.

అసంతృప్తితో దళ్‌కు అనీల్ శాస్త్రి రాజీనామా

న్యూఢిల్లీ, మార్చి 9 : రాజకీయ విలువలవల్ల నిబద్ధతగాని, గౌరవంగాని పార్టీలో లేవని ఆరోపిస్తూ జనతాదళ్‌కు, లోక్‌సభ సభ్యత్వానికి రాజీనామా చేస్తున్నట్లు మాజీ ఉప ఆర్థిక మంత్రి శ్రీ అనీల్‌శాస్త్రి శనివారం నాడిక్కడ ప్రకటించారు.

మాజీ ప్రధానమంత్రి లాల్‌బహదూర్‌శాస్త్రి కుమారుడైన శ్రీ అనీల్‌శాస్త్రి తమ రాజీనామా లేఖలను పార్టీ అధ్యక్షులు శ్రీ ఎస్.ఆర్. బొమ్మయ్, లోక్‌సభ స్పీకర్ శ్రీ రబిరేలకు పంపించారు. పార్టీ నాయకత్వంలో పొడచూపిన విభేదాలు, కార్యకర్తలు, సభ్యులపై వాటి ప్రభావం ఫలితంగా పార్టీ నిర్వీర్యం బాగా దెబ్బతిన్నదని, ఇది తన కెంతో అసంతృప్తిని కలుగచేసిందని శ్రీ బొమ్మయ్‌కి రాసిన లేఖలో శ్రీ శాస్త్రి పేర్కొన్నారు.

స్పీకర్‌కు శ్రీ అనీల్ శాస్త్రి తన నిర్ణయానికి కారణాలు తెలియచేస్తు రెండు పేజీల ఉత్తరం రాశారు. రాజకీయ నిజాయితీని, తన కుటుంబం ఎల్లప్పుడు కట్టుబడివున్న విలువను కాపాడేందుకుగాని పార్టీ నుండి వైదొలగిన తాను లోక్‌సభ స్థానానికి కూడా రాజీనామా చేస్తున్నానని చెప్పారు. 1989లోక్‌సభ ఎన్నికలకు ముందు శ్రీ అనీల్ శాస్త్రి జనతాదళ్‌లో చేరారు. వారణాసి సీటు నుండి లోక్‌సభకు ఎన్నికయ్యారు.

నూతన తరహా రాజకీయాలు, నాయకత్వాన్ని కల్పించే దృష్టితో తాను జనతాదళ్‌లో చేరానని అయితే అగ్ర నాయకుల్లో కొనసాగుతున్న విభేదాలు, కుమ్మలాటలు తనకెంతో విచారాన్ని కలుగచేశాయని శ్రీ అనీల్ శాస్త్రి తెలిపారు. నేషనల్ ఫ్రంట్ ప్రభుత్వం కూలిపోవటానికి ఈ విభేదాలే దారితీశాయన్నారు. వ్యక్తిగత ప్రయోజనాలు, ప్రతిష్టకొరకు మాత్రమే నాయకులు ఇప్పటికి కూడా ప్రయత్నిస్తున్నారని ప్రజలకు సేవ చేయటం వారి అభిమతం కాదనే విషయం స్పష్టమై పోయిందని అందువల్లనే రాజీనామా చేస్తున్నానని శాస్త్రి చెప్పారు. జనతాదళ్ ప్రస్తుతం సాగిస్తున్న రాజకీయ దగాకోరుతనం, మోసాలలో తాను భాగస్వామి కాదలుచుకోలేదని ఆయన అన్నారు.

సోవియట్ కొత్తయూనియన్ ఒప్పందముసాయిదా

మాస్కో, మార్చి 9 : సోవియట్ యూనియన్ శనివారం కొత్త యూనియన్ ఒప్పంద ముసాయిదాను ప్రచురించింది. ఒకే విదేశాంగ విధానం కింద విదేశాలతో సరైన దౌత్య సంబంధాలు పెట్టుకునే హక్కుతోపాటు చేరుపడాలను కుంటున్న 15 రిపబ్లిక్కులకు విస్తృతంగా స్వయం ప్రతిపత్తిని కల్పించి దేశం విచ్ఛిన్నం కాకుండా నిరోధించడమే ఈ ఒప్పంద ముసాయిదా లక్ష్యం. ఒప్పందంలో పాల్గొనేందుకు ప్రతి రిపబ్లిక్కు ఒప్పందంలో ఉన్న పార్టీలు ఏర్పరిచే విధానం ప్రకారం కేంద్రం నుండి విడిపోయి సార్వభౌమ దేశంగా వ్యవహరిస్తుందని ముసాయిదా తెలిపింది

అందరికీ ఎన్నికల జడుపుంది

న్యూఢిల్లీ, మార్చి 9 :ఎన్నికలు జరపడానికి తాను వ్యతిరేకినని ఉపప్రధాని శ్రీ దేవీలాల్ చెప్పారు. తాజా ఎన్నికల ఫలితంగా మరొక అస్థిర పార్లమెంటు ఏర్పడుతుందని ఆయన పేర్కొన్నారు.

శనివారం ఒక ర్యాలీ నుద్దేశించి ప్రసంగించడానికి హరాన్‌కోట్ బయలుదేరే ముందు శ్రీ దేవీలాల్ యు.ఎన్.ఐ.తో మాట్లాడారు. ప్రస్తుతం ఉన్న నాలుగయిదు రాజకీయ కూటముల బదులు చిన్నవర్గాలు బయలుదేరతాయి కనుక ఎన్నికల తర్వాత పరిస్థితి మరీ అధ్వాన్నంగా అవుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. పరిస్థితి మరింత క్లిష్టంగా అవుతుందన్నారు. ప్రస్తుత సంక్షోభాన్ని అధిగమించేందుకు మార్గమేమిటని ప్రశ్నించగా, అది రాష్ట్రపతి నిర్ణయించాలని శ్రీ దేవీ అన్నారు. దేశ ప్రయోజనాల దృష్ట్యా ఆయన తప్పకుండా ఒక నిర్ణయానికి వస్తారన్నారు. పరిస్థితులు చక్కపడడానికి జాతీయ ప్రభుత్వ ఏర్పాటు సహకరిస్తుందా అన్న ప్రశ్నకు ఆయన సూటిగా సమాధానమివ్వలేదు. ఈ ఆలోచన చేసింది శ్రీ వాజ్‌పాయ్, శ్రీ ఎస్.ఆర్. బొమ్మయ్, శ్రీ వసంతసాఠేలు కనుక దీనికి మద్దతు వారే పలకాలని ఉపప్రధాని చెప్పారు. జాతీయ ప్రభుత్వ ఏర్పాటుకు తాను వ్యతిరేకిని కానని ఆయన తెలిపారు. కేంద్రంలో రాజీవ్ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తే ఆమోదిస్తారా అని అడగ్గా, ఆయన వ్యాఖ్యానించడానికి నిరాకరిస్తూ, ఇది భ్రమాజనిత ప్రశ్న అని అన్నారు.

తాజా ఎన్నికల నిర్వహణ గురించి మాట్లాడుతున్న పెద్ద పెద్ద రాజకీయ నాయకులందరూ, ప్రజల దృష్టి నాకట్టుకోవడానికి చేసే ప్రయత్నాలే తప్ప మరేమీలేదని శ్రీ దేవీలాల్ పేర్కొన్నారు. నిజానికి శ్రీ రాజీవ్‌కాని, శ్రీ అద్వాని, శ్రీ వాజ్‌పాయ్ లేదా శ్రీ వి.పి. సింగ్, శ్రీ చంద్రశేఖర్ కాని లేదా ఏ ఇతర రాజకీయ నాయకుడైనా ఎన్నికలు కోరుకోవడంలేదని, ఎవరికీ ప్రజల వద్దకు వెళ్ళే ధైర్యం లేదని ఆయన అన్నారు. రాజకీయ పార్టీలన్నీ ఎన్నికలు వద్దనుకోవడానికి ప్రత్యేక కారణమేమీ లేదని అడగ్గా, నాయకులు ప్రజల దగ్గరకు వెళితే తమ విశ్వాసాలన్నిటినీ మోసం చేశారని వారు అడుగుతారని భయమని ఉపప్రధాని అన్నారు. శ్రీ వి.పి. సింగ్, శ్రీ చంద్రశేఖర్ ప్రభుత్వాలను ఎందుకు కొనసాగనివ్వలేదని ప్రజలు ప్రశ్నిస్తారని అన్నారు. ఏ రకంగా చూసినా ఈ పరిస్థితిలో ఎన్నికలు సమర్థనీయం కాదని ఆయన చెప్పారు.

నగల వ్యాపారికి ఘరానాదొంగ టోపీ

అశ్వారావుపేట, మార్చి 9: బ్యాంకు మేనేజరుగా నటించి సత్తుపల్లిలో నగలవ్యాపారికి ఫోన్‌చేసి సినిమా పక్కీలో రు. 12 వేల విలువగల బంగారాన్ని ఎత్తుకుపోయిన సంఘటన శుక్రవారం వెలుగులోకి వచ్చింది.

నాగేంద్రబాబు జ్యూయలరీ మార్టు యజమాని వందనపు రంగారావుకు గుర్తు తెలియని వ్యక్తి ఫోన్‌చేసి తాను ఎ.డి.బి. మేనేజరుననీ, తమ బ్యాంకులో సిబ్బంది ఒకరు బదిలీ అయ్యారనీ, ఈ సందర్భంగా బహుమతి యివ్వడానికి బంగారు వస్తువు కావాలని కోరాడు. తనవద్ద తయారీ వస్తువులేమీ లేవనీ, ఆర్డరు యిస్తే రెండురోజుల్లో తయారుచేస్తానని శ్రీ రంగారావు చెప్పారు. ఎక్కువ సమయంలేదనీ, తక్షణం కావాలనీ అపరిచిత వ్యక్తి కోరాడు. స్వంతగొలుసు, ఉంగరం వున్నాయి. మీరు పరిశీలించి నచ్చితే కొనగలరని నగలవ్యాపారి బదులు ఇచ్చారు. తరువాత కొద్దిసేపటికి గుర్తు తెలియని ఇద్దరు వ్యక్తులు ఒక మోటారు సైకిల్‌పై వచ్చి తాము బ్యాంకునుంచి వచ్చామనీ, నగలయిస్తే మేనేజరుకు చూపించి నచ్చితే కొంటామని చెప్పి వస్తువులను తీసుకువెళ్లారు. పావుగంట గడిచినా వస్తువులు తీసుకువెళ్లిన వ్యక్తులు రాలేదు. దానితో అనుమానం వచ్చి బ్యాంకుకు వెళ్లి బంగారువస్తువుల గురించి మేనేజరును అడిగితే ఆయన తెల్లబోయారు. బ్యాంకులో ఎవరూ ఫోన్ చేయలేదని మేనేజరు చెప్పారు.

నగలవ్యాపారి టెలిఫోన్ ఎక్స్ఛేంజికి, పోలీస్‌స్టేషన్‌కు వెళ్లినా ఫలితం దక్కలేదు. వచ్చిన అగంతకులకు మూడుకానుల బంగారు గొలుసును, ఒక కాను బంగారు ఉంగరం యిచ్చినట్లు నగరవ్యాపారి తెలిపారు.

హారం-వర్జ్యం

ఆదివారం

శ్రీ ప్రమోదనామ సం. ఫాల్గుణమాసం బ. నవమి: ఉ. 7-57. మూల: ప. 8-04. శేషవర్జ్యం. 8-04 వరకు. వర్జ్యం: సా. 6-49 మొదలు 8-37 వరకు.

ఎన్నికలే శరణ్యం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 9 : కేంద్రంలో నెలకొన్న అనిశ్చిత పరిస్థితుల దృష్ట్యా లోక్‌సభకు మధ్యంతర ఎన్నికలు ఒక్కటే శరణ్యమని నేషనల్ ఫ్రంట్ అధ్యక్షులు శ్రీ ఎన్.టి రామారావు అన్నారు. ఢిల్లీలో నేషనల్ ఫ్రంట్ ప్రెసిడియం సమావేశానికి హాజరై రంగోజు నగరానికి తిరిగివచ్చిన అనంతరం తన నివాస గృహంలో పత్రికా విలేఖరులతో మాట్లాడుతూ ప్రధానమంత్రి రాజీనామా చేసి అనంతరం లోక్‌సభను రద్దుచేయాలని చేసిన సిఫార్సుకు రాష్ట్రపతి విజ్ఞతతో కూడిన నిర్ణయం ఇంతవరకు జరగకపోవడంతో పరిస్థితి ఏ విధంగా ఉంటుందనే విషయంలో అన్ని రాజకీయ పక్షాలు ఎవరికి వారు ఊహాగానాలు చేస్తున్నారని, అనుమానాల వాతావరణం ఢిల్లీలో నెలకొన్నదని అన్నారు.

ప్రస్తుతం దేశంలో నెలకొన్న పరిణామాల దృష్ట్యా లోక్‌సభను రద్దుచేసి తాజాగా ఎన్నికలు జరిపించాలనేదే నేషనల్ ఫ్రంట్ తదితర ప్రతిపక్షాల అభిప్రాయమని కేంద్రంలో సుస్థిరమైన ప్రభుత్వం ఏర్పాటు ఒక్కటే ప్రత్యామ్నాయ మార్గమని ఈ విషయాన్ని తాను రాష్ట్రపతి శ్రీ ఆర్. వెంకట్రామన్‌ను కలిసి తెలియజేశానని శ్రీ ఎన్. టి. రామారావు తెలిపారు.

కేంద్రంలో ప్రభుత్వం ఏర్పాటుకు చిన్న చిన్నపార్టీలకు అవకాశాలు ఇచ్చి ఈ పార్టీలు సమన్వయంతో ప్రభుత్వాన్ని కొనసాగించటం ప్రమాదకరమని తాను రాష్ట్రపతికి తెలిపానని ఆయన చెప్పారు. లోక్‌సభను రద్దుచేయకుండా ఈ రాజకీయ చదరంగం కొనసాగితే పేద ప్రజల జీవనం దుర్భరమైపోతుందని తాను రాష్ట్రపతికి వివరించినట్లు శ్రీ రామారావు తెలిపారు.

దినదినగండంగా కొనసాగిన చంద్రశేఖర్ ప్రభుత్వంలో ప్రజలు విస్మరించబడ్డారని, ఒక విమాన చోదకుడు విమానాన్ని హైజాక్‌చేసి మొత్తం ఆ విమానాన్ని అపహరించుకునే పరిస్థితిలో ఇప్పటివరకు కేంద్ర ప్రభుత్వం కొనసాగింది అని ఆయన అన్నారు. ప్రస్తుతం కేంద్రంలో నెలకొన్న పరిస్థితులను చూస్తుంటే రాజ్యాంగం కొనసాగుతున్నదా లనే అనుమానాలు అన్ని వర్గాలలో వున్నాయన్నారు. ప్రస్తుత దేశ రాజకీయ పరిస్థితులను ఎ.జె.పి. నాయకత్వానికి టెలిఫోన్ ద్వారానూ, వామపక్షాలైన సి.పి.ఐ., సి.పి.ఎం. పార్టీల నాయకులను కలిసి తెలియజేశానని ఆయన చెప్పారు.

ఇటువంటి సమస్యలు ఉత్పన్నమైనప్పుడు రాష్ట్రపతి విజ్ఞతతో కూడిన నిర్ణయాన్ని ప్రకటించవలసిన అవసరం ఉన్నదని ఆయన అన్నారు.

కేంద్రంలో ప్రభుత్వం ఏర్పాటుకు మళ్లీ కాంగ్రెస్ పార్టీకి ఎట్టి పరిస్థితులలోను అవకాశం ఇవ్వగూడదని ఫ్రంట్ భాగస్వామ్య పక్షాలు రాష్ట్రపతికి విజ్ఞప్తి చేశాయని, నేషనల్ ఫ్రంట్ పడిపోయినప్పుడు కూడా కాంగ్రెస్ పార్టీకి గాని, ఇతర పార్టీలకు గాని కేంద్రంలో ప్రభుత్వం ఏర్పాటుచేసే అవకాశం ఇవ్వవద్దని అప్పుడుకూడా రాష్ట్రపతికి విజ్ఞప్తి చేయటం జరిగిందని శ్రీ రామారావు వివరించారు. లోక్‌సభలో కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదించే ఓట్ ఆన్ అకౌంట్‌ను ఆమోదించడానికి కాంగ్రెస్ పార్టీతో సహా అన్ని పార్టీలు సహకారాన్ని అందించాలని ఆయన అన్నారు.

కేంద్రంలో చంద్రశేఖర్ ప్రభుత్వానికి మద్దతు ఇస్తున్నామంటూనే ఓట్ ఆన్ అకౌంట్‌కు కాంగ్రెస్ పార్టీ సహకరించకుండా ప్రభుత్వాన్ని కూలద్రోసిందని ఆయన అన్నారు. ప్రస్తుతం ఢిల్లీలో పరిస్థితిని చూస్తుంటే చాలా అయోమయంగా ఉన్నదని ఈ దురదృష్టకర పరిణామాలు ప్రజాస్వామ్యాన్ని తలవంచునేలాగున చేశాయని ఆయన అన్నారు.

ఇద్దరు కానిస్టేబుల్స్ వల్ల రాజ్యాంగ సంక్షోభాన్ని సృష్టించే పరిస్థితి ఏర్పడటం దురదృష్టకరమని చెప్పారు. మాజీ ప్రధానమంత్రి శ్రీ రాజీవ్‌గాంధీ నివాసం వద్ద ఇద్దరు పోలీసులు తిరిగితే దానిని విద్రోహ చర్యగా భావించి రాజ్యాంగ సంక్షోభానికి శ్రీ రాజీవ్‌గాంధీ పాల్పడ్డారని శ్రీ ఎన్.టి. ఆర్. ఆర

దళ్ (ఎస్)తో విలీనంవద్దు

న్యూఢిల్లీ, మార్చి 8 : జనతాదళ్(ఎస్)తో పార్టీ విలీనానికి జనతాదళ్ జాతీయ కార్యవర్గ సభ్యుడితో సహా ముగ్గురు ఎంపీలు వ్యతిరేకించారు. అలాంటిపొత్తు ఈ సమయంలో అనవసరమని వారు పేర్కొన్నారు.

పార్టీ జాతీయ కార్యవర్గ సభ్యుడు శ్రీ పార్థవర్మన్, శ్రీ యూసుఫ్‌ఖాన్, శ్రీ మారిశెట్టి లు ఈ మేరకు శుక్రవారం ఒక ప్రకటన చేశారు.

వేలం ప్రకటన

షాపుస్పెషాక్ పాన్ బ్రోకర్, లైసెన్స్ నెం. 131/82, జాలయ్య మార్కెట్, గుంటూరు వారి తాలూకు క్యాటలాగు నెం. 1/91కిIIలో ఉదహరించిన కాలపరిమితి దాటిన తాకట్టు వస్తువులు తి. 29-3-91వ తేది పగలు 10 గంటల లగాయతు సదరు పై అడ్రసులో బహిరంగముగా వేలం చేయబడును షా లండన్‌మల్ ప్రభుత్వానికి జరుపుచున్న వేలంద్వారు గుంటూరుజిల్లా మరియు పట్టణమునకు పూర్ణామార్కెట్, మార్కాపురిగుడివీధి గుంటూరు-522 003.

EDUCATIONAL

కన్సల్టెంట్సు ద్వారా డాక్టర్లు కండి. వివిధ మెడికల్ డిగ్రీలు/డిప్లమోలు మరియు ఎల్.ఎం.పి./ఫార్మాసిస్ట్ వివరములకు Principal U. E.H. Medical College. Laljitola, Patna-1 (Bihar)కి వ్రాయండి.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

నీటిపారుదల ఆయకట్టు (ప్రా.వి.) అభివృద్ధిశాఖ

టెండరునోటీసు నెం45/90-91/ఎన్.ఇ./టి.జి.పి./నంద్యాల

1) పనిపేరు:- తేది:16.2.91

1) తెలుగుగంగ పథకం ప్రధానకాలువ కి.మీ. 17.410 వద్ద యు.టి. నిర్మాణం.
2) తెలుగుగంగ పథకం ప్రధాన కాలువ కి.మీ. 18.35 వద్ద యు.టి. నిర్మాణం
3) తెలుగుగంగ పథకం ప్రధానకాలువ కి.మీ. 34.233 వద్ద యు.టి. నిర్మాణం.
4) తెలుగుగంగ పథకం ప్రధానకాలువ కి.మీ. 6.00 నుండి 7.00 వరకు త్రవ్వుట మరియు కట్టవేయుట.
5) తెలుగుగంగ పథకం ప్రధానకాలువ కి.మీ. 8.00 నుండి 9.00 వరకు త్రవ్వుట మరియు కట్టవేయుట.
6) తెలుగు గంగ పథకం ప్రధానకాలువ కి.మీ. 18.615 నుండి 20.000 వరకు త్రవ్వుట మరియు కట్టవేయుట.
7) తెలుగు గంగ పథకం ప్రధాన కాలువ కి.మీ. 51.0 నుండి 51.925 వరకు త్రవ్వుట మరియు కట్టవేయుట.
8) తెలుగు గంగ పథకం ప్రధానకాలువ కి.మీ. 29.60 నుండి 30.00 వరకు త్రవ్వుట మరియు కట్టవేయుట.

అంచనాలమొత్తం:-
1) రూ. 16.50 లక్షలు.
2) రు. 22.20 లక్షలు.
3) రు. 23.00 లక్షలు
4) రు. 11.400 లక్షలు.
5) రు. 17.60 లక్షలు.
6) రు. 19.00 లక్షలు.
7) రు. 14.80 లక్షలు.
8) రూ. 5.50 లక్షలు.

3)కాంట్రాక్టుస్వభావం:- ఏకమొత్తం (ఎల్.ఎస్)

4)టెండరు సమయం బయానా:-
1) రూ. 24,800/-
2) రూ. 33,300/-
3) రూ. 34,600/-
4) రూ. 17,100/-
5) రు. 26,400/-
6) రు. 28,500/-
7) రు. 22,200/-
8) రు. 8,300/-

5)యిపని పూర్తి చేయవలసిన కాలం: 1) 12 నెలలు.
2) 12 నెలలు
3) 12 నెలలు
4) 12 నెలలు
5) 12 నెలలు
6) 12 నెలలు
7) 12 నెలలు
8) 9 నెలలు

6) టెండరు షెడ్యూల్ ఖరీదు రు.400/- ఒక్కొక్కపనికి (తిరిగి ఇవ్వబడినది) అమ్మకపు పన్నుతో కలిపి

7) ప్రబుత్వ పద్దు: డిమాండ్ డ్రాఫ్టును అసిస్టెంట్ పే అండ్ అకౌంట్స్ ఆఫీసర్, తెలుగుగంగ పథకం నంద్యాల వారి పేరు మీద షెడ్యూల్డ్ బ్యాంక్‌లో తీసినదై ఉండవలెను.

8) టెండరు షెడ్యూలు కొరకు దరఖాస్తులు స్వీకరించుటకు ఆఖరు తేదీ:8-4-91 (సాయంత్రం 5.00 గంటల వరకు)

9) టెండరు షెడ్యూల్స్ సరఫరా చేయుతేదీలు: 12.4.91 నుండి 15.4.91 వరకు (ఆఫీసు పనివేళలో)

10) టెండర్స్ స్వీకరించు తేది: 20.4.91 (మధ్యాహ్నం 3.00 గంటల వరకు)

11) టెండర్సు తెరుచు తేది:22.4.91 (ఉదయం గం. 10.30 ని. నుండి)

12) కాంట్రాక్టరు అర్హత (తరగతి); జి.వో.ఎం.ఎస్.నెం. 521, తేది 10.12.84 ప్రకారం 1 నుండి 7: 2వ తరగతి (సివిల్), 8:3వ తరగతి (సివిల్)

13) వివరాలను పొందు స్థలం: పర్యవేక్షణ ఇంజనీరువారి కార్యాలయం, తెలుగుగంగ పథకం సర్కిల్, నంద్యాల-518501, కర్నూలు జిల్లా ఆంధ్రప్రదేశ్.

గమనిక

1) టెండరు పత్రములు సరఫరా కొరకు పర్యవేక్షక ఇంజనీరు తెలుగుగంగ పథకం, నంద్యాల కర్నూలు జిల్లా వారికి దరఖాస్తుతో పాటు టెండరు పత్రాల ధరకు గాను కాలమ్ (6) లో చూపిన విధంగా అసిస్టెంట్ పే అండ్ అకౌంట్స్ ఆఫీసర్, తెలుగుగంగ పథకం నంద్యాల పేరున ఏదేని షెడ్యూలు బ్యాంక్‌లో తీసిన బ్యాంక్ డ్రాఫ్ట్‌తో మరియు కాంట్రాక్టర్ రిజిస్ట్రేషన్ కాపీ జతపరచి కాలమ్ (3)లో తెలిపిన తేదీన సాయంత్రం 5.00 గంటలలోగా పంపవలెను.

2) టెండరు పత్రములు పర్యవేక్షణ ఇంజనీరు తెలుగుగంగ పథకం పరిధి, నంద్యాల వారి కార్యాలయం నందుగాని, లేక ఇంజనీరు-ఇన్-ఛీఫ్ వారి కార్యాలయం (పి అండ్ ఎడ్ సేల్), ఎర్రమంజిల్, హైదరాబాద్ నందు గాని పొందవచ్చును. అట్లు పొందగోరు వారుపై రెండు కార్యాలయములలో ఎక్కడ టెండరు పత్రములను పొందగోరుచున్నారో తమ దరఖాస్తులందు వివులంగా తెలియపరచవలెను.

3) కాలమ్ (8)లో తెలిపిన తేదీతరువాత వచ్చు దరఖాస్తులందు వివులంగా తెలియపరచవలెను.

4) దరఖాస్తుదారుడు స్వయంగాగాని, లేదా వారి అధీకృత ప్రతినిధుల ద్వారా గాని టెండరు పత్రములను పొందవచ్చును. టెండరు పత్రముల ధర ఎట్టి పరిస్థితులలో తిరిగి ఇవ్వబడదు. టెండరు పత్రములు పోస్టు ద్వారా పంపబడవు.

5)(ఎ) డీప్ ఇంజనీరు తెలుగుగంగ పథకం రెండవ వారి వద్ద లక్ష రూపాయలకు తక్కువకు పెట్టిలిచియున్న వారు మాత్రం పని విలువలో 1 శాతం బయానా అదియును రు. 75,000 లు గరిష్ట పరిమితి మాత్రం చెల్లించుటకు అర్హత కలిగియుండుదురు.

బి) డీప్ ఇంజనీర్ తెలుగుగంగ పథకం వారి యొద్ద రూ. 1.00 లక్ష స్టాండింగ్ సెక్యూరిటీ డిపాజిట్ చేయునివారు. పని విలువ రూ. ధరావత్తు ఒకటిన్నర శాతం చొప్పున పట్టికలో తెల్పిన విధంగా 1.00 లక్ష రూపాయలకు మించకుండా చెల్లించవలెను.

6) బయానా సొమ్ము ధరావత్తులో రూ. 10,000 కు మాత్రం ఏదైనా షెడ్యూల్లు బ్యాంక్ నందు డి.డి.ని తీసి మిగిలిన సొమ్ముకు బ్యాంక్ గ్యారంటీని పొందుపరచవచ్చును.

7) ఏ కారణాలు తెలుపకయే ఏదేని టెండరు పత్రములు గాని లేక టెండరు పత్రములన్నిటినైనా నిరాకరించు హక్కు పర్యవేక్షక ఇంజనీరు, తెలుగుగంగ పథకం పరిధి, నంద్యాల వారికి గలదు.

8) ఏ కారణం చేతనైనా ఈ కార్యాలయం టెండరు షెడ్యూలు ఇచ్చు, టెండర్లు స్వీకరించు, మరియు తెరుచు తేదీలలో మార్పుచేయబడినచో వెంటనే తరువాత పని పనిదినమున టెండరు షెడ్యూల్లు ఇవ్వబడును టెండర్లు స్వీకరించబడును. మరియు తెరువబడును.

9) టెండరు పత్రములు ఎట్టి పరిస్థితులలోను బ్రాన్సుపరు చేయుటకు వీలు లేదు. అట్లు చేసినచో చెల్లవు.

(సం) ఎస్.లక్ష్మయ్య
పర్యవేక్షక ఇంజనీరు (అ.చా)
తెలుగుగంగ పథకం పరిధి, నంద్యాల,

DIPR NO 1061/AD1/C2/90-91

వేదవ్యాస్‌పై విచారణకు డిమాండు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 9 : మంత్రాలు, తంత్రాలతో ఉద్యోగులను వేధిస్తున్న సీనియర్ ఐ. ఎ. ఎస్. అధికారి, రాష్ట్ర గెజిటెడ్ ప్రధాన సంఘదనులు డాక్టర్ వేదవ్యాస్‌ను తొలగించి, ఆయన కార్యకలాపాలపై న్యాయ విచారణ జరిపించాలని రాష్ట్ర ఎన్‌జీవోల సంఘం నాయకులు డిమాండు చేశారు. సంఘం అధ్యక్షుడు శ్రీ పి. వి. రమణయ్య, ప్రధాన కార్యదర్శి శ్రీ పూర్ణచంద్రరావు, నగరశాఖ అధ్యక్షుడు శ్రీ యు. అంజనేయులు, గెజిటెడ్ ఉద్యోగుల సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ దామోదరరావు శనివారం ఇక్కడ విలేఖరులతో మాట్లాడుతూ, ఈ డిమాండు చేశారు. శ్రీ వేదవ్యాస్ గత నాలుగు సంవత్సరాలుగా గెజిటెడ్ సంఘాదకుడుగా పని చేస్తున్నారని, గెజిటెడ్ కార్యాలయాన్ని మంత్రాల తంత్రాల నిలయంగా మార్చివేసి ఉద్యోగులను పలు రకాలుగా వేధిస్తున్నారని వారు తెలిపారు. తాను కనించిన పుస్తకాలను గురించి ఉద్యోగుల సేవలను వినియోగించుకుంటున్నారని, ప్రభుత్వ పనులేవీ చేయవద్దని ఉద్యోగులను శ్రీ వ్యాస్ ఆదేశించారని చెప్పారు. ఆయన వ్యవహారాలపై 10 రోజులలో తగిన చర్యలు తీసుకోకపోతే ఎన్. జి. ఓ.ల సంఘం ఆందోళనకు దిగుతుందని వారు హెచ్చరించారు.

కోడిగ్రుడ్ల ధర

విజయవాడ, మార్చి 9:

విజయవాడ-	48-00
గోదావరి-	48-00
విశాఖపట్నం-	50-00
హైదరాబాద్-	48-00

పశ్చిమాసియాశాంతికి దౌత్యపరప్రయత్నాలు

లండన్, మార్చి 9 : గల్ఫ్‌లో కాల్పుల విరమణ జరిగిన తరువాత, పశ్చిమాసియాలో రాజకీయ నిబద్ధత రూపొందించేందుకు దౌత్యపర ప్రయత్నాలు తిరిగి మొదలుపెట్టాయి. కువైట్ నుండి ఇరాక్ వైదొలగింది. అయితే సంకీర్ణ దళంలో ప్రధాన భాగస్వామి అమెరికాకు ఈ ప్రాంతంలో శాంతి స్థాపన, పునర్నిర్మాణాన్ని ఎలా జరగాలనే ప్రశ్నలు ఎదురవుతున్నాయి దీనికి సంబంధించి బ్రిటన్, ఫ్రాన్స్, జర్మనీ, సౌదీ అరేబియా, ఈజిప్టు ప్రభుత్వ వర్గాల అభిప్రాయాలను ఎ.పి. తెలిపింది.

పశ్చిమాసియా దేశాలు యుద్ధం తరువాత సుస్థిరతకు అంగీకరించాలని, దీనికి కావలసిన ఏర్పాట్లు అవే చేసుకోవాలని బ్రిటన్ అభిప్రాయపడుతోంది. పశ్చిమదేశాలు గల్ఫ్ ప్రాంతంలో ప్రాంతీయ రక్షణ వ్యవస్థను ఏర్పాటు చేయవని విదేశాంగమంత్రి డగ్లస్ హర్ట్ చెప్పారు. తాములేని అమెరికన్లు గాని, ఏ యూరోపియన్లు అయినా ఏదీ పశ్చిమాసియాపై రుద్దలేమని ఆయన చెప్పారు. అలాగే బ్రిటన్ ప్రధానపాత్ర వహించదని, యూరోపు సహాయకారిగా మాత్రమే ఉంటుందని ఆయన తెలిపారు. గల్ఫ్ ప్రాంతం సంపన్నవంతమైనది కాబట్టి డబ్బుతో ఆ ప్రాంతంలో శాంతి స్థాపించలేరని, అలాగే పశ్చిమ దేశాల ఆధిపత్యాన్ని తెలిపే ఏ ఆలోచన కూడా కనిపించడం లేదని రాజకీయ పరిశీలకులు తెలుపుతున్నారు. ఈజిప్టు, సౌదీ అరేబియా, సిరియాలతో పాటు అరబ్ దేశాలు కలిసి ఇరాక్‌కు వ్యతిరేకంగా యుద్ధానంతరం శాంతి వ్యూహాన్ని రూపొందించుకొంటాయని బ్రిటన్ ఆశిస్తోంది. అరబ్ ఇజ్రాయెల్ వివాదంపై అంతర్జాతీయ శాంతి సమావేశానికి బ్రిటన్ మద్దతు తెలుపుతోంది. అయితే అది వెంటనే జరగాలని మాత్రం కోరడం లేదు.

బేకర్ రాకముందే ఇజ్రేల్ ప్రతికూలధోరణి

జెరూసలేం, మార్చి 9 : పశ్చిమ ఆసియాలో శాంతి నెలకొల్పే అవకాశాల పరిశీలనకు అమెరికా విదేశాంగ మంత్రి శ్రీ జేమ్స్ బేకర్ రావటానికి ముందే అటువంటి శాంతికి ఒప్పందాన్ని చాలా కష్టసాధ్యం, క్లిష్టతరం చేసేటట్లు వివిధ వర్గాలు గీతలు గీసి కూర్చున్నట్లు కన్పిస్తున్నది.

2 సంవత్సరాలుగా విషలం అయి వున్న స్థితిలో పడి వున్న పాలస్తీనియన్ పరిమిత స్వయం ప్రతిపత్తి పథకాన్ని పునరుజ్జీవింపచేయాలని ఇజ్రేల్ ప్రధాని శ్రీ యిజాక్‌షమీర్ ఆలోచిస్తూ వుండగా ఇది కేవలం పరిష్కారానికి ఆటంకపరిచే ఎత్తుగడ మాత్రమే అని, పాలస్తీనియన్‌లు భావిస్తున్నారు. అయితే అత్రమించబడిన పడమర ఒడ్డు ప్రాంతంలోనూ, గోవా ప్రాంతంలోను, పాలస్తీనియన్‌లకు, పరిమిత స్వయం ప్రతిపత్తి కల్పన కూడా, చాలా ఎక్కువ అని, శ్రీ షమీర్ మంత్రివర్గంలోని కొందలు భావిస్తున్నారు. పాలస్తీనియన్‌లతో వ్యవహరించే ముందు మితవాద ధోరణిగల కువాయిట్ సౌదీ అరేబియాలతో ముందు శాంతి కుదుర్చుకోటానికి ప్రయత్నాలు కృషి జరగాలని షమీర్ మంత్రివర్గంలోని ఈ గుర్తులు కొందరు పట్టుదల వహిస్తున్నారు.

సింధుశాఖ యుద్ధంలో, పి.ఎల్.. ఇరాక్‌ను బలపర్చింది గనుక, పి.ఎల్.ఓ.తో మాట్లాడటానికి ఇజ్రేల్ ఇదివరకెన్నడూ లేనంత ఎక్కువ విముఖంగా వుండటం మరొక పెద్ద ఆటంకంగా వుంది. పాలెస్తీనియన్ నాయకులు తమ సిసిలైన అసలైన ప్రతినిధి ఇప్పటికీ., పి.ఎల్.ఓ. మాత్రమే అని గట్టి పట్టుదలగా వుంటున్నారు.

శ్రీ బేకర్ విదేశాంగ మంత్రిగా ఇజ్రేల్‌కు తమ తొలి పర్యటనలో సోమవారంనాడు ఇజ్రేల్ చేరుకొనమన్నారు.

గత జూన్‌లో శ్రీ బేకర్ ఎత్తిపొడుపుగా అన్న మాటలు ఇంకా ఇజ్రేలీ చెవులలో రింగుమంటూనే వున్నాయి.

ఇజ్రేలీ నాయకులు శాంతి నిజంగా కోరుకునే తరుణంలో, ప్రెసిడెంట్ బుష్ సిద్ధం అయి వున్నారు. పిలుపు ఇవ్వండి" అని ఆయన ఆ రోజుల్లో అన్నారు. ఇప్పుడు శ్రీ బుష్ సింధుశాఖ యుద్ధంలో ప్రదర్శించిన వైఖరితో, ఆయన ప్రతిష్ఠ ఇనుమడించింది అమెరికా అధ్యక్షుని కీర్తి ప్రతిష్టలు ఇనుమడించిన యీ తరుణంలో విదేశాంగ శాఖ మంత్రి ఇజ్రేల్ పర్యటనకు వస్తున్నారు.

టిప్పరు బోల్తా: అరుగురు మృతి

బొబ్బిలి, మార్చి 9 [నవవార్త] : విజయనగరం జిల్లా బొమ్మరాల మండలంలోని కోటిగాం గ్రామంవద్ద ఒక టిప్పరు బోల్తాపడిన ప్రమాదంలో ఆరుగురు వ్యక్తులు మృతి చెందారు. మరో పది మందికి గాయాలు తగిలాయి.

ఈ టిప్పరు మామిడికాయలోడుతో రాయఘడ్ నుండి వస్తుండగా ఈ ప్రమాదం సంభవించింది. గాయపడ్డ వారిని పార్వతీపురం ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స నిమిత్తం చేర్పించారు.

మృతి చెందిన వారిలో చింతాడ గ్రామానికి చెందిన ఎం. కృష్ణ కూడా ఉన్నారు. ఈ టిప్పరు చీపురుపల్లికి చెందినదని తెలుస్తోంది. ఎదురుగా వస్తున్న ఆర్.టి.సి. బస్సును తప్పించబోవటంతో టిప్పరు బోల్తా పడింది. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

సిమ్లాలో బస్సుప్రమాదం: 50మంది మృతి

సిమ్లా, మార్చి 9 : సిమ్లా జిల్లాలోని కొకుసుల్లా వద్ద శనివారం ఉదయం హిమాచల్ రవాణా బస్సు ఒకటి కాల్వలోపడి కనీసం 50 మంది చనిపోయారు. మరో 50 మంది గాయపడ్డారు. గాయపడిన 12 మందిని సిమ్లాలోని ఆస్పత్రిలో చేర్చారు. ప్రమాదానికి గురయిన బస్సు మండోలో నుండి సిమ్లా వెళుతున్నది. బస్సు కిక్కిరిసి ఉండడమే కాక టాపు మీద కూడా ప్రయాణీకులున్నట్లు తెలుస్తోంది. సహాయ కార్యక్రమాలు సాగుతున్నవి.

మట్టిపెళ్లలు పడి ముగ్గురు మృతి

శ్రీనగర్, మార్చి 9 : బడ్గాం జిల్లా అరిగాలో మట్టి తవ్వుతున్న వ్యక్తులపై మట్టిపెళ్లలు పడి ముగ్గురు చనిపోయారు. శుక్రవారం ఈ ప్రమాదం జరిగింది. మొత్తం అరుగురు వ్యక్తులు కప్పబడిపోగా, కొందరు మాసి రక్షించడంతో ముగ్గురు ప్రాణాలు దక్కించుకోగలిగారు. మిగిలినవారు ఆస్పత్రికి తీసుకువెళుతుండగా చనిపోయారు.

మలేసియా నుండి 10లక్షలటన్నులఆయిల్

కౌలాలంపూర్, మార్చి 9: ఈ సంవత్సరానికి 10 లక్షల టన్నుల క్రూడాయిల్‌ను దిగుమతి చేసుకునేందుకు మలేసియాతో భారత్ తన ఒప్పందాన్ని తిరిగి ఖరారు చేసుకుంది.

భారత్, మలేసియా అధికారుల మధ్య చర్చలు గత రాత్రి ముగిశాయి. ఈ చర్చలలో క్రూడాయిల్ దిగుమతికి సంబంధించి ఒప్పందం ఖరారైంది.

భారత ప్రతినిధి ఒప్పందంలో శ్రీ హరిష్, కె. గుప్తా (పెట్రోలియం శాఖ సంయుక్త కార్యదర్శి) శ్రీ ఎం.సి. జయరామన్ (వాణిజ్యశాఖ సంయుక్త కార్యదర్శి), మలేసియాలో భారత డిప్యూటీ హైకమిషనర్ శ్రీ సురేష్ చంద్రమాథుర్, ఇండియన్ ఆయిల్ సంస్థ జనరల్ మేనేజర్ శ్రీ వివేక్ కటోజ్ వున్నారు.

ఇటీవలి గల్ఫ్ యుద్ధం వల్ల భారత్‌కు ఏర్పడిన ఆయిల్ కొరతను అధిగమించడానికి అదనంగా 5 లక్షల టన్నుల సరఫరా చేయాలన్న విజ్ఞప్తిపై అంగీకారం కుదరలేదు. ఈ విషయంపై చర్చలింకా పూర్తి కాలేదని అధికార వర్గాలు తెలిపాయి.

అదనంగా ఆయిల్ సరఫరాకై మలేసియా ప్రధాని శ్రీ మహతిర్‌మహమ్మద్‌ను భారత విదేశాంగ కార్యదర్శి శ్రీ ముచుకుంద్‌దూబే అభ్యర్థించారు.

ప.గో.జిల్లాలో సంక్షేమ శాఖ వసతిగృహాలు

పోలవరం, మార్చి 9: (నవవార్త): జిల్లాలో 154 సాంఘిక సంక్షేమశాఖ వసతి గృహాలున్నట్లు ఆశాఖ డి. డైరక్టరు శ్రీ ఇ. వెంకటేశ్వర్లు విలేఖర్లతో చెప్పారు. అందు 92 బాలురవని, 62 బాలికలకు కేటాయించినట్లు మొత్తం జిల్లాలో 13 వేల మంది విద్యార్థినీ, విద్యార్థులకు వసతి కల్పించినట్లు శ్రీ వెంకటేశ్వర్లు చెప్పారు.

అదనంగా మరొక 7 మండలాలలో వసతి గృహాలు నిర్మించే ప్రయత్నం చేస్తున్నామని, ప్రభుత్వ పరిశీలనలో నున్నదని చెప్పారు.

సంక్షేమ వసతి గృహాలలో వుంటున్న యస్.సి., బి.సి., విద్యార్థినీ విద్యార్థులకు 7, 10 తగతులు చదువుచున్న వారికి, అధిక శాతం ఫలితాలు సాధించుటకు ఇంగ్లీషు, లెక్కలు, సైన్సులలో ప్రత్యేక శిక్షణ ఇచ్చుచున్నట్లు చెప్పారు.

స్థానిక వసతి గృహం తనికీ చేశారు.

రు.219.930లక్షల డిబెంచర్లకుఅనుమతి

హైదరాబాద్, మార్చి 9: జాతీయ వ్యవసాయ, గ్రామీణాభివృద్ధి బ్యాంకు (నాబార్డ్) కింద వివిధ పథకాలకు గాను రు. 219.930 లక్షల ప్రత్యేక అభివృద్ధి డిబెంచర్ల విడుదలకు రాష్ట్ర సహకార కేంద్ర వ్యవసాయ అభివృద్ధి బ్యాంకుకు ప్రభుత్వం అనుమతినిచ్చింది. ఇందులో రు. 215.83 లక్షలు ట్రాక్టర్ల యాంత్రీకరణకు, రు. 4.1 లక్షలు, భూమిదున్నే యంత్రాల పథకానికి ఇవ్వడానికి అనుమతించారు. ఇందులో కేంద్ర రాష్ట్రాలకు రు. 27.492 లక్షల, నాబార్డ్ రు. 164.946 లక్షల వాటా ఉంది.

తీరప్రాంతాల్లో మంచినీరు

ఏలూరు, మార్చి 9: సెంట్రల్ వాటర్ టెక్నాలజీ మిషన్ వారు రు. 62 లక్షల ఖర్చుతో జిల్లాలో తీర ప్రాంత గ్రామాలలో ఉప్పునీటిని మంచినీరుగా తయారు చేసే యంత్రాలను అమర్చి, మంచినీటి సమస్య నెరవేర్చినట్లు జిల్లా ప్రజా పరిషత్ అధ్యక్షులు శ్రీ యర్రా నారాయణస్వామి ఏలూరులో బుధవారం ఏర్పాటు చేసిన పత్రికా ప్రతినిధుల సమావేశంలో వెల్లడించారు. చింతలపూడి, మోడి, ఏటిమండి, దిబ్బల పల్లిపాలెం, మొళ్లపర్రు గ్రామాలలో ఈ యంత్రాలు అమర్చే పథకాలు ప్రారంభించినట్లు ఆయన చెప్పారు. జిల్లాలో మంచినీటి సమస్యాపూరిత గ్రామాలలో జిల్లా ప్రజాపరిషత్తు నిధులను ఉపయోగించి ట్యాంకర్లద్వారా మంచినీటిని సరఫరా చేయడం, బోరు పంపులను నిర్మాణం చేయడానికి కృషి చేస్తున్నట్లు శ్రీ స్వామి చెప్పారు.

1990-91 ఆర్థిక సంవత్సరం జవహర్ రోజ్‌గార్ నిధుల క్రింద సుమారు 60 లక్షల రూపాయల ఖర్చుతో 70 ఎలిమెంటరీ పాఠశాలలకు భవనాలు నిర్మిస్తున్నామని, ఒక్కొక్కటి రు. 85 వేల ఖర్చుతో నిర్మించడం జరుగుతుందని చెప్పారు. జిల్లా ప్రజా పరిషత్తు అప్పర్ ప్రైమరీ స్కూల్స్‌కు గ్రేడ్ వన్ తెలుగు పండితుల పోస్టులు మంజూరయ్యాయని, ఈ ఖాళీలలో సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయులుగా పనిచేస్తున్న తెలుగు పండితులను పోస్టులలో భర్తీ చేయడం జరుగుతుందని శ్రీ నారాయణస్వామి చెప్పారు.

తుఫాను సహాయక చర్యలలో భాగంగా డ్రైన్ల మరమ్మత్తులు చేయడానికి క్లాస్ టూ పద్ధతి క్రింద క్లాసిఫికేషన్సు స్వీకరించి, రు. 60 లక్షల ఖర్చుతో చేపట్టే పెద్ద పనులను 3 భాగాలుగా చేసి పనులు చేపట్టినట్లయితే మరమ్మత్తులు పూర్తి కాగలవని జిల్లా ప్రజాపరిషత్ అధ్యక్షులు శ్రీ యర్రా నారాయణస్వామి తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు.

సెంట్రల్ వాటర్ టెక్నాలజీమిషన్ కృషి

రోడ్లకు ఒక కోటి 99 లక్షల రూపాయలు ఖర్చు చేయడం జరుగుతుందని శ్రీ స్వామి చెప్పారు.

జిల్లాలో వున్న చాగల్లు చక్కెర కర్మాగారం, డిస్టిలరీవల్ల, గౌరీపట్నం పేపరు మిల్లు కారణంగా విడుదల చేసిన మాలిన్యాల వల్ల డెల్టా ప్రాంతంలో మంచి నీటి కాలువలలో నీరు కలుషితమయి, ప్రజలు అనారోగ్యానికి గురి అవుతున్నారని, చేపల చెర్వులు కలుషితమై చేపలు, పశువులు బాగా నష్టానికి గురి అవుతున్నాయని శ్రీ నారాయణస్వామి తమ ఆవేదన వెలిబుచ్చారు. ప్రజా ప్రతినిధులు ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకురావడం జరిగిందని, కావున కొల్లేరు బేసిన్‌లో మైనర్ డ్రైన్ల మరమ్మత్తులకు ప్రపంచ బ్యాంకు నిధులు కాక సంబంధిత శాఖకు కేటాయించిన నిధులతో పనులు చేపట్టడానికి యింతవరకు డ్రైనేజి శాఖ అంచనాలు తయారుచేసి, పనులు చేపట్టడం జరుగలేదని అన్నారు. ఈ కాలువ్య నివారణకు ప్రభుత్వం వెంటనే చర్యలు చేపట్టాలని శ్రీ స్వామి కోరారు.

కువాయిట్ ఆక్రమణ రద్దు తీర్మానం ప్రతి ఐ.రా.స.కు సమర్పణ

న్యూయార్క్, మార్చి 9 : కువాయిట్, ఇరాక్‌లో 19వ రాష్ట్రంగా ప్రకటించబడిన చట్టాలను రద్దు చేస్తూ ఆమోదించబడిన తీర్మానపు ప్రతిని ఐక్యరాజ్యసమితికి లాంఛనంగా ఇరాక్ ప్రభుత్వం అందజేసింది.

భద్రతామండలి అధ్యక్షుడు, ఆస్ట్రియా శాశ్వత ప్రతినిధి అయిన శ్రీ పీటర్‌హోహెన్ వెల్నర్‌కు ఇరాక్ రివల్యూషనరీ కమాండ్ కౌన్సిల్- ఆర్.సి.సి- ఆమోదించిన పై తీర్మానం ప్రతిని అందజేశారు.

మార్చి25నఅయోధ్యపై కేసుల విచారణ

లక్నో, మార్చి 9: బాబ్రీమసీదు-రామజన్మభూమి కేసుల విచారణకు మార్చి 25వ తేదీన హైకోర్టు ప్రత్యేక ఫుల్‌బెంచి నిర్ణయించింది.

కమిషనర్ నివేదికపై అభ్యంతరాలను దాఖలు చేయడానికి సమయంకావాలని హిందూ మహాసభ, మరికొన్ని ప్రతిపక్షాలు కోరాయి. అయితే మరి కొన్ని పార్టీలు తమ అభ్యంతరాలను శుక్రవారంనాడు దాఖలు చేశాయి.

ఆలయంలో దెబ్బతిన్న కొన్ని భాగాలను మరమ్మత్తు చేయించడానికి యు.పి. ప్రభుత్వం దాఖలు చేసిన అభ్యర్థన పత్రంపై కోర్టు ఏవిధమైన తీర్పు యివ్వలేదు.

మార్చి 17న తిరుపతికి బి.జె.పి.నేత రాక

తిరుపతి, మార్చి 9: (నవవార్త) భారతీయ జనతాపార్టీ అధ్యక్షుడు మురళీ మనోహర్‌జోషీ మార్చి 17న తిరుమలేశుని దర్శనార్థమై తిరుపతికి వస్తున్నారని, జిల్లా అధ్యక్షుడు గాలి ధనంజయ నాయుడు తెలిపారు.

17 వుదయం స్థానిక బాలాజీభవన్ సమావేశపు హాలులో పార్టీ కార్యకర్తల సమావేశం జరుగుతుందని ఆ సాయంత్రం బహిరంగసభ కూడా జరుగుతుందని ఆయన తెలిపారు. వరంగల్‌లో జరుగనున్న పార్టీ రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో ఆయన పాల్గొనుటకు వస్తున్నారని, అక్కడనుంచి జోషీ తిరుపతికి వస్తున్నారని తెలిపారు.

ఆరోగ్యశాఖనిర్లక్ష్యవైఖరి

నిడదవోలు, మార్చి 9: యీ జిల్లాలో మల్టిపర్పస్ హెల్తు వర్కర్ల ఖాళీలు 104 వున్నవని వాటిని భర్తీ చేయుటలో జిల్లా వైద్యారోగ్యశాఖ నిర్లక్ష్య వైఖరి అవలంబిస్తోందని తెలుస్తోంది.

ఈ నియామకాల నిమిత్తం ప్రాంతీయ వైద్య ఆరోగ్య శాఖాధికారి శిక్షణ నిమిత్తం 36 మంది అభ్యర్థులను ఎన్నిక చేసి, వారిని విశాఖపట్నంలో నున్న రీజినల్ హెల్తు అండ్ ఫామిలీ వెల్‌ఫేర్ ట్రైనింగు సెంటరులో ఒక సంవత్సర కాలంలో శిక్షణ ఇప్పించినట్లు ఆ శిక్షణ కాలంలో వారికి రు. 125 చొప్పున స్టైపండు యిచ్చినట్లు 1988-89 విద్యా సంవత్సరములోనే యీ శిక్షణ పూర్తి చేసిన 36 మంది అభ్యర్థులున్నారని ఖాళీలు వుండి నియామకాలు జరుగలేదని తెలిసింది.

ప్రభుత్వ ఖర్చుతో శిక్షణ పొందిన అభ్యర్థులకు యింటరు బై.పి.లో వుత్తీర్ణత వుండాలని నిర్ణయించి అట్టివారినే ప్రాంతీయాధికారి ఎన్నిక చేసినట్లు తెలిసింది. యీ జిల్లాలోని 36 మంది ఆ శిక్షణ పూర్తిచేసి సుమారు 2 సం.రాల నుండి ఉద్యోగం నిమిత్తం ఏలూరు చుట్టూ తిరుగుచున్నట్లు తెలుస్తోంది.

వీరితో శిక్షణ పూర్తిచేసిన యితర జిల్లాల అభ్యర్థులకు నియామకాలు జరిగినట్లు కూడా తెలిసింది.

యీ జిల్లాలో ఆ విధంగా జరుగకపోవుటకు కారణం వారి అవశ్యకత లేకనా? లేక మరే కారణమైనా వుందా? అవశ్యకత లేకపోతే ప్రభుత్వ సొమ్ము వెచ్చించి శిక్షణ కొరకు విశాఖ ఎందుకు పంపారు. యిందులో యిమిడి వున్న చిదంబర రహస్యం ఏమిటి అన్నది శేషప్రశ్న.

ఎన్నికలకు సిద్ధంకండి

గుంటూరు, మార్చి 9: (నవవార్త) : తొలిసారిగా జిల్లాలో పర్యటనకు వస్తున్న రాష్ట్ర కార్మిక, గృహ నిర్మాణ శాఖల మంత్రి శ్రీ పి. జనార్దన్‌రెడ్డికి పెదకాకాని మండలం నంబూరులో జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి, యువ న్యాయవాది శ్రీ అన్నపరెడ్డి, అయ్యపరెడ్డి నాయకత్వంలో ఘనస్వాగతం లభించింది. మంత్రి శ్రీ జనార్దన్ రెడ్డిని పలువురు నాయకులు, కార్యకర్తలు పూలమాలలతో ముంచెత్తారు. అక్కడ ఏర్పాటు చేసిన సభలో మంత్రి మాట్లాడుతూ పార్టీ అభివృద్ధికోసం కార్యకర్తలు కృషి చేయాలని, రాబోవు పార్లమెంట్ ఎన్నికలను ఎదుర్కొనేందుకు సిద్ధంకావాలని తెలిపారు. తనకు శ్రీ అయ్యపరెడ్డి నాయకత్వంలో లభించిన ఘన స్వాగతం పట్ల ఆనందం వ్యక్తం చేశారు.

గంటలకే మంత్రి ర

విశ్వనాధునికే విజయావకాశం

కనిగిరి, మార్చి 9 (నవవార్త) : ప్రధాని చంద్రశేఖర్ రాజీనామా చేయడం ఎంతో ఆలస్యంతో కూడుకున్నదని, ఈ పని ఎప్పుడో చేయవలసివుందని జనతాదళ్ మైనారిటీ కమిటీ రాష్ట్ర ఉపాధ్యక్షులు పేర్కొన్నారు.

చంద్రశేఖర్ ప్రభుత్వం రాజీవ్‌గాంధీతో పెట్టుకొన్న పొత్తువలన తొత్తు తత్వం ఎలాంటిదో బహిర్గతం కాబడిందని ఆయన పేర్కొన్నారు. ఈసారి జరుగనున్న ఎన్నికలలో వి.పి. సింగ్ నాయకత్వానగల జనతాదళ్, ఫ్రంట్ ప్రభుత్వానికి పట్టంగట్టాలని, దేశ జనాభా పరంగా ఉత్తరాది ప్రాంతంవారు ఆలోచించుతున్నారని తన ప్రకటనలో పేర్కొన్నారు. రామన్న పార్లమెంటు ఎన్నికలలో జనతాదళ్ (యస్) కనిపించకుండా పోతుందని శ్రీ వి.పి. సింగ్‌గారి తీవ్రంగా దేశ వ్యాపితంగా వ్యాపించిందని శ్రీ రవూఫ్ అన్నారు.

సౌకర్యాలనుసక్రమంగా సద్వినియోగ పరుచుకోండి

నెల్లూరు, మార్చి 9 (నవవార్త) : స్థానిక పొదలకూరు రోడ్డులోని గిరిజన బాలికల వసతి గృహాన్ని, వికలాంగుల వసతిగృహాన్ని గిరిజన సంక్షేమశాఖ మంత్రి శ్రీ కె. భీమ్‌రావు గురువారం వారు సందర్శించారు. ఆయన తివాసి మ్యూజియంను కూడా సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం కలుగజేస్తున్న హాస్టలు, విద్యా సౌకర్యాలను సక్రమంగా వినియోగించుకోవాలని కోరారు. అనంతరం గాంధీ నగర్‌లోని గిరిజన మహిళల కుట్టు మిషన్ కేంద్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా నెల్లూరు ఎం.ఎల్.సి. ఆయన వెంబడి వున్నారు. అనంతరం ఆయన కొవ్వూరు మండలం, పోతిరెడ్డిపాలెం చంద్రశేఖరపురం గిరిజన కాలనీలోని వంయుక్త వ్యవసాయ సంఘాన్ని ఆయన సందర్శించారు. షె.కు. కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ శ్రీమతి వి.శరలక్ష్మి ఆయన వెంట వున్నారు.

కమలం, కాంగ్రెస్‌కే పోటీ

నెల్లూరు, మార్చి 9 (నవవార్త) : రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో భారతీయ జనతాపార్టీ, కాంగ్రెస్ పార్టీల మధ్యనే ప్రధానమైన పోటీ వుంటుందని భారతీయ జనతాపార్టీ రాష్ట్ర అధ్యక్షుడు శ్రీ ముప్పవరపు వెంకయ్యనాయుడు అభిప్రాయపడ్డారు. స్థానిక బి.జె.పి. కార్యాలయంలో శనివారం ఉదయం జరిగిన పత్రికా విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో తను ఎన్నికల ప్రచారంలో భాగంగా ఈ నెల 21, 22 తేదీల్లో వరంగల్‌లో రాష్ట్ర కార్యదర్శివర్గ సమావేశం జరుగుతుందని, ఆ సమావేశంలో ఎన్నికల వ్యూహాన్ని రూపొందించుకుంటామని ఆయన తెలిపారు. బి.జె.పి. అన్ని స్థానాల్లోను అభ్యర్థుల్ని పోటీకి నిలబెడుతున్నట్లు ఆయన చెప్పారు. కాంగ్రెస్ పార్టీ విధానాల్ని ఆయన తూర్పారబట్టారు.

రాష్ట్రంలో ముఖ్యమంత్రి శ్రీ వేదురుమల్లి జనార్దనరెడ్డి తనవద్ద కీలకమైన మంత్రిత్వపు శాఖలన్నీ వుంచుకొని వుండటంతో పరిపాలన సజావుగా సాగడంలేదని, తక్షణం మంత్రివర్గ విస్తరణ జరిపించాలని శ్రీ వెంకయ్యనాయుడు డిమాండ్ చేసారు. రాష్ట్రంలో దాదాపు సీటిపారుదల శాఖలో 100 సూపరింటెండెంట్ ఇంజనీర్ పుద్యోగాలలో ఖాళీలు భర్తీ చెయ్యవలసివుందని, వెంటనే ఆ వుద్యోగాల నియామకాలు జరిపించాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. రాష్ట్రంలో చిన్న చిన్న సమస్యల్ని సైతం ప్రభుత్వం పరిష్కరించలేకపోతుందని ఆయన విమర్శించారు. రాష్ట్రవ్యాప్తంగా పార్ట్‌టైం లెక్చరర్లు, స్పెషల్ టీచర్లు, అసిస్టెంటు ఇంజనీర్లు, సహకార సంఘాల కార్యదర్శులు తమ సమస్యల పరిష్కారంకోసం ఎంతోకాలంగా సాగిస్తున్న ఆందోళన కార్యక్రమాలు, నిరాహారదీక్షలు రాష్ట్ర ప్రభుత్వం సమస్యల పరిష్కరించలేక పోతుందనడానికి ప్రత్యక్ష నిదర్శనంగా ఆయన పేర్కొన్నారు. రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో మీరు ఏ స్థానంనుండి పార్లమెంటుకు పోటీ చేస్తారని అడిగిన ఒక ప్రశ్నకు శ్రీ వెంకయ్యనాయుడు సమాధానం చెబుతూ తన నిర్ణయం ఏమీలేదని, తన పార్టీ అధిష్టానవర్గం నిర్ణయం తన నిర్ణయమని శ్రీ వెంకయ్యనాయుడు స్పష్టం చేసారు.

తమిళనాడులో డి.ఎం.కె.కు ఎల్.టి.టి.ఇలకు ఈ డిస్క్ యాంటీనా నిర్వాహకులపై ఫిర్యాదుచేశారు. చట్టవిరుద్ధంగా డిస్క్‌యాంటీనాలు పనిచేస్తున్నాయని, అందుకు రాష్ట్ర ఇన్‌స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ (ఐ.జి.) ఉత్తర్వు నువారు చూపారు. ఆ ఉత్తర్వులో డిష్ అంటెనాలలో ఇకముందు సినిమాలను ప్రదర్శించరాదని 1223/ పి10 / 89 నంబరుతో ఒక సర్క్యులర్ జారీ చేశారని ఇక్కడి సినిమా హాళ్ల యజమానులు తెలిపారు. ఇక్కడి నిర్వాహకులు డిస్క్ యాంటెనాలలో సినిమాలు ప్రదర్శిస్తున్నందున తమ సినిమా హాళ్లకు ప్రేక్షకులురాక ఆదాయం తగ్గుతోందని వారు ఆరోపిస్తున్నారు. అంతేగాక వీరు అనేక టెలిఫోన్ తీగలపైన డిస్క్ యాంటీనా తీగలు వడుస్తుండటంతో వీరు భారతీయ టెలిగ్రాఫిక్ చట్టాలను ఉల్లంఘిస్తున్నట్లు వారు ఆరోపిస్తున్నారు. రావూరులోని టి.వి.లు దాదాపుగా డిస్క్ యాంటీనాలనుంచే ప్రసారాలను అందుకొంటున్నాయి. నెల్లూరులోని తక్కువ శక్తిగల టి.వి. ట్రాన్స్‌మీటర్ పరిధి 25కిలోమీటర్ల దూరం కావడంతో తాము ఆ ప్రసారాలను స్పష్టంగా చూడలేకపోతున్నందున, ఈ డిస్క్ యాంటీనా కనెక్షన్లు తీసుకొన్నట్లు ఇక్కడి టి.వి. సెట్ల వినియోగదారులు తెలుపుతున్నారు.

అయితే తాము మాత్రం నిబంధనల ప్రకారం డిస్క్ యాంటీనాలు నడుపుతున్నామని డిస్క్ యాంటీనాల యజమానులు చెబుతున్నారు.

టెలిఫోన్ స్థంభాలద్వారా ఇళ్లకు డిస్క్ కనెక్షన్లు యివ్వటం, డిస్క్ యాంటీనా కోతుల ధ్వంసం చేయకుండా ముళ్లకంప కప్పిన దృశ్యం.

డిస్క్‌యాంటీనా! చిలికిచిలికి గాలివాన!!

గూడూరు, మార్చి 9 (నవవార్త): నెల్లూరుజిల్లా రావూరులో డిస్క్ యాంటీనాల వివాదం రోజు రోజుకు చిలికి చిలికి గాలివానగా మారుతోంది. ప్రాథమిక దశలో ఈ డిస్క్ యాంటీనాలకు పెద్దగా అభ్యంతరాలు రాకపోవడంతో ఈ యాంటీనాల కనెక్షన్లు రావూరులోనేకాక పరిసరాల్లోకి కూడా పాకిపోయింది. ప్రస్తుతం ఇక్కడ వందకుపైగా టి.వి. సెట్లకు డిస్క్‌యాంటీనాల కనెక్షన్లు ఉన్నాయి. పలితంగా స్థానిక టెలివిజన్ సెట్ల వాడకం డిస్క్ యాంటీనాకు అలవాటుపడిపోయారు. ఈ దశలో ఇక్కడి సినిమా హాళ్ల యజమానులుపై అధికారులు ఈ డిస్క్ యాంటీనా నిర్వాహకులపై ఫిర్యాదుచేశారు. చట్టవిరుద్ధంగా డిస్క్‌యాంటీనాలు పనిచేస్తున్నాయని, అందుకు రాష్ట్ర ఇన్‌స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ (ఐ.జి.) ఉత్తర్వు నువారు చూపారు. ఆ ఉత్తర్వులో డిష్ అంటెనాలలో ఇకముందు సినిమాలను ప్రదర్శించరాదని 1223/ పి10 / 89 నంబరుతో ఒక సర్క్యులర్ జారీ చేశారని ఇక్కడి సినిమా హాళ్ల యజమానులు తెలిపారు. ఇక్కడి నిర్వాహకులు డిస్క్ యాంటెనాలలో సినిమాలు ప్రదర్శిస్తున్నందున తమ సినిమా హాళ్లకు ప్రేక్షకులురాక ఆదాయం తగ్గుతోందని వారు ఆరోపిస్తున్నారు. అంతేగాక వీరు అనేక టెలిఫోన్ తీగలపైన డిస్క్ యాంటీనా తీగలు వడుస్తుండటంతో వీరు భారతీయ టెలిగ్రాఫిక్ చట్టాలను ఉల్లంఘిస్తున్నట్లు వారు ఆరోపిస్తున్నారు. రావూరులోని టి.వి.లు దాదాపుగా డిస్క్ యాంటీనాలనుంచే ప్రసారాలను అందుకొంటున్నాయి. నెల్లూరులోని తక్కువ శక్తిగల టి.వి. ట్రాన్స్‌మీటర్ పరిధి 25కిలోమీటర్ల దూరం కావడంతో తాము ఆ ప్రసారాలను స్పష్టంగా చూడలేకపోతున్నందున, ఈ డిస్క్ యాంటీనా కనెక్షన్లు తీసుకొన్నట్లు ఇక్కడి టి.వి. సెట్ల వినియోగదారులు తెలుపుతున్నారు.

అయితే తాము మాత్రం నిబంధనల ప్రకారం డిస్క్ యాంటీనాలు నడుపుతున్నామని డిస్క్ యాంటీనాల యజమానులు చెబుతున్నారు.

మూడు చట్టాలను అతిక్రమిస్తున్నారు

అక్రమంగా డిస్క్‌యాంటీనాలను నిర్వహిస్తు మూడు చట్టాలని అతిక్రమిస్తున్నారని మండల బలిజ సంఘం అధ్యక్షుడు శ్రీ ఎల్.ఆర్. మోహనరావు ఆరోపించారు. డిస్క్ యాంటీనా నిర్వాహకులు టెలిఫోన్ స్థంభాలద్వారా ఇళ్ల పైకప్పులమండి, ఎల్క్ట్రికల్ స్థంభాలద్వారా నడిపించి కనెక్షన్లు ఇస్తున్నారన్నారు. సినిమాటోగ్రఫి చట్టాన్ని ధిక్కరించి సినిమాలు ప్రదర్శించడం, బిఫారం లైసెన్సులు, వినోదపు పన్ను, ఎలక్ట్రికల్ ఇన్‌స్పెక్టర్ నిబంధనలను అతిక్రమించడమేకాక, సినిమాల్ని కాపీరైట్ లేకుండా విడియో కేసెట్ల ద్వారా ప్రదర్శిస్తున్నారని ఆయన ఆరోపించారు. వారు ఇండియన్ టెలిగ్రాఫ్ చట్టం, వైర్‌లెస్ చట్టం, కాపీరైట్ చట్టాలను అతిక్రమిస్తున్నారని శ్రీ మోహనరావు పేర్కొన్నారు. ఈ విషయమై అధికారులకు తెలిపినా రాజకీయ నాయకులు శ్రద్ధ్యం వల్ల అధికారులు ఎటువంటి చర్యలు తీసుకొనటంలేదని ఆయన అన్నారు.

యస్.ఎఫ్.ఐ. రాస్తారోకో

భద్రాచలం, మార్చి 9 (నవవార్త) : హాస్టల్ విద్యార్థుల స్కాలర్ షిప్పుల నుపెంచాలని, హాస్టల్ వసతులు మెరుగువర్చాలని భారత విద్యార్థి ఫెడరేషన్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు భద్రాచలంలోని యస్.సి.యస్. టి.బి.సి. బాలురు బాలిక బాస్టల్ విద్యార్థులు, జూనియర్, డిగ్రీ కళాశాల విద్యార్థులు దాదాపు 45 నిమిషాల రాస్తారోకో నిర్వహించారు. అంతకుముందు విద్యార్థులు కాలేజీ సెంటర్‌నుండి తాతగుడిసెంటర్ మీదుగా యు.బి. రోడ్ మీదుగా చెక్ పోస్టు వరకు ప్రదర్శన నిర్వహిస్తున్నారు. దాదాపు 300 మంది విద్యార్థులు ధర్నాలో పాల్గొన్నారు. ఈ ప్రదర్శనలో విద్యార్థులు హాస్టల్ విద్యార్థుల మెస్ ఛార్జీలను రు. 120 నుండి రు. 200కు పెంచాలని ఐ.టి.ఐ. విద్యార్థులకు పోస్టు, మెట్రిక్ విద్యార్థులతో సమానంగా స్కాలర్‌షిప్‌ను ఇవ్వాలని ఐ.టి.ఐ. విద్యార్థులకు యస్.సి.ఐ.టి. సౌకర్యంగా కల్పించాలని నినాదాలు చేశారు. ఈ కార్యక్రమానికి యస్.యఫ్.ఐ. భద్రాచలం డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు కె. శరత్, యం. సత్యనారాయణ, యస్.యఫ్. జిల్లా కమిటీ సభ్యులు కోట శ్రీనివాస రావు, యం. రవిచంద్ర, యం. గణేష్ డివిజన్ ఉపాధ్యక్షులు ఎ. ప్రభాకర్, పట్టణ నాయకులు శేషగిరి, బాబురావు, కవిత, వీరమ్మ, సత్యకుమారి రమాదేవి తదితరులు నాయకత్వం వహించారు.

వరంగల్‌లో 14నుండి బి.జె.పి. సమావేశాలు

హైదరా, మార్చి 9 (నవవార్త): భారతీయ జనతాపార్టీ రాష్ట్ర శాఖ కార్యవర్గ సమావేశాలు మార్చి 14వ తేదీ నుంచి 16వ తేదీ వరకు వరంగల్ పట్టణంలో జరుగుతాయని బి.జె.పి. కిసాన్ మోర్చా రాష్ట్రశాఖ ప్రధాన కార్యదర్శి శ్రీ డి.కోటేశ్వరరావు తెలిపారు. హైదరాలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బి.జె.పి. అధ్యక్షుడు శ్రీ మురళీ మనోహర్ జోషి ఈ సమావేశాలకు హాజరవుతున్నారు. బి.జె.పి.ని మతవరమైన పార్టీగా చిత్రిక రిస్తూ కొన్ని పార్టీలు చేస్తున్న ప్రచారాలు మైనారిటీ వర్గాల్లో భయాందోళనలు సృష్టిస్తున్నాయన్నారు. బి.జె.పి.పై అసత్య ప్రచారం చేస్తూ మైనారిటీల ఓట్లు దండుకోవాలని చూస్తున్నాయని శ్రీ కోటేశ్వరరావు విమర్శించారు.

గిరిజనాభివృద్ధికి ప్రాధాన్యత

నెల్లూరు, మార్చి 9 (నవవార్త) : గిరిజనాభివృద్ధికై నెల్లూరుజిల్లాకు సంబంధించి కడమ్(ప్రాజెక్టును మంజూరు చేసేందుకు తాను కృషిచేయగలనని గిరిజనాభివృద్ధి శాఖామంత్రి శ్రీ కె. భీమ్‌రావు హామీయిచ్చారు.

ఆంధ్రప్రదేశ్ మైదానప్రాంత గిరిజనాభివృద్ధి సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.

గిరిజనుల సంక్షేమఅభివృద్ధికి అత్యధిక ప్రాధాన్యత యిస్తున్నట్లు మంత్రి చెప్పారు.

సభకు అధ్యక్షత వహించిన జిల్లా కలెక్టర్ శ్రీ కె. రాజ మాట్లాడుతూ నెల్లూరుజిల్లాలో గిరిజనుల అభివృద్ధికి ప్రత్యేక పథకాలను అమలుపరచాలని గిరిజనులకు రెసిడెన్షియల్ స్కూళ్ళు ఏర్పరచాల్సిన అవసరంవుందని మంత్రి ఇందుకు సహాయం చేయవలసిందిగా కోరారు.

నెల్లూరు శాసనసభ్యుడు శ్రీ జి.కె. రెడ్డి మాట్లాడుతూ గిరిజన విద్యార్థులు సాహిత్యపరంగా ముందుండేందుకు కోచింగ్ సెంటర్‌లను ఏర్పాటు చేయాలని గిరిజన విద్యార్థులకు హాస్టల్ సౌకర్యాలు మరిన్ని కల్పించాలని మంత్రిని కోరారు.

సర్వేపల్లి ఎమ్.ఎల్.ఎ. శ్రీ పి. వి. శేషారెడ్డి మాట్లాడుతూ గిరిజనులు ఉల్లాసంగా గడిపేందుకు ఏజన్సీ ప్రాంతాల్లో సౌకర్యాలు మెరుగుపరచాలని మంత్రికి విజ్ఞప్తి చేశారు.

శ్రీయుతులు పొత్తూరి కృష్ణయ్య, జి. ఆర్‌భాషా, జె.పి. రాజ, పి. వెంకటేశ్వర్లు, పి. రామమూర్తి సమావేశంలో పాల్గొంటూ గిరిజనుల సమస్యలు పరిష్కరించేందుకు ప్రత్యేకపథకాలు అమలు జరపాలి కోరారు. శ్రీ రామమూర్తి వందనసమర్పణ చేశారు.

లాడ్జిలో యువకునిశవం

కావలి, మార్చి 9 : కావలి పట్టణ జాతీయరహదారిపై ప్రధాన కూడలి ప్రాంతమైన సబ్‌కోర్టు సెంటరులోగల తిరుమల లాడ్జిరూంలో శుక్రవారం ఒక యువకుని శవాన్ని కనుగొన్నారు.

మృతుడు యలవర్తి శ్రీనివాసరావు (22)గా గుర్తించడం జరిగింది.

ఈ యువకుడు తన ముగ్గురు స్నేహితులతో కలిసి గురువారం రాత్రి లాడ్జిలో రూం తీసుకున్నట్లు తెలిసింది.

కాగా మృతదేహం కనుగొన్న అనంతరం ఆ యువకుని స్నేహితులు కనిపించకపోవడంతో ఈ మరణంపట్ల అనేక అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఈ ఉదంతం వివరాలు వెలుగులోకి వచ్చిన వెంటనే శనివారం జిల్లా ఎస్.పి. కావలి విచ్చేసారు. కావలి ప్రభుత్వ ఆసుపత్రిలో శనివారంనుండి పోస్టుమార్టం నిర్వహిస్తున్నామని పోలీసులు తెలిపారు.

శ్రీనివాసరావు ఒక ప్రైవేటు సంస్థలో పనిచేస్తున్నారు. అతనితో పాటు ఉన్న స్నేహితులపేర్లు శ్రీధరరెడ్డి (చంద్ర మెడికల్ షాపులో గుమస్తా) నాగరాజు, శ్రీనివాసులు అని తెలుస్తోంది.

'దేశం'మండల నేతలు వీరే

కల్లూరు, మార్చి 9 (నవవార్త): తెలుగుదేశం పార్టి దమ్మపేట, సత్తుపల్లి, మండలాలకు నూతన కార్యవర్గాలను తెలుగుదేశం పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యుడు శ్రీ బండి గుర్నాధరెడ్డి తెలిపారు.

దమ్మపేట మండలానికి తెలుగుదేశం పార్టీ అధ్యక్షులుగా శ్రీ పామగంటి సత్యం, ఉపాధ్యక్షులుగా శ్రీ గరిమెళ్ళ నవంతరావు, కార్యదర్శిగా శ్రీ అడపా రామచంద్రప్రసాదు, కోశాధికారిగా శ్రీ కూరం వెంకటేశ్వరరావు, సంయుక్త కార్యదర్శిగా శ్రీ దొడ్డా సత్యనారాయణ దమ్మపేట మండల మహిళా విభాగానికి అధ్యక్షురాలిగా శ్రీమతి చిలకా మహాలక్ష్మి, కార్యదర్శిగా శ్రీమతి పనుమర్తి సత్యభామ, కోశాధికారిగా శ్రీమతి వెంటా వెంకమ్మ ఎన్నికయ్యారు.

సత్తుపల్లి మండల తెలుగుదేశం అధ్యక్షుడుగా శ్రీ కొత్తూరు ప్రభాకరరావు, ఉపాధ్యక్షుడుగా శ్రీ నల్లగట్ల పంగీతరావు ప్రధాన కార్యదర్శిగా శ్రీ మాదిరాజు వానుదేవరావు, సంయుక్త కార్యదర్శిగాఆ పర్సా నాగభూషణం, కోశాధికారిగా శ్రీ చందూలాల్‌లతో సహా తొమ్మిదిమంది కార్యవర్గ సభ్యులుగా ఎన్నికైనట్లు ఆయన తెలిపారు. సత్తుపల్లి మండలం తెలుగు రైతు అధ్యక్షుడుగా శ్రీ కూసంపూడి రామారావు, కార్యదర్శిగా శ్రీ గాదె సత్యనారాయణ మరో ఆరుగురు కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నట్లు జిల్లా కార్యవర్గ సభ్యుడు శ్రీ బండి తెలిపారు. ఈ ఎన్నికలకు పరిశీలకులుగా జిల్లా దేశం అడ్‌హాక్ కమిటీ కన్వీనరు శ్రీ పుతుంచాక కృష్ణప్రసాద్, రాష్ట్ర మాజీ మంత్రి శ్రీ తుమ్మల నాగేశ్వరరావు, తెలుగు యువత జిల్లా కార్యవర్గ సభ్యుడు శ్రీ పైడి వెంకటేశ్వరరావు హాజరయ్యారని ఆయన తెలిపారు.

ట్రాక్టర్ ప్రమాదంలో డ్రైవర్ మృతి

కావలి, మార్చి 9: కావలి మండలంలో అన్నవరం సమీపంలో గురువారం రోడ్డు ప్రమాదంలో ట్రాక్టరు బోల్తాపడి డ్రైవరు పిహెచ్. వెంకారావు (22) అక్కడికక్కడే మృతి చెందాడు.

కేసు దినకాక పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

డా.విజయలక్ష్మిపై దౌర్జన్యం చేసినవారిని శిక్షించాలి

ఒంగోలు, మార్చి 9 (నవవార్త): ప్రకాశం జిల్లా పి.పి. పల్లి ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డా. విజయలక్ష్మిపై దౌర్జన్యం జరిపిన వారిని కఠినంగా శిక్షించాలని 'ఆంధ్రప్రదేశ్ సివిల్ అసిస్టెంట్ సర్జన్ల సంఘం' ప్రకాశం జిల్లా అధ్యక్షులు డా. నబ్బూరి రామమోహనరావు, కార్యదర్శి డా. సుభాష్ నేడొక ప్రకటనలో డిమాండ్ చేశారు.

మారుమూల ప్రాంతాలలో పనిచేసే మహిళా డాక్టర్‌పై, మరోమారు ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. అమ్మనబ్రోలులో మృతి చెందిన ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డా. బి.వి.ఎల్. నరసింహారావుకు వారు నివాళులర్పించారు. వారి మృతిపై సమగ్ర దర్యాప్తు జరిపించాలని వారు ప్రభుత్వాన్ని కోరారు.

వెంటనే శిక్షించాలి

ప్రకాశం జిల్లా పెదచెర్లోపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిణి శ్రీమతి బి. విజయలక్ష్మిని కొందరు రెడ్డి కులస్థులు అమానుషంగా కొట్టడాన్ని ప్రకాశం జిల్లా షెడ్యూల్డు కులముల ఉద్యోగుల సంక్షేమ సంఘం అధ్యక్షులు శ్రీ డి.పి.ఆర్. ప్రసాద్ ఒక ప్రకటనలో నిరశించారు.

డా. విజయలక్ష్మి విధి నిర్వహణలో ఉండగానే దాడి జరిపి, విచక్షణారహితంగా కొట్టడం క్షంతవ్యం కాదని, పెదచెర్లోపల్లి వాసులు కొందరు, గతంలో అదే ప్రాథమిక వైద్య కేంద్రంలో పనిచేసిన, డా. కె. బాలక్రిష్ణయ్య, డా. జనముఖర్జీ, పి. సుబ్బయ్య, వి. వెంకటసుబ్బమ్మ, అచ్చమ్మ అనువారలను కొట్టియున్న చరిత్ర ఉన్నదని, యిప్పటికీ కేసు నడుస్తున్నదని, గతంలో నేరం చేసిన వారిని శిక్షించకపోయినందువలననే, యిలాంటి దౌర్జన్యాలు మరలా పునరావృతమయ్యాయని శ్రీ ప్రసాద్ తెలిపారు. ఇలాంటి సంఘటనల్లో సాక్ష్యం చెప్పడానికి వచ్చిన ఉద్యోగస్తులను, స్థానికులు బెదిరిస్తుండడంతో, దాడి జరిపినప్పుడు సాక్ష్యాధారాలు కూడా ఉండడం లేదని, సంబంధిత అధికారులు తక్షణ చర్యలు చేపట్టి, దౌర్జన్యకారులను శిక్షించాలని శ్రీ ప్రసాద్ డిమాండ్ చేశారు.

మార్చి 10న ఉచితనేత్ర శిబిరం

కావలి, మార్చి 9: (నవవార్త) : కావలి పట్టణ రోటరీక్లబ్, రోటరాక్ట్ ఆధ్వర్యంలో స్థానిక రైల్వే రోడ్డులోని కలికి మల్లారెడ్డి సత్రములో ఆదివారం ఉచితనేత్ర చికిత్సాశిబిరం నిర్వహించుచున్నారు. ఈ శిబిరంలో డాక్టర్ టి. కృష్ణారెడ్డి, డాక్టర్ పైదారావు, డాక్టర్ యన్.సి. నరసింహాలు పాల్గొందురు. చుట్టుప్రక్కల గ్రామాలలో ఉన్న ప్రజలు ఈ అవకాశంను సద్వినియోగం చేసుకోవాలని రోటరాక్ట్ అధ్యక్షుడు ఓరుగంటి రామకృష్ణ తెలిపారు.

ఈ శిబిరంలో కంటి శుక్లములు ఆపరేషన్లు ఉచితంగా చేస్తారని, వారికి ఉచితంగా రెండుపూటల భోజన సదుపాయములు అందించి ఉచితంగా కంటి అద్దములు ఇస్తారని రోటరీక్లబ్ కార్యదర్శి శ్రీ ఓ.పి. సుబ్బరాయుడు తెలిపారు.

పేదలపై పెత్తందార్లదాడులు

ఒంగోలు, మార్చి 9 (నవవార్త) : దేశంలోని హరిజన, గిరిజన, వెనుకబడిన తరగతుల ప్రజలపై అగ్రకులాల భూస్వాములు, పెత్తందార్ల దాడులు, అత్యాచారాలు నానాటికీ పెరిగిపోతున్నాయని ప్రకాశంజిల్లా 'ప్రగతిశీల మహిళాసంఘం (స్త్రీ విముక్తి) కమిటీ గురువారనాడొక తీర్మానంలో పేర్కొన్నారు. తిమ్మనముద్రంలో హరిజన, పేద ప్రజలపై జరిగిన దాడిని ప్రజాస్వామిక వాదులు నిరసించాలని, ఇంకొల్లులో జరుగ తలపెట్టిన బహిరంగసభకు అనుమతి నిరాకరించడం గమనిస్తే, భూస్వాముల కుట్రలవేమక, పోలీస్‌ప్రోత్సాహం ఉన్నదని విశదమవుతుందని వారు తెల్పారు.

ఒంగోలులోని పి.జి.కేంద్రంలో డొనేషన్స్ వసూళ్ళు చేయడం నిలిపివేయాలని, ఈ ఆందోళనకు తమ మద్దతు ఉంటుందని వారు తెలిపారు. రంగారెడ్డి జిల్లా పి.ఓ. డబ్లు. కన్వీనర్ శ్యామలమ్మ 'టాడా'కేసు పెట్టడం పట్ల కమిటీ నిరసించినట్లు కార్యదర్శి యస్. లలితకుమారి తెల్పారు.

గల్ఫ్‌లో శాశ్వతయుద్ధ విరమణ షరతులు పేరిట ఇరాక్, కువైట్‌లో అమెరికాసైన్యం ఇంకా తిష్టవేసి ఉండడం, చమురుబావుల ఆధిపత్యంపై అమెరికావైఖరిని నిరసిస్తున్నట్లు లలితకుమారి తమ ప్రకటనలో పేర్కొన్నారు.

అధికారుల పైరవీలకోసం బాలికల హాస్టళ్లను వేశ్యాగృహాలుగా మార్చుకుంటు ఉన్నారని, హాస్టళ్ల పరిస్థితి మెరుగువర చాలని ఆమె డిమాండ్ చేశారు.

విద్యార్థుల 'రాస్తారోకో'

అపరిష్కృతంగా ఉన్న ఐ.టి.ఐ. విద్యార్థుల సమస్యల సాధనకోసం, ఎస్.ఎఫ్.ఐ. రాష్ట్రకమిటీ పిలుపుమేరకు ఒంగోలు ఐ.టి.ఐ. కళాశాలవద్ద, ఎస్.ఎఫ్.ఐ. ఆధ్వర్యంలో ఒకటిన్నరగంట పాటు 'రాస్తారోకో' నిర్వహించినట్లు ఒంగోలు పట్టణ ఎస్.ఎఫ్.ఐ. అధ్యక్ష, కార్యదర్శులు శ్రీ ఎం. శ్రీనివాసరావు, కె. ఆంజనేయులు ఒక ప్రకటనలో తెలిపారు. తరగతులుఉ బహిష్కరించిన అవంతరం, 300 మందితో 'రాస్తారోకో' నిర్వహించారు.

'క్యాతిపర్సు'పంపిణీ

గతంలో నిర్వహించిన మెడికల్ క్యాంప్‌నందు వికలాంగులుగా గుర్తించి, కొలతలు తీసుకున్న, అంగవైకల్యముగల వికలాంగులకు, ఒంగోలు లయన్స్‌క్లబ్ వారి సౌజన్యంతో ఉచితంగా క్యాతిపర్స్ మార్చి 12వ తేదీ పంపిణీ చేయబడునని, కాతిపర్సు కొరకు వచ్చే వికలాంగులకు లయన్స్‌క్లబ్ వారు ఉచితంగా భోజన సౌకర్యం ఏర్పాటు చేస్తున్నట్లు, తాళీదులందిన వికలాంగులు మాత్రమే క్యాంపునకు రావలయునని, వికలాంగుల సహకారసంస్థ మేనేజర్ ఒక ప్రకటనలో తెల్పారు.

వికలాంగుల ఆటలపోటీలు

32వ ప్రపంచ వికలాంగుల దినోత్సవం సందర్భంగా, ప్రకాశంజిల్లాలోని వికలాంగులకు మార్చి 15వ తేదీ ఉదయం 8 గంటలకు ఒంగోలు మున్సిపల్ ఉన్నత పాఠశాల ఆవరణలో జిల్లాస్థాయి వివిధ ఆటలు, క్రీడలు నిర్వహించబడునని 'వికలాంగుల సంక్షేమశాఖ' సహాయ సంచాలకులు శ్రీ రమేష్‌చంద్ర తెలిపారు.

ఆటలపోటీలలో పాల్గొనువారు, పేరు, ఊరు, మండలం, వయస్సు, విద్యార్హతలు, అంగవైకల్యం తెలుపు ధృవపత్రములతో సహా, రెండు పాస్‌పోర్ట్ సైజ్ ఫొటోలు మార్చి 13వ తేదీలోపు, ఒంగోలు ప్రగతిభవన్‌లోని వికలాంగుల సహాయ సంచాలకులు కార్యాలయానికి చేర్చాలని తెలిపారు. జిల్లాస్థాయిలో ప్రథమ బహుమతి పొందిన వారిని రాష్ట్ర పోటీలకు పంపబడునని రమేష్‌చంద్ర అన్నారు.

PUBLIC NOTICE

With reference to the Public Notice published in the "Deccan Chronicle" issue dated 3-3-1991 of Hyderabad Edition and 5-3-1991 of Vijayawada Edition, general public and all concerned are hereby informed that Sri V. Chakrapani is not at all the Chairman of M/s. Nageswara Rao Estates Ltd. Proprietors of Andhra Patrika, Vijayawada and Hyderabad.

The II Additional Subordinate Judge, Vijayawada in I.A. No. 3537 of 1990 in O.S.No.365 of 1990 restrained Mr. V. Chakrapani and others by an interim injunction from interfering with the publications made by the 4th respondent/defendant, namely M/s. Nageswara Rao Estates Ltd., represented by its Secretary and Finance Manager, P.V. Lakshmana Rao pending disposal of the petition. The said petition is still pending.

In another I.A.No.3744 of 1990 in O.S.No.365 of 1990, the learned II Additional Subordinate Judge, Vijayawada ordered as follows:

"When there is an injunction order against Sri V. Chakrapani, V. Sarada and V. Mallikharjuna Rao from interfering with publications of the 4th defendant, it is quite natural, the 4th defendant and its Financial Manager, has to spend a lot of funds from the funds of the 4th defendant. Therefore, when that is the contingency, if the Finance Manager of the 4th defendant is not allowed to operate the account with Bank of Baroda, Virtually the publication of the paper would have to be withheld and the workers of the 4th defendant have to go without their salaries.

Therefore, in view of the circumstanced stated by the petitioner (namely M/s. Nageswara Rao Estates Ltd., represented by P.V. Lakshmana Rao and M. Thyagaraj), I feel that is a fit case where notice to respondents 3 to 5 herein (i.e. V. Chakrapani, V. sarada and V. Mallikharjuna Rao) has to be dispensed with under Order 39, Rule 3 C.P.C. or otherwise, the very purpose of the filing of petition would be defeated and institution would suffer irreparable damage by stopping of publication.

Therefore, I direct respondents 3 to 5 (Viz. V. Chakrapani, V. Sarada, V. Mallikharjuna Rao) herein shall be restrained from interfering with the rights of operation with the Bank account by the Secretary and Finance Manager of the 4th defendant, (P.V. Lakshmana Rao) in the name of the 4th defendant, i.e. M/s. Nageswara Rao Estates Ltd., pending further orders, pending this petition. Accordingly issue interim injunction against the respondents 3 to 5 (i.e., V. Chakrapani, V. sarada and V. Mallikharjuna Rao) subject to compliance of Order 39, Rule 3 (A) of C.P.C."

This petition is also pending. Suppressing these facts Mr. V. Chakrapani has made a publication in Deccan Chronicle which is tantamount of violation of injunction.

The public are hereby notified that Mr. V. Chakrapani cannot interfere with the functions of M/s. Nageswara Rao Estates Ltd., represented by P.V..Lakshmana Rao, Finance Manager and Correspondent. V. Chakrapani has no right to style himself as chairman or issue any publication as his very status is questioned in O.S.No

డైలీ సీరియల్ 8

(గత సంచిక తరువాయి)

"చెబుతాం దా ఇలా" అంటూ కారు దగ్గరికి తోసుకువచ్చాడు రంగా అతన్ని. ప్రక్కనే నిలబడ్డాడు మస్తాన్.

"కామాక్షి ఇల్లు పడగొట్టింది నువ్వేకదూ" కర్కశంగా అడిగాడు రంగా.

ఆ ప్రశ్నతో అర్థమైపోయింది సత్యానికి వాళ్లు ఎవరో. వాళ్లు అచ్చితంగా అశోక్ మనుషులై వుంటారు. తెలీక అవసరంగా కొరివితో తలగోక్కున్నాను అనుకున్నాడు సత్యం. అతని కాళ్లు ఒణుకుతున్నాయి.

"చెప్పబే. నువ్వేకదూ" అడిగాడు రంగా సత్యం ముఖం నిముురుతూ.

"అది కాదండీ. అదీ ఆఫీసులో... నేనేం చెయ్యనండి. చిన్నవాడిని... అధికారులు...." వీళ్లు నములుతూ తడబడుతూ చెప్పాడు.

"వాళ్లకే చెప్పకుండువుగాని కారెక్కు"

"ఎక్కడికండీ" వీరుకారిపోతూ అన్నాడు.

"ఎక్కుముందు" అతన్ని నిముురుగా కారుమీదికి తోశాడు మస్తాన్. అతన్ని బెదిరించాలన్న ఉద్దేశంతో కత్తితీశాడు.

గుండె ఝల్లుమంది సత్యానికి. శరీరం చల్లబడిపోతున్నట్లు అనిపించింది. తాను ఆకారు ఎక్కితే తిరిగి ఆ కారు దిగేది తన శవమే అనుకున్నాడు. చావు భయం పట్టుకుంది.

అంతే ఏమైతే అదికానీ అనుకుంటూ నిముురుగా మస్తాన్ని పక్కకు తోసేసి ఒక్కసారిగా పరుగులంకించుకున్నాడు. స్కూటర్నికూడా అలాగే రోడ్డుమీద వదిలేసి పరుగెత్తసాగాడు.

కొన్ని క్షణాల తరువాత తేరుకున్నారు ఆ ఇద్దరు. మరుక్షణం సత్యం వెంట పడ్డారు.

ప్రాణభయంతో రోడ్డుకు అడ్డంపడి పరుగెత్తసాగాడు సత్యం. అతన్ని అనుసరిస్తున్నారు ఆ ఇద్దరు.

అలాగే కొంతదూరం పరుగెత్తారు.

"బెదిరిపోయాడులేరా... వదిలేద్దాం" అన్నాడు రంగా ఆగిపోతూ.

అంతలో ఉలిక్కిపడ్డారు ఇద్దరూ. సత్యం వేగంగా ఎదురుగా వున్న పోలీస్-స్టేషన్‌లోకి పరుగెత్తాడు. ముఖాముఖాలు చూసుకున్నారు ఇద్దరూ.

"సార్ సార్ నన్ను కాపాడండి" వగరుస్తూ భయంగా అన్నాడు సత్యం ఎదురుగా వున్న ఇన్‌స్పెక్టర్‌తో.

అతను ప్రవేశించే సమయానికి ఎదురుగా కూర్చునివున్న వ్యక్తితో మాట్లాడుతున్నాడు ఇన్‌స్పెక్టర్ పరంధామ్. మెనకనుంచి ఎవరో తరుముతున్నట్లు నిముురుగా లోపలికి వచ్చిన సత్యంవంక చూసి మాటలు ఆపేశాడు.

"కూర్చోండి" చెప్పాడు పరంధామ్.

"నన్ను నన్ను కాపాడాలి సార్" గాభరాగా అన్నాడు సత్యం.

"మీకేం భయంలేదు. మీరు పోలీస్-స్టేషన్‌లో వున్నారు. ముందు కూర్చోండి"

కూర్చున్నాడు సత్యం. కాస్త తగ్గింది అతని ఆయాసం.

"చెప్పండి" అడిగాడు ఇన్‌స్పెక్టర్ పరంధామ్.

"నన్ను కొందరు చంపాలని ప్రయత్నిస్తున్నారు సార్"

"ఐసీ ఎవరు వాళ్లు"

"అటో అశోక్ మనుషులు."

ఉలిక్కిపడ్డాడు ఇన్‌స్పెక్టర్ ఆ సమాధానానికి. పరిశీలనగా చూశాడు. అతను సత్యం వంక. గాభరా తగ్గిన సత్యం ఆ ఇన్‌స్పెక్టర్ని గుర్తుపట్టాడు. అస్థిపంజరాన్ని హోండోవరు చేసుకున్నది అతనే.

"మీరేం చెబుతున్నారో మీకు తెలుస్తోందా" అడిగాడు సీరియస్‌గా ఇన్‌స్పెక్టర్.

"తెలుసు సార్ ఆటో అశోక్ నన్ను చంపాలని చూస్తున్నాడు"

"ఎందుకు"

నెమ్మదిగా అన్ని విషయాలు చెప్పాడు సత్యం. అస్థిపంజరం విషయం కూడ గుర్తి చేశాడు అతనికి.

"దానికి అశోక్‌కు ఏమిటి సంబంధం" కఠినంగా అడిగాడు ఇన్‌స్పెక్టర్.

"అది నాకు తెలియదుసార్ కాని కామాక్షి ఇల్లు పడగొటనన్న కోపంతో" ఏదో చెప్పబోయాడు సత్యం.

"వాట్ నాన్సెన్స్ ఆమెకు అశోక్‌కు ఏమిటి సంబంధం"కోపంగా అడిగాడు ఇన్‌స్పెక్టర్.

"సార్ అది" తెల్లబోతు అన్నాడు సత్యం.

"అతని మాటలేవీ నమ్మకండి" అన్నాడు అంతవరకు మౌనంగా సత్యం ప్రక్కన కూర్చున్న వ్యక్తి.

అప్పుడు చూశాడు అతని వంక సత్యం.

అతను యాదగిరి అశోక్ కుడి భుజం.

* * * *

"అమ్మా"అంటూ హుషారుగా ఇంటిలోకి పరుగెత్తుకు వచ్చింది మంజూష.

మంచం మీద కూర్చుని చిరిగిపోయిన జాకెట్టుకు కుట్లువేసుకుంటోంది లీలావతి. కూతురి పిలుపుకు తలెత్తి మంజూషకేసి చూసింది. స్పష్టంగా కనిపిస్తోంది కూతురి ముఖంలో ఆనందం.

"అమ్మా" తల్లిని చుట్టుకుంటూ అంది మంజూష మళ్ళీ.

" ఏం మంజూ నాన్నగారి డబ్బు వచ్చిందా" ఆత్రుతగా అడిగింది మంజూష ముఖం వివర్ణమైంది ఆప్రశ్నకు

"లేదమ్మా" అంది బాధగా

"రాలేదా మరి"

"నాకు ఉద్యోగం దొరికిందమ్మా"

" ఉద్యోగం దొరికిందా" కూతురిని దగ్గరకు తీసుకుంటూ ఆప్యాయంగా అంది.

"అవునమ్మా"

"ఏం వుద్యోగం తల్లీ"

"ఏదైతే ఏమ్మా ఒకరిని మోసం చెయ్యకుండా మన బ్రతుకు మనం బ్రతగ్గలిగేది"

"అవునమ్మా అయినా అది ఏం వుద్యోగమో నేను తెలుసుకోకూడదా"

వెంటనే సమాధానం చెప్పలేదు. మంజూష. తల్లిని వదిలేసి ప్రక్కకు తిరిగింది.

"టైపిస్టు ఉద్యోగం" చెప్పలేక చెబుతున్నట్లు చెప్పింది.

"ఏ ఆఫీసులో మంజూ"

"అభినేతి ఆటో మోటివ్స్"

"అంటే"

"అది ఓ ప్రయివేటు కంపెనీ అమ్మా. కార్లు కొనటం అమ్మటం వాళ్ళు చేసే వ్యాపారం ఎంత పెద్ద కంపెనీ అనుకున్నావు"

చెప్పింది తలవంచుకుని.

"ప్రయివేటు కంపెనీయా"నిరాశగా అంది లీలావతి.

"అవునమ్మా గవర్నమెంటు ఉద్యోగాలు అంత తేలిగ్గా వస్తాయా. ఏదైతే ఏమ్మా. మంచి ఉద్యోగం దొరికేంత వరకు ఇది చేస్తాను"

"మంజూ" కూతురి దగ్గరగా వచ్చి తల నిముురుతూ అంది .

"ఈ వయసులోనే నువ్వింత భారం మోయాల్సి వస్తోంది."

"భారం ఏముందమ్మా నాకు నువ్వూ నీకు నేను కదా" తల్లి మొహంలోకి చూస్తూ చెప్పింది.

"ఆడుతు పాడుతు తిరగాల్సిన వయసమ్మ నీది. అవేమీ లేకపోగా నీ కష్టంతో నేను తినాల్సిన స్థితివచ్చింది ఆయనతో పాటు నేను పోయివుంటే"

"అమ్మా" ఠక్కున తల్లినోరు మూసింది మంజూష.

"అప్పుడునేను అనాథ అయ్యేదాన్నమ్మా" కన్నీటితో అంది బాధగా

లీలావతి కళ్ళ నుంచి కూడ జలజలా కన్నీళ్ళు రాలాయి. ఠక్కున చేర్చుకుంది కూతుర్ని.

"అలా ఎప్పుడూ మాట్లాడకమ్మా" దీనంగా అంది మంజూష.

"లేదు తల్లీ నిన్నో అయ్య చేతిలో పెట్టేంతవరకు నీ జీవితానికి ఓ దారి ఏర్పడేంతవరకు నేను ఉంటానమ్మా" నీవు నిముురుతూ అంది.

కళ్లు తుడుచుకుంది మంజూష. ఎదురుగా వున్న తండ్రి ఫొటోవంక చూడసాగింది.

"పద మంజూ భోంచేద్దువు"

మౌనంగా కదిలింది మంజూష. ఏదో బాధ ఆమె మనసును పిండేస్తోంది తల్లికి అబద్ధం చెప్పానే అని మదనపడసాగింది. కాని తప్పదు నిజం చెబితే ఆమె భరించలేదు.

చేసేది ఏ ఉద్యోగం అనేది ముఖ్యం కాదు. సంసారం గడుస్తుందా లేదా అన్నదే ముఖ్యం. బంధువులందరూ అనాథలుగా వదిలేశారు. తన అవసరాన్ని శర్మలాంటి వాడు అవకాశంగా తీసుకోవాలని చూస్తున్నారు. అలాంటప్పుడు తాను బ్రతకటానికి, తల్లిని బ్రతికించుకోవటానికి ఏంచేసినా తప్పులేదు. తెలిస్తే ఆమె బాధపడుతుంది. అందుకే దాచింది మంజూష.

బాధపెట్టే నిజంకన్నా ఆనందపెట్టే అబద్ధాన్నే కోరుతుంటాడు మనిషి.

"మీ నాన్నగారి డబ్బు ఏమైందమ్మా" అడిగింది అన్నం తింటున్న మంజూను.

"వస్తుందమ్మా" బరువుగా చెప్పింది.

"ఎప్పుడు"

"అది తెలీదమ్మా, కాని ఏదో ఒకరోజు వస్తుంది" నిరాశగా అంది.

"పోనీ ఆ ఆఫీసుకు నేను వెళ్లి అడిగేదా"

"వద్దమ్మా" వెంటనే అంది మంజూష.

"ఎవరు వెళ్లిన అంతేనమ్మా. ఇంకా ఏవో కాగితాలు రావాలట, అవి రాగానే ఇస్తామన్నారు. నేను వెళ్లి కనుక్కుంటాలే" గబగబా చెప్పింది.

"సరే భోంచెయ్యి. ఉద్యోగానికి ఎప్పటిమండి వెళ్లాలి"

"రేపటి నుంచే"

"జీతం" అనలేక అంది లీలావతి.

"వెయ్యి రూపాయలదాకా ఇస్తారమ్మా, మనిద్దరికీ గడిచిపోతుంది" తలవంచుకొని చెప్పింది.

"మంచిది తల్లి నీ ఇష్టం" బరువుగా అంది లీలావతి.

భోజనం పూర్తిచేసి మంచంమీద పడుకుంది మంజూష. కిటికీలోంచి బయట ఆకాశం కేసి చూడసాగింది. రేపటిముంచి తన జీవితంలో ఓ కొత్త అధ్యాయం ప్రారంభమౌతుంది. ఎంతో కొంత సంపాదించగలుగుతుంది తాను.

ఏదో భయం ప్రవేశించింది మంజూష మనస్సులో. ఏమౌతుందో ఎక్కడికి దారితీస్తుందో అనుకుంది. ఎవ్వరూ చెయ్యని ఓ పాపానం చెయ్యటానికి తాను పూనుకుంది. దాని పరిణామం ఎలావుంటుందో అన్న భయం.

ప్రతిదానికి ఏదో ఒక ప్రారంభం వుంటుంది. ఎవరో ఒకరు ధైర్యంగా ప్రారంభించాలి. ఏ పనైనా అన్ని మార్గాలు మూసుకుపోతున్నప్పుడు సాహసించి దూసుకుపోవాలి, ఏదో ఒకవైపు గమ్యం గురించి ఆలోచిస్తూ కూర్చునేవారికన్నా అది చేరటానికి కనీసం నడిచేవారు ఎంతో మేలు.

తనకు తానే ధైర్యం చెప్పుకుంది మంజూష. కొంతకాలం వరకు తాను చెయ్యబోయే పని తాలూకు వివరాలు ఎవ్వరికీ చెప్పకూడదు అనుకుంది.

ఆలోచనలతో అలాగే మగతగా నిద్రపట్టింది ఆమెకు.

ఇందాక వదిలేసిన ఇట్టల్ని తిరిగి కుట్టటంలో నిమగ్నమైన లీలావతి ఓరగా కూతురివంక చూసింది. ఎందుకో నిశ్శబ్దంగా నిట్టూర్పు వెలువడింది ఆమె నెదవుల మంచి.

* * * * *

యాదగిరి వంక చూశాడు సత్యం. అతను ఎవరో తెలియకపోయినా ఎందుకో భయం వేసింది సత్యానికి. మళ్లీ ఇన్‌స్పెక్టర్ పరంధామ్ వైపు తిరిగాడు.

[ఇంకా వుంది]

'ఉగాది పురస్కారం' నేడే

మద్రాసు, మార్చి 9 : వివిధ రంగాలలో నిష్ణాతులైన వ్యక్తులకు మద్రాసు తెలుగు అకాడమీ ప్రతి సంవత్సరం లాగే ఈ ఏడాది ఇచ్చే ఉగాది పురస్కారం తూర్పు గోదావరి జిల్లా చింతలూరు ఆయుర్వేద నిలయం వైద్యుడు శ్రీ ద్విభాష్యం వెంకట సూర్యనారాయణమూర్తికి లభించింది. వైద్య రంగంలో విశిష్ట సేవలందించినందుకు డాక్టర్ సూర్యనారాయణమూర్తికి కాశీనాథుని నాగేశ్వరరావు పంతులు స్మారక అవార్డు ప్రకటించారు.

మద్రాసు మ్యూజిక్ అకాడమీ హాలులో ఆదివారం నాడు సాయంత్రం జరుగనున్న ఓ కార్యక్రమంలో డాక్టర్ మూర్తికి ఈ అవార్డు ప్రదానం చేస్తారు.

తమిళనాడు గవర్నర్ ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేస్తారు. ప్రముఖ నటుడు శ్రీ అక్కినేని సభకు అధ్యక్షత వహిస్తారు.

ప్రత్యేక అవార్డులు

ఉగాది పురస్కార ప్రత్యేక అవార్డులు కోల్ ఇండియా లిమిటెడ్ వైర్మన్ డా. ఎమ్.పి. నారాయణన్‌కు పీవీనరసింహారావు విజయశాంతి, ప్రొఫెసర్ వి. శేషయ్య, న్యూఢిల్లీ దూరదర్శన్ డైరెక్టర్ జనరల్ శ్రీ శివ ఎన్. శర్మ సదరన్ రైల్వే ఎడిషనల్ జనరల్ మేనేజర్ శ్రీ ఎస్.వి. సుబ్రహ్మణ్యం, భారత ప్రభుత్వ 'లా' కార్యదర్శి శ్రీ పి.పి. రావు మద్రాసు ఆంధ్ర మహిళా సభ కార్యదర్శి శ్రీమతి ఆర్. రాజ్యలక్ష్మి, ఒ.ఎన్. జి.సి. డిప్యూటీ డైరెక్టర్ శ్రీమతి బాలవిశ్వనాథ్‌లకు లభించాయి.

శ్రీ ఘంటశాల బలరామయ్య అవార్డు ప్రముఖ దర్శకుడు శ్రీ ఎల్.వి. ప్రసాద్‌కు, శ్రీ త్యాగరాజ స్వామి అవార్డు ప్రముఖ దర్శకుడు శ్రీ విశ్వనాథ్‌కు, శ్రీ బి.ఎన్. రెడ్డి అవార్డు ప్రముఖ దర్శకుడు శ్రీ బాలచందర్‌కు, చిత్తూరు నాగయ్య అవార్డు శ్రీ చిరంజీవికి, శ్రీ ఘంటశాల వెంకటేశ్వరరావు అవార్డు స్టేజ్ ఆర్టిస్ట్ శ్రీ పి. జయచంద్రన్‌కు, శ్రీ రేలంగి అవార్డు తమిళ నటుడు శ్రీ వై.జి. మహేంద్రన్‌కు, శ్రీ పుల్లయ్య అవార్డు ప్రముఖ నిర్మాత శ్రీ డి. రామానాయుడుకు, శ్రీ కోదండపాణి అవార్డు సంగీత దర్శకుడు శ్రీ ఎమ్.ఎస్. విశ్వనాథన్‌కు, శ్రీ వెంకట స్వామినాయుడు అవార్డు భరత నాట్యకారిణి శ్రీమతి మధురాణి రమువతికు, శ్రీ కాశీ సుబ్బారావు అవార్డు జగపతి వల్లి యిత శ్రీమతి శివశంకరికి, శ్రీ ఎన్‌సి. సారథి అవార్డు శ్రీ టి.ఎన్. బాలకృష్ణకు లభించాయి.



ద్విభాష్యంకి కాశీనాథుని అవార్డు

ఆయుర్వేదోద్ధారక

చింతలూరు ఆయుర్వేద వైద్యం గురించి తెలియని వారు లేరంటే అతిశయోక్తి కాదు. శాస్త్రీయంగా ఆయుర్వేద ఔషధాలు ఉత్తమ ప్రమాణాలతో తయారు చేస్తూ అరవై సంవత్సరాలపైబడి ఆంధ్ర ప్రజల ఆదరాభిమానాలు పొందుతున్న ఉత్తమ సంస్థగా చింతలూరు వెంకటేశ్వర ఆయుర్వేద నిలయానికి ఎంతో పేరుంది. వైద్యరాజుగా పేరు గాంచిన శ్రీ ద్విభాష్యం వెంకటేశ్వర్లు ఈ సంస్థను స్థాపించగా దేశమంతటా ఆయుర్వేద ఔషధాలు అందించేందుకు శ్రీ ద్విభాష్యం సూర్యనారాయణమూర్తి ఆయుర్వేద వైద్య సంస్థలు, వ్యాపార శాఖలు విస్తరించనేశారు.

వెంకటేశ్వర ఆయుర్వేద నిలయానికి ప్రధాన చికిత్సకులు అయిన శ్రీ సూర్యనారాయణమూర్తి వైద్య విద్వాన్, ఆయుర్వేద అభిషక్‌లో పట్టభద్రులయ్యారు. కవిరాజాగానూ ఆయుర్వేదోద్ధారక బిరుదులు. ఆయనకు విశిష్ట వైద్య సేవలందించినందుకు లభించాయి.

కేవలం వైద్య సేవలందించటమే కాకుండా దేశవ్యాప్తంగా అనేక ఆయుర్వేద ఔషధ ప్రదర్శనలతో ఔషధాల విశిష్టత ప్రదర్శించి, పెక్కు చికిత్సా వ్యాసాలు వ్రాసి ప్రముఖుల ప్రశంసలు పొందారు.

వైద్య సేవలందించటంతో పాటు మూడు దశాబ్దాలపాటు చింతలూరు పంచాయితీ సర్పంచ్‌గా వుంటూ ప్రజా సేవలందిస్తున్న శ్రీ ద్విభాష్యం వెంకట సూర్యనారాయణమూర్తి ఆంధ్ర ఆయుర్వేద పరిషత్ ఉపాధ్యక్షులుగా, ఆంధ్ర ప్రదేశ్ ఆయుర్వేద ఫార్మసీల సంఘానికి అధ్యక్షులుగా శ్రీ సర్వారాయ నగర్స్ లిమిటెడ్ డైరెక్టర్‌గా, అలమూరు ప్రభుత్వ జూనియర్ కళాశాల అభివృద్ధి కమిటీ అధ్యక్షులుగా వున్నారు. వీరి సేవలకు గుర్తింపుగా రాజమండ్రి శ్రీ ధన్వంతరి ఆయుర్వేద ప్రచార సమితి ఆయుర్వేదోద్ధారక బిరుదుతో సత్కరించారు.

గురువారంనాడు న్యూఢిల్లీలో జరిగిన జనతాదళ్(ఎస్) పార్లమెంటరీ పార్టీ సమావేశంలో ఖుషీగా ఉన్న ప్రధానమంత్రి శ్రీ చంద్రశేఖర్, ఇతర నాయకులను ఈ చిత్రంలో చూడవచ్చు

52 మందిలో ఎయిడ్స్ వ్యాధి గుర్తింపు!

తిరుపతి, మార్చి 9 (నవవార్త) :స్థానిక శ్రీ వెంకటేశ్వర వైద్యకళాశాలకు చెందిన ఎయిడ్స్ కేంద్రం గత నాలుగేళ్లలో పదివేలమందికి వైద్యపరీక్షలు జరిపి అందులో 52 మందిలో ఎయిడ్స్ వైరస్‌ను కనుగొనటం జరిగిందని ప్రొఫెసరు గరుడాజ్‌కుమార్ ప్రాంతీయ పర్యటనకు సమర్పించిన ఒక నివేదికలో పేర్కొన్నారు. అయితే తిరుపతిలో ఎయిడ్స్ వ్యాధి పూర్తిగా సోకిన కేసు ఏదీ ఇంతవరకు గుర్తించలేదన్నారు.

ఈ కేంద్రం పరిశీలించిన ప్రతి వెయ్యి కేసులలో, ఇరవైఐదు శాతం వేశ్యలలోను, ఆరు మండి ఎనిమిది మంది పురుషులలోను, ఒకటి మండి 12 మంది స్త్రీలలోను, ఇద్దరు రక్తం దానం చేసేవారిలోను ఎయిడ్స్ వైరస్ కనబడినట్టు ఆయన చెప్పారు.

విచ్చలవిడిగా పెరుగుతున్న వైద్యేటు రక్తదాన కేంద్రాలను అరికట్టాలని డా. కోలా రాజ్యలక్ష్మి అన్నారు. ఎయిడ్స్ అభివృద్ధి చెందిన దేశాలలో వ్యాప్తి చెందిన జబ్బులని, అభివృద్ధి చెందిన దేశాలు దీనివిషయంలో భయపడాల్సిన పనేమీలేదన్నారు. అయితే పూర్తిస్థాయిలో ఎయిడ్స్ కనబడింది హైదరాబాద్‌లో మాత్రమేనని ఆమె అన్నారు. ఎయిడ్స్‌కు సంబంధించిన సీరోపాజిటివ్ కేసులు తిరుపతిలో ఎక్కువని ఆమె అన్నారు.

సీరోపాడిటవ్ కేసుల నిర్ధారణకు ఢిల్లీలోని ఐ.సి.ఎం.ఆర్.వారు నాణ్యత లేని కిట్స్ సంపారపటాన్ని ఆమె ఖండించారు. ఆధునికమైన కిట్స్ సంపాల్సిందిగా ఆమె ఐ.సి.ఎం.ఆర్.కు విజ్ఞప్తి చేశారు. దీనివల్ల ఒక్క ఎయిడ్స్ వైరస్ మాత్రమే కాకుండా ఇతరత్రా ఇరవై వైరస్‌లను కనుగొనేందుకు వీలవుతుందన్నారు.

చిత్తూరుజిల్లా ఎస్.పి. శ్రీ రమణమూర్తి మాట్లాడుతూ ఈ భయంకర వ్యాధి గురించి ప్రజలను విజ్ఞానవంతులను చేయాలన్నారు. వేశ్యల నుండి రక్త నమూనాలు సేకరించటంలో తాము సహకరించగలమన్నారు.

ఈ కార్యక్రమానికి ఎస్.వి. వైద్య కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ పి. కోటేశ్వరరావు అధ్యక్షతవహించారు. శ్రీ వై. రామకృష్ణయ్య వందనసమర్పణ చేశారు.

కాశ్మీర్ కల్లోలంలో 6గురు మృతి

శ్రీనగర్, మార్చి 9 : కాశ్మీర్ లోయలో శుక్రవారం నుండి జరిగిన సంఘటనల్లో ఒక సి.ఆర్.పి.ఎఫ్. జవాను, ఒక ఉగ్రవాదితో సహా ఆరుగురు మరణించారు. భద్రతా దళానికి చెందిన మరొక వ్యక్తి గాయపడ్డాడు. ఉత్తర కాశ్మీర్‌లోని బారాముల్లా వద్ద ఒక సి.ఆర్.పి.ఎఫ్. గస్తీ బృందంపై శుక్రవారం మిలిటెంట్లు దాడి చేశారు. భద్రతాదళాలు తిరిగి ఎదురుదాడి ప్రారంభించారు. ఈ కాల్పులలో సి.ఆర్.పి.ఎఫ్. జవాను, ఒక ఉగ్రవాది, ముగ్గురు పౌరులు చనిపోయారు. ఈ సంఘటన అనంతరం భద్రతా దళాలు ఆ ప్రాంతాన్ని మూసివేసి ఉగ్రవాదులు, వారికి ఆశ్రయమిచ్చిన వారి కోసం గాలించారు. ఈ వందర్భంగా ప్రశ్నించడానికి కొందరిని అదుపులోకి తీసుకున్నట్లు తెలిసింది. కుప్వారా జిల్లాలో గతరాత్రి పొద్దులోయిన తర్వాత ఇంట్లో ఉన్న ఒక నాలుగేళ్ల బాలుడు బుల్లెట్ దెబ్బ తగిలి చనిపోయాడు. బాలుడి మీద కాల్పులు జరిపింది ఎవరైనదీ తెలియలేదు. గాకడల్ వద్ద భద్రతా దళ పికెట్‌పై ఉగ్రవాదులు విచక్షణారహితంగా కాల్పులు జరిపిన అనంతరం ఒక చేతి బాంబు విసిరేశారు. నాటి పోరాటంలో ఉగ్రవాదులు సరిహద్దు భద్రతాదళ పికెట్‌పై రాకెట్లు వేల్చారు. ఒక రాకెట్ గురి తప్పి పక్కన ఉన్న టాక్సీని ఢీకొంది. ఎవరూ గాయపడలేదు. ఇదిలా వుండగా లోయలో వగలు కర్ఫ్యూ లేదని అధికారులు తెలిపారు.

ఉరుకులతో సాగుతున్న 16 ప్రాజెక్టులనిర్మాణాలు

రాజమండ్రి, మార్చి 9 (నవవార్త):రాష్ట్రంలో ప్రస్తుతం 437.29 కోట్ల రూపాయల వ్యయంతో మొత్తం 36 మధ్యతరహా నీటిపారుదల ప్రాజెక్టులు వివిధ దశల్లో అమలులో ఉన్నాయని రాష్ట్ర నీటిపారుదలశాఖకు చెందిన డాక్టర్ షేక్ షంషుద్దీన్ గురువారం ఉదయం శ్రీ వేంకటేశ్వర అనం కళాకేంద్రంలో తనను కలిసిన 'నవవార్త' ప్రతినిధికి తెలిపారు. వీటిలో 16 ప్రాజెక్టుల నిర్మాణం త్వరలో పూర్తి కానున్నదని, ఈ ప్రాజెక్టుల నిర్మాణం ఉరుకులతో పరుగులతో సాగుతోందని, అమలులో ఉన్న ప్రాజెక్టుల నిర్మాణాన్ని దశల వారీగా పూర్తి చేయాలన్న దృఢ సంకల్పంతో 1989-90 వార్షిక బడ్జెట్‌లో ఈ ప్రాజెక్టుల నిమిత్తం 30 కోట్ల రూపాయాలను కేటాయించారని, వీటి నిర్మాణం పూర్తయిన నక్కంలో దాదాపు పదహారు వేల హెక్టార్లకు సేద్యపు నీటి సౌకర్యం లభిస్తుందని చెప్పారు. కమువూర్ కెనాల్ స్కీమ్, పులివెందుల బ్రాంచి కెనాల్, రైవాడ, జంఘావతి, మదువలస, వొట్టిగాడ, చెయ్యూరు, ఎర్రకాల్వ రిజర్వాయర్, వరదరాజస్వామి, సాత్వాలా, వెంగళరాయసాగరం ప్రాజెక్టులు నిర్ణీత గడువులో ముగియడానికి తగినంతగా నిధులులేవని షంషుద్దీన్ వివరించారు.

రాష్ట్రంలో 104 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో నాలుగు మధ్యతరహా నీటిపారుదల ప్రాజెక్టులకు ప్రణాళికా సంఘం గత సంవత్సరం జనవరి నెలలో ఆమోద ముద్ర వేసిందని , వీటిలో వొట్టిగాడ ప్రాజెక్టుకు 28.70 లక్షల రూపాయలు, మద్దువలస ప్రాజెక్టుకు 3889 లక్షల రూపాయలు, వెంగళరాయసాగరం ప్రాజెక్టుకు 2380.15 లక్షల రూపాయలు అంచనా వ్యయం అవుతుందని చెప్పారు.

ప్రాధాన్యత ప్రాతిపదికపై వీటిని బడ్జెట్‌లో కేటాయింపులను పెంచుతూ ఈ ప్రాజెక్టుల నిర్మాణాన్ని సత్వరమే పూర్తి చేయాలని ప్రణాళికా సంఘం రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరిందని, పట్టిసీమ జల పింపిణీ వ్యవస్థ కోసం అధ్యయనం చేసే సమయంలో - విలువైన జల వనరులను గరిష్ట స్థాయిలో వినియోగపరిచే పద్ధతులను అంటే పంట మార్పిడి వంటి పద్ధతులకు రాష్ట్ర ప్రభుత్వం ప్రాధాన్యత ఇవ్వాలని ప్రణాళికా సంఘం అభిప్రాయపడిందని చెప్పారు.

ట్రాన్స్‌ఫార్మర్ కాలిపోయింది

గిద్దలూరు,మార్చి 9: (నవవార్త): తమ గ్రామంలో గల విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ కాలిపోయి వెలరోజుల అవుతున్నా దాని విషయం గురించి సంబంధిత అధికార్లు పట్టించుకోవక పోవటంతో గ్రామ ప్రజలు త్రాగునీటికి వలు ఇబ్బందులు పడుతున్నారని ముండ్లపాడు సర్పంచ్ శ్రీ కలువ చిన్న వెంకట సుబ్బయ్య ఆవేదన వ్యక్తం చేశారు.

ముండ్లపాడు గ్రామంలో ఒకే ఒక విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ ఉందని దీని క్రింద వున్న విద్యుత్ వ్యవసాయ మోటార్ల క్రింద వందల ఎకరాల పేరు శనగ మిర్చి టమోటా వెంటలు వేశారని, అదే ట్రాన్స్‌ఫార్మర్ క్రింద మంచినీటి పథకం, వివాహ గృహాలకు, వీధి లైట్లు వనిచేస్తున్నాయని అలాంటి అవసరమైన ట్రాన్స్‌ఫార్మర్ కాలిపోయి వెలరోజుల అయినా దాని స్థానే కొత్త ట్రాన్స్‌ఫార్మర్ బిగించటం గాని దానిని మరమ్మత్తులు చేయటం గాని చేయలేదని అంటూ వెంటనే విద్యుత్ సౌకర్యం కల్పించాలని శ్రీ వెంకట సుబ్బయ్య విజ్ఞప్తి చేశారు.

పంచాయితీలోని బురుజుపల్లి కాలనీలో విద్యుత్ సౌకర్యం మెరుగు పరచాలని, ఇదే పంచాయితీలోని దూర్, చింతలమగాలి తాండలో అదనపు స్థంభాలువేసి అడవి జంతువుల నుండి మాగాలి తాండాలను కాపాడాలని శ్రీ వెంకట సుబ్బయ్య కోరారు.

సూత్రాలు పాటించాలి

ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు గిద్దలూరు అగ్నిమాపక కేంద్రం పరిధిలోని రాచర్ల కొమరోలు, గిద్దలూరు మండలాలలోని ప్రభుత్వ కార్యాలయాలలో, కాఫీ హోటల్స్‌లలో జాతీయ బ్యాంకులలో వ్యాపార సంస్థలలో అగ్నిమాపక నిరోధక మాత్రాలు పాటించాలని గిద్దలూరు అగ్నిమాపక కేంద్రాధికారి శ్రీ ఆర్. రాఘవయ్య విజ్ఞప్తి చేశారు.

ప్రభుత్వ ఉత్తర్వులు నిరాకరించిన వారిపై తీవ్రమైన చర్యలు గైకొంటున్నారని శ్రీ రాఘవయ్య కోరారు.

జెనీవా, మార్చి 9 : ఫిబ్రవరిలో కొత్తగా 11 వేల ఎయిడ్స్ కేసులు ప్రపంచ ఆరోగ్య సంస్థ దృష్టికి వచ్చాయి. వీటిలో 6497 అమెరికాలో నమోదు అయ్యాయి. 1981 నుంచి మొత్తం 1,61,280 ఎయిడ్స్ కేసులు అమెరికాలో నమోదు అయ్యాయి.

ఒడుదేయని యొనరించిన నరవర యుద్రియము తన మనంబున కగు దా
నొరులకు నవి సేయకునికి పరాయణము పరమ ధర్మపథములకెల్లన్

ఆంధ్రపత్రిక

శివలెంక శంభుప్రసాద్
సంపాదకులు : 1938-1972

నహీదా బంధ విమోచన!

జమ్ము-కాశ్మీర్ విద్యార్థి విమోచన ఫ్రంట్ (జె.కె.ఎస్.ఎల్.ఎఫ్.) టెర్రరిస్టుల నాగబంధం నుండి నహీదా విరపాయంగా విడుదల కావడంతో మరో రుబాయియా ఉదంతం సుఖాంతమయింది. దేశమంతా హాయిగా ఊపిరిపీల్చుకున్నది.

అమానుషకాండలో, పైశాచిక క్రీడలో ఘనాపాటీలైన జె.కె.ఎల్.ఎఫ్. టెర్రరిస్టులు అమాయకులు, పరాధీన జీవనులు అయిన ఆడకూతుళ్లను చెరబట్టే నైచ్యానికి ఒడిగట్టడం కాశ్మీర్‌లో కొనసాగుతున్న రావణకాండనే రుజువుచేస్తున్నది. టెర్రరిస్టు పశుమూకలకు నీతి, న్యాయం, విలువలు, మర్యాదలు బొత్తిగా లేవని మరొకసారి రూఢి అయిపోయింది.

గతంలో కేంద్రంలోని అప్పటి జనతాదళ్ ప్రభుత్వ హోంమంత్రి ముఫ్తీ మొహమ్మద్ సయీద్ కుమార్తె డాక్టర్ రుబాయియా సయీద్‌ను టెర్రరిస్టులు అపహరించుకుపోయినప్పుడు దేశమంతా ఆందోళితమై అట్టుడికినట్టు ఉడికిపోయింది. ప్రభుత్వ యంత్రాంగమంతా కదిలి, చివరికి టెర్రరిస్టులు కోరిన మేరకు నిర్బంధంలోని వారి సహచరులను విడుదలచేస్తేగాని, వారి రాక్షస బంధం నుంచి రుబాయియా బయటపడలేదు. అందుకు అప్పటి జనతాదళ్ ప్రభుత్వమూ, హోమ్‌శాఖ తీవ్రమైన విమర్శకు గురికావలసి వచ్చింది. హోమ్‌మంత్రి గారి తనయకాబట్టే ఆమె విడుదల కోసం ప్రభుత్వం టెర్రరిస్టులకు లొంగిపోయిందనే నింద వినవచ్చింది. ఇప్పుడు నేషనల్ కాన్ఫరెన్స్ ఎం.పీ. సయిఉద్దీన్ సోజ్ కుమార్తె నహీదా ఇంతియాజ్ విడుదలకు కూడా ప్రభుత్వం అదే మాదిరిగా టెర్రరిస్టుల డిమాండ్లను అంగీకరించక తప్పలేదు. కాకుంటే అప్పుడు జరిగినంత సంచలనాత్మక ప్రచారం, గగ్గోలు ఇప్పుడు జరగలేదు.

రుబాయియా ఉదంతం తర్వాత జె.కె.ఎల్.ఎఫ్. టెర్రరిస్టులు ఉన్నత పదవులలోని ముగ్గురు ప్రముఖులను కిడ్నాప్ చేసి హతమార్చారు. హెచ్.ఎమ్.టి. జనరల్ మేనేజర్ హెచ్.ఎల్. ఖేరా, కాశ్మీర్ విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ముషీరుల్‌హక్, ఆయన సెక్రటరీ అబ్దుల్ ఘనీలను అపహరించి దారుణంగా వధించారు. టెర్రరిస్టుల డిమాండ్లను సరకు జేయకుండా ప్రభుత్వం కఠిన వైఖరి అవలంబించినందువల్లనే వీరు ముగ్గురినీ టెర్రరిస్టులు బలితీసుకున్నారు. ఇప్పుడు నహీదా ఇంతియాజ్ విషయంలో కూడా అదే కాఠిన్యతను ప్రదర్శించి ఉంటే ఆమెను పొట్టనబెట్టుకోవడానికి టెర్రరిస్టులు వెనుకాడి ఉండేవారుకాదు. జాతికినష్టమైనా, వారి డిమాండ్లను అంగీకరించి ఒక అమాయక మహిళ చెరవిడిపించగలిగినందుకు ఆనందించవలసిందే. ఇటువంటి సందర్భాలలో ఇలా వ్యవహరించడం తప్ప మార్గాంతరం కనుపించడంలేదు. మన రాష్ట్రంలో నక్సలైట్ల కిడ్నాప్ క్రౌర్యానికి కూడా ఇంతకు మించిన తరుణోపాయం లేదని పదేపదే రుజువయింది.

టెర్రరిస్టులతో ముఖాముఖీ చర్చలకు ప్రధాని చంద్రశేఖర్ సంసిద్ధత వ్యక్తం చేశారు. వారివల్ల సుహృద్భావ సూచకంగా, జె.కె.ఎల్.ఎఫ్. బందీలను సాధారణ నేరస్థులుగా కాక, రాజకీయ ఖైదీలుగా పరిగణించాలని నిర్ణయించారు. అటువంటి నిర్ణయాలు పాముకు పాలుపోయడం వంటివేనని నహీదా అపహరణ ఉదంతం తాజాగా రుజువు చేసింది. అయితే నహీదా అపహరణ విషయంలో టెర్రరిస్టులలో విభేదాలు పొడసూపాయని, కొంతమంది టెర్రరిస్టులలో నైతిక స్పృహ కలిగి ఆమెను విడిచిపెట్టడమే మంచిదని సూచించారని వచ్చిన వార్తలు ఒకింత ఊరటను కలిగించాయి. ఆచరణలో టెర్రరిస్టుల రాక్షస వైఖరే నిరూపితమౌతున్నదిగాని వారి హృదయం ద్రవించిన దాఖలాలేవీ కానరావడంలేదు.

టెర్రరిస్టులతో చర్చలు జరిపి పరిష్కారం సాధించడమనేది ఎడారిలో ఎండమావి వంటిదే. వాస్తవంలో అది రుజువు కావడం బహుదుర్లభం.

దేశంలో ఎక్కడెక్కడ ఏ తెగకు చెందిన టెర్రరిస్టు మూకలైనా కత్తికి కరుణ ఉండదనే నానుడినే రుజువుచేస్తున్నారు. ప్రాణాలను నిర్దాక్షిణ్యంగా బలితీసుకుంటున్నారు. ఆస్తులను అతి రాక్షసంగా ధ్వంసం చేస్తున్నారు. చట్టానికి, నీతికి, న్యాయానికి కట్టుబడే ప్రసక్తే లేదు. అంతేకాదు, వారు చర్చలకు, సంప్రతింపులకు ముందుకు రావడం కూడా అరుదని రూఢి అవుతున్నది. అటువంటప్పుడు ఇక చేయగలిగిందేమీ లేదనే అభిప్రాయానికి రావడమూ తప్పే. ఒక వంక రాజకీయ పరిష్కారానికి ప్రయత్నాలు చేస్తూనే, అసలు టెర్రరిస్టులు తయారుకావడానికి దారితీసిన కారణాలను, వివిధ టెర్రరిజాల వెనుకఉన్న సాంఘిక, ఆర్థిక హేతువులను తెలుసుకొని వాటిని నిర్మూలించడానికి గట్టి ప్రయత్నం చిత్తశుద్ధితో చేయాలి. టెర్రరిస్టులకు కొన్ని వర్గాల ప్రజల ఆదరాభిమానాలు దండిగా ఉన్న మాట వాస్తవం. ఆయా ప్రజావర్గాల నుంచి వారిని దూరం చేయగలగడమొక్కటే ఇందుకు పరిష్కారం.

ఫెడరల్ విధానాలకు విఘాతం- 'అధికరణ 356'

భారత రాజ్యాంగము 'సమాఖ్య రాజ్యం' మాదిరిగా ఉన్న ఏక కేంద్రక భావనను ప్రస్ఫుటం చేస్తుంది. మన దేశానికి స్వాతంత్ర్యం నాటి పరిస్థితులనుబట్టి భారత రాజ్యాంగం కేంద్ర ప్రభుత్వాన్ని ఎక్కువ బలపడేటట్లుగా చేసింది కాబట్టి ఇది ఏక కేంద్ర ప్రభుత్వంగా గోచరిస్తుంది. మన రాజ్యాంగ నిర్మాతలు కూడ 'యూనియన్' అనే మాటను వాడినారే గాని 'సమాఖ్య' సమానార్థకమైన పదం వాడలేదు. భారత రాజ్యాంగంలో సమాఖ్య విధానమునకు అనుకూలంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల మధ్య అధికార విభజన జరిగింది. రాజ్యాంగ కర్తలు కేంద్రానికి - రాష్ట్రాలకు మధ్య ఉండవలసిన సంబంధాలను వివరించుతూ ఉభయుల మధ్య అధికారాలు విభజించి ఒకరికి కేటాయించబడిన అధికారాన్ని మరొకరు అతిక్రమించరాదని అప్పుడే దేశ సమైక్యత పదిలంగా పరిరక్షించబడుతుందని స్పష్టం చేశారు. ఎన్నికైన రాష్ట్ర ప్రభుత్వాలకు అయిదేండ్లకాలం అధికారంలో ఉండే హక్కు ఉంది. ఆ హక్కును హరించడమంటే మన రాజ్యాంగ ఆశయాలకు ప్రజాస్వామ్య సూత్రాలకు ఫెడరల్ వ్యవస్థకు తిలోదకాలు యివ్వడమే కాగలదు.

డబ్ల్యు హరిసన్‌మూర్ 'సమాఖ్య'ను ఇలా నిర్వచించియున్నారు. "ఒక రాజకీయ సమాజంలో ప్రభుత్వాధికారాలు రాజ్యాంగబద్ధంగా ఏర్పడిన రెండు వ్యవస్థలై ఒకటి కేంద్ర ప్రభుత్వము-యూనిట్ దేశానికి అక్కడి ప్రజలకు సంబంధించినది. రెండవది- అనేక ప్రాంతీయ ప్రభుత్వాలు వాటివాటి ప్రత్యేక ప్రాంతాలకు ప్రజలకు సంబంధించి వేటికవి స్వతంత్రంగా ఉండి తక్కిన వాటిని నాశనం చేయకుండా, వాటి అధికారాన్ని తగ్గించకుండా రాజ్యాంగ నిర్ణయం ప్రకారం మనసులు కొన్నవూడి 'సమాఖ్య ప్రభుత్వము'నేది ఒకటి ఏర్పడుతుంది. అంటే రెండు స్వతంత్ర ప్రభుత్వాలు ఒకే ప్రదేశంలో ఉండి దేనికి దానికి సంపూర్ణ స్వాతంత్ర్యము, ఆధిక్యము కలిగి ఉండవలెను.

మన దేశ రాజ్యాంగం 'సమాఖ్య రాజ్యాంగం' రూపు దాల్చినా, స్వాతంత్ర్యం వచ్చినలై అయిదేండ్లు కావస్తున్నా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల మధ్య తరచు ఘర్షణలు తలయెత్తుతునే ఉన్నాయి. ఈ కారణంగానే అనేక రాష్ట్రాలలో ప్రాంతీయతత్వం పెచ్చరిల్లటం ద్వారా దేశ సమగ్రతకు సమైక్యతకు విఘాతం కల్గుతుంది. కేంద్ర రాష్ట్రాల మధ్య తరచు వివాదాలకు కారణం ఒకటి ఆర్థిక వనరులు, రెండవది 356 అధికరణం ఇవే ప్రస్ఫుటంగా కన్పిస్తున్నాయి. రాజ్యాంగ యంత్రాంగం సజావుగా కొనసాగలేని విపత్కర పరిస్థితులలో రాష్ట్రాల పరిపాలన బాధ్యతను కేంద్రం చేపట్టేందుకు ఉద్దేశించిన విశేషాధికారం ఈ 356 అధికరణం ద్వారా కేంద్రానికి సంక్రమిస్తుంది. అధికరణం 356 రాష్ట్ర గవర్నర్ పంపిన నివేదిక ఆధారంగాగాని లేదా వేరే విధంగా కాని రాష్ట్ర ప్రభుత్వం రాజ్యాంగబద్ధంగా నడపబడలేని పరిస్థితి ఏర్పడిందని సంతృప్తికరమైన నివేదికను పొందినట్లయితే రాష్ట్రపతి ఒక ప్రకటన ద్వారా ఆ రాష్ట్ర పరిపాలన బాధ్యతను తన ఆధీనంలోకి తీసుకొనవచ్చని తెలుపుతుంది. దీనిద్వారా గవర్నర్ కేంద్ర ప్రతినిధిగా వ్యవహరించడంతో రాష్ట్రాలకు రాజ్యాంగం ద్వారా లభించిన శాసన నిర్మాణ స్వాతంత్ర్యం కూడా కుంటుపడుతుందన్నది యదార్థం. అంతేగాక రాష్ట్రంలో రాజకీయ యంత్రాంగం భగ్నమై సుస్థిరమైన ప్రభుత్వాన్ని ఏర్పరచే మెజారిటీ ఏ పార్టీకి శాసన సభలో లేదనిగాని లేదా మెజారిటీ పార్టీలో అంతర్గత కలహాలు సుస్థిర ప్రభుత్వాన్ని కొనసాగించడానికి అవసరమైన పరిస్థితులను సంతృప్తి పరచలేదని గాని రాష్ట్రపతి భావించినపుడు కూడా రాష్ట్రపాలనా వైఫల్యానికి సంబంధించిన ప్రకటనను జారీ చేయవచ్చును. 356వ అధికరణ వలన క్రింద మార్పులు జరుగుతాయి. రాష్ట్ర ప్రభుత్వ విధులు రాష్ట్రపతి అధీనమవుతాయి. రాష్ట్ర ప్రభుత్వ విధానాలన్నిటిని రాష్ట్ర గవర్నర్‌కు లేదా కార్యనిర్వాహక వర్గానికి అప్పగించవచ్చు. రాష్ట్ర శాసనసభ అధికారాలన్నింటిని పార్లమెంటు చలాయిస్తుంది.

కేంద్రానికి లభించిన అధికరణం 356ను కేంద్ర ప్రభుత్వం దుర్వినియోగ పరచటం వలన రాష్ట్రాలలో అస్థిరత్వం ఏర్పడుతుంది. ఏ ఫెడరల్ వ్యవస్థ పటిష్టత కొరకు- మన రాజ్యాంగంలో 356 ఆర్టికల్‌ను ప్రవేశపెట్టారో అదే ఆర్టికల్ వ్యవస్థను అభాసుపాలు చేయటానికి ప్రస్తుతం తోడ్పడుతున్నది. అందుకు తాజా తార్కాణంగా తమిళనాడులో డి.యం.కె. ప్రభుత్వాన్ని రాష్ట్రంలో క్షీణించిన శాంతిభద్రతల సమస్య పేరుతో రద్దు చేసి రాష్ట్రపతిపాలన విధించారు. కేంద్రంలోను రాష్ట్రంలోను విభిన్న పార్టీలు అధికారంలో ఉన్నప్పుడు రాష్ట్ర ప్రభుత్వాలను కుంటిసాకులు చెప్పివడగొట్టడానికి 356 ఆర్టికల్‌ను అడ్డుపెట్టుకోవడం పరిపాటి అయింది. కేంద్రం తరచుగా ఈ ఆర్టికల్ ద్వారా రాష్ట్రంలో తరచు జోక్యం చేసుకోవడం వలన రాష్ట్రాలలో సుస్థిర పాలనకు, కేంద్ర ప్రభుత్వాల మధ్య సత్సంబంధాల నిర్వహణకు అవకాశం లేకుండా పోతున్నది.

356వ నిబంధన ప్రకారం రాష్ట్రపతిపాలన మొట్టమొదటిసారిగా 1951 సంవత్సరంలో పంజాబ్‌లో విధించడం జరిగింది. అప్పటి నుంచి నేటి వరకు 89 పర్యాయాలు రాష్ట్రపతిపాలన విధించడం జరుగగా శ్రీ జవహర్‌లాల్ నెహ్రూ హయాంలో 8 సార్లు లాల్ బహదూర్ శాస్త్రి హయాంలో 2 సార్లు ఇందిరాగాంధీ పాలనలో 42 సార్లు, మొరార్జీదేశాయ్- 18 సార్లు, రాజీవ్ గాంధి హయాంలో 12 సార్లు వివిధ రాష్ట్రాలలో రాష్ట్రపతి పాలన విధించడం జరిగింది. వీటిలో 58 అసెంబ్లీలను రద్దు చేయడం 10 అసెంబ్లీలను సస్పెండ్ చేయడం, 6 అసెంబ్లీలను ముందు సస్పెండ్ చేసి ఆ తర్వాత రద్దు చేయడం జరిగింది. సర్కారియా కమీషన్ చెప్పిన ప్రకారం 86 రద్దులకు 26 మాత్రమే కారణాలు సమంజసంగా ఉన్నాయని తెలిపింది. ప్రజలు ఎన్నుకున్న ప్రభుత్వాల రద్దుకు గవర్నర్లు సిఫారసులు చేసినవి 64 పర్యాయాలు. మన దేశంలోని ప్రతి రాష్ట్రం ఎప్పుడో ఒక్కప్పుడు 356 అధికరణకు బలి అయినదే అని చెప్పవచ్చు. ఇన్నిసార్లు రాష్ట్రపతి పాలనను ప్రవేశపెట్టినా ప్రతి సందర్భములోను వివిధ కారణాలు కన్పించటంవలన దేశ ప్రజలను అయోమయంలోకి నెట్టింది. ఒక కారణానికి మరొక సందర్భానికి భిన్నభిన్న వైఖరులు ఉండటం మిక్కిలి శోచనీయం.

రాష్ట్ర ప్రభుత్వాలను రద్దు చేయటానికి కేంద్ర ప్రభుత్వానికి సాధనంగా ఉపయోగపడ్తున్న ఆర్టికల్ 356ను రద్దు చేయాలని, కేంద్రానికి ఏజెంటుగా వ్యవహరిస్తున్న గవర్నర్ పదవులను సైతం రద్దు పరచాలని లేదా రాష్ట్రాల స్వయం ప్రతిపత్తికి, ఫెడరల్ విధానాలకు భంగం కలగని విధంగా రాజ్యాంగం సవరించాలని నేషనల్ ఫ్రంట్ వైర్మన్ గత ఎనిమిదేళ్ల నుంచి కేంద్రంపై వత్తిడి చేస్తూనే ఉన్నారు. ప్రస్తుతం తమిళనాడులో అక్రమ నడ్డతుల ద్వారా రాష్ట్రపతి పాలన విధించటంతో ప్రతిపక్షపార్టీలకు 356 ఆర్టికల్ పై తిరిగి రాజ్యాంగ సవరణలు చేపట్టాలనే దృఢ సంకల్పం కల్గింది. రాష్ట్రపతి పాలన విధింపు దుర్వినియోగం కాకుండా రాజకీయంగా వాడుకోకుండా చూడవలసిన అవసరం ఎంతైనా ఉంది. అందుకు తగు విధంగా రాజ్యాంగ సవరణలు చేపట్టవలసి ఉంది. రాష్ట్రపతిపాలన విధించడమనేది సమాఖ్య ప్రజాస్వామ్యానికి గొడ్డలిపెట్టు. ఎంతో అరుదైన అత్యవసరమైన సందర్భంలో మాత్రమే ఈ అవకాశాన్ని వాడుకోవాలని రాజ్యాంగ నిర్మాతలు సూచించారు. అంతేగాని తమకు గిట్టని రాష్ట్ర ప్రభుత్వాలపై తమకు మద్దతు నిస్తున్న రాజకీయ పార్టీలను సంతృప్తి పరచటానికి 356 అధికరణాన్ని ఉపయోగించి స్వార్థ రాజకీయాలను నడపటం వలన రాష్ట్రాల స్వయం ప్రతిపత్తికి ఫెడరల్ విధానాలకు విఘాతం కల్గటమేగాక ప్రజాస్వామ్యానికే ముప్పు వాటిల్లే ప్రమాదమున్నది.

- మహేష్‌బాబు

ట్రిబ్యునల్ తీర్పునుఅమలుచేయాలి

1986లో ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్‌కమిషన్ నిర్వహించిన గ్రూపు-4 పరీక్షలకు సంబంధించి 1987 ఫిబ్రవరి 24వ నెల్లూరులోని కలక్టరు ఆఫీసులో ఇంటర్వ్యూలు నిర్వహించడం 26న అభ్యర్థుల సెక్షను లిస్టును నోటీసు బోర్డులో ప్రకటించడం వాటుకీయంగా జరిగింది.

అయితే సదరు ఇంటర్వ్యూలు నిర్వహించడంలో జిల్లా సెక్షను కమిటీ అవినీతికి పాల్పడినట్లు అనేక ఆధారాలు కనపడుతున్నాయి. సుమారు 582 మంది అభ్యర్థులకు మౌఖిక ఇంటర్వ్యూల పేరిట పిలిచి కేవలం వారి కుటుంబ వివరాలు అడిగి పంపించారే తప్ప వారి సబ్జక్టుకు సంబంధించి ఎటువంటి ప్రశ్నలు వేయటం జరుగలేదు. మొత్తం 582 మందికి 12 గంటలలో ఇంటర్వ్యూలు నిర్వహించడం చూస్తుంటే నిరుద్యోగులకు కక్షపిట్ల తుడవడానికి ఆ ఇంటర్వ్యూలను నిర్వహించినట్లు తెలుస్తుంది.

గ్రూపు-4కి ఇంటర్వ్యూలు నిర్వహించబడతాయని ఉద్యోగప్రకటనలో లేనప్పటికి అధికారులు మౌఖిక ఇంటర్వ్యూల పేరిట నిరుద్యోగులను మోసం చేసారనటంలో ఎటువంటి సందేహంలేదు.

సదరు ఇంటర్వ్యూలో మోసగించబడిన కొందరు అభ్యర్థులు ఆంధ్రప్రదేశ్ ట్రిబ్యునల్‌ని ఆశ్రయించగా అభ్యర్థులకు జరిగిన అన్యాయాన్ని ఖండిస్తూ సదరు అభ్యర్థులకు వెంటనే ఉద్యోగ నియామకాలు జరుపవలసినదిగా జస్టిస్ శ్రీ దేశాయ్‌గారు తన ఉత్తర్వు నెంబరు 1553 తేది 9-8-1989లో సంబంధిత అధికారులను ఆదేశించడం జరిగింది.

ట్రిబ్యునల్ తీర్పు వెలువడిన వెంటనే సంవత్సరం దాటినప్పటికి సంబంధిత అధికారులు మౌనం వహించడం తప్పా సదరు ఉత్తర్వులను అమలు చేయకపోవడం చూస్తుంటే "దేముడు వరమిచ్చిన పూజారి వరమివ్వడని....., న్యాయస్థానం పట్ల అధికారులు నిర్లిప్త వైఖరి అర్థమౌతున్నది.

1989 మే నెలలో రాష్ట్రంలో ఉపాధ్యాయ పరీక్షలు నిర్వహించి కొందరు అభ్యర్థులకు ఉద్యోగ నియామకాలు ఇవ్వడం జరిగింది. అయితే అర్హత పొందిన అభ్యర్థులు తమకు ఉద్యోగాలు ఇవ్వలేదని ట్రిబ్యునల్‌ను ఆశ్రయించగా కనీస మార్కులు పొందిన అభ్యర్థులందరికి ఉద్యోగ నియామకాలు జరపవలసినదని సంబంధిత అధికారులను రాష్ట్ర ట్రిబ్యునల్ తన తీర్పులో ఆదేశించింది. ఆ మేరకు నవంబరు 1990లో ఉపాధ్యాయ నియామకాలు జరుపడం జరిగింది.

ఉద్యోగ నియామకాలకు సంబంధించి ట్రిబ్యునల్ తీర్పులను అమలు జరుపక త్రోసిపుచ్చడం అధికారుల ద్వంద వైఖరిని బహిరంగ పరుస్తుంది. కనుక 1986 గ్రూపు-4 పరీక్షలో కృతార్థులై మౌఖిక పరీక్షకు హాజరైన అభ్యర్థులందరికి వెంటనే నియామక ఉత్తర్వులను ఇవ్వవలసిందిగా ప్రార్థిస్తున్నాం.

-ఎ. అరుణాచౌదరి
వైకుంఠపురం, కావలి

అనామత్తు బడ్జెట్‌లో అంతర్యం

ఎప్పుడు లేంది రైల్వేలకు కూడా అనామత్తు బడ్జెట్ ప్రవేశపెట్టి మరో చెడు సాంప్రదాయానికి శ్రీకారం చుట్టారు ప్రస్తుత ఉగిసలాట ప్రభుత్వం. చార్జీలేవి పెంచకుండా రు. 512 కోట్ల లోటుతో నాలుగు నెలలకు సరిపడు తాత్కాలిక బడ్జెట్ ప్రవేశపెట్టారు. దీన్ని నిరసిస్తూ ప్రతిపక్షాలు వాకౌట్ చేశాయి.తాత్కాలికంగా చార్జీలు పెరగలేదని జనం సంతోషించినా రాగల రోజుల్లో ప్రజలపై మరింత భారం పడుతుందనే వాస్తవం. సాధారణ బడ్జెట్‌ను కూడా వోట్ ఆన్ అకౌంట్‌తోనే సరిపుచ్చుతున్నారు. ఇది కొద్దిరోజులలో జరుగబోయే తమిళనాడు ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని చేసిన సర్దుబాటు అని ఎవరైనా ఊహించవచ్చు. ఆర్థిక పరిస్థితులు అడుగంటి ఉన్న ప్రస్తుత పరిస్థితులలో బడ్జెట్ ప్రవేశపెట్టడం కత్తిమీద సాము వంటిది. భారీగా నమ్మవద్దం వులు లేకుండా, లోటు ఎక్కువ పెరగకుండా బడ్జెట్ సమర్పించడం అసాధ్యం. నమ్మల భారం పెరిగినా బడ్జెట్ భారీగా లోటు వున్న తమ విజయావకాశాలు వున్నగిల్లుతాయనే కాంగ్రెస్ ముందుగానే చంద్రశేఖర్‌ని హెచ్చరించింది. నమ్మలు ఎక్కువ పెంచడాన్ని తాము ఏ విధంగానూ అంగీకరించమని కాంగ్రెస్ కటాక్షపీక్షణములు లేకుండా తమ ప్రభుత్వం మనలేదు గనుక ఈ అనామత్తు బడ్జెట్ ప్రవేశపెట్టడానికి తలవగ్గ తప్పలేదు.

పూరేటి కొలేశ్వరరావు
నర్సరావుపేట

పరీక్షల్లో ఉత్తీర్ణతే ప్రధానమా?

విద్యార్థుల విషయ పరిజ్ఞానానికి గాని, అవగాహనశక్తికిగాని ఎలాంటి ప్రాధాన్యతనీయక, కేవలం విద్యవేర్పుకోడంలోని పరమార్థం పరీక్షల్లో కృతార్థత సాధించడానికే అనే స్థితికి, నేటి విద్యావిధానం దిగజారిపోయింది.

పరీక్షలు ప్యాసవ్వడం వేరు. చదువులోని సారాన్ని గ్రహించి, ఒక విద్యార్థి తన దైనందిన కార్యక్రమాల్ని సమర్థవంతంగా మలచుకోగల ప్రజ్ఞాపాటవాలను సంపాదించుకోవడం వేరు. ఒక విద్యార్థి వేర్చుకొన్న విద్య, ఏ స్థాయికి చేరుకున్నదీ అంచనా వేయడానికి పరీక్షలనేవి ఒక ఉపకరణంగా మాత్రమే రూపొందించబడ్డామే తప్పా, దాన్ని బట్టి అతని శక్తి సామర్థ్యాలు పూర్తిగా అంచనా వేయడానికి వీలులేదు. ఒక వంటకాన్ని తిని, రుచి చెప్పడం అందరకూ సాధ్యమైనప్పటికీ, దాన్ని రుచికరంగా తయారు చేయగలగడం మాత్రం, తినే వారందరికీ సాధ్యం కాదు. అలాగే నేటి విద్యావ్యవస్థలో పరీక్షలలో ఉత్తీర్ణత కాగలగడం చాలామందికి సులభమే అయినప్పటికీ, గ్రహణ శక్తిని పెంపొందించుకోవడం ద్వారా, తన నిత్యజీవితంలో నేర్చుకొన్న విద్యను సద్వినియోగపర్చుకోడం మాత్రం, అందరకు వీలు పడదు.

ప్రస్తుత విద్యావిధానం-లోపభూయిష్ఠమైనదని చెప్పడానికి తార్కాణమేమంటే, నేటి విద్యార్థులలో 'పదో'లేక ఆ పైతరగతులు చదివిన వారిలో కూడ సొంత్‌గా ఒక వాక్యాన్ని రాయగలగడం కాని, లేదా చదివి అర్థం చేసుకోగలగడం కాని, ఎక్కడో తప్ప కనబడటంలేదు.

కాబట్టి, నిజజీవితంలో ఆచరణలో పెట్టడానికి తగిన సామర్థ్యాన్ని పొందలేని విద్య-వృథాకాదా? దీనిని బట్టి, ఒక విద్యార్థి నామర్థ్యానికి పరీక్షల్లో సాధించిన ఉత్తీర్ణతే గీటురాయి కానక్కర్లేదని స్పష్టం కావడంలేదా?

కాబట్టి నేటి విద్యావిధానంలో ప్రధానమైన లోపమేమంటే, పరీక్షలు ప్యాసవడమే సర్వస్వమని భావించుకోవడమే. అనగా, ఆయా తరగతులకు నిర్దేశించబడిన పాఠ్యపుస్తకాల్లో వ్రాయబడ్డ దానికే పరిమితమై, విద్యార్థులు తమ అధ్యయనాన్ని కొనసాగిస్తున్నారే తప్ప, మరి కొంచెం ముందుకు పోయి, తాము నేర్చుకున్న విద్యను, దైనిక సమస్యలను పరిష్కరించుకోడానికి, అన్వయించి వేసుకోడం లేదనేది నిర్వివాదాంశం.

విద్యార్థుల్లో చదువు యెడ, శ్రద్ధా సక్తులు సన్నగిల్లడానికి ప్రధానంగా రెండు కారణాలు కనబడుతున్నాయి. మొదటిది, తరగతి గదుల్లో ఉపాధ్యాయుడు వ్యక్తిగత శ్రద్ధ తీసుకోడానికి వీల్లేకుండా, లెక్కకు మించి విద్యార్థులు కలిగి వుండడం, రెండవది, విద్యార్థులు స్వయంగా పరిశీలించి తెలుసుకోడానికి తగినన్ని ఉపకరణాలు లేకపోవడం. ఈ రెండు సమస్యల్ని అధిగ మించాలంటే, పాఠశాలలకు హెచ్చు వనరులను ప్రభుత్వమో, ప్రజలో సమకూర్చవలసిన అగత్యం వుంది. తరగతి గదిలోని విద్యార్థులందరూ లబ్ధిపొందాలంటే, తప్పనిసరిగా విద్యార్థుల సంఖ్య పరిమితమై, ఉపాధ్యాయుని పర్యవేక్షణలో బడి అనువుగా వుండాలి. అలాంటపుడే, ఉపాధ్యాయుడు, ఆ విద్యార్థులతో మిళితమై, వారిలో విద్యాతృష్ణ కలిగించగలడు.

ఉపాధ్యాయుని చిత్తశుద్ధి మీదనే ఈ విషయం ఆధారపడి వున్నదనే మాట యదార్థమే. అయినప్పటికీ, యాజమాన్యాలు కూడా అనుకూల వాతావరణాన్ని కలిగించడం అత్యంతావశ్యకం.

కాబట్టి నేటి విద్యాలయాల్లో బోధనా కార్యక్రమాన్ని పటిష్టపరిచి , విద్యార్థులందరూ అధిక ప్రయోజనాన్ని పొందాలంటే ప్రభుత్వం విధిగా చిత్తశుద్ధిగల ఉపాధ్యాయుల్ని ఎంపిక చేయడంతోబాటు , ఉపాధ్యాయ, విద్యార్థుల నిష్పత్తి వ్యక్తిగత శ్రద్ధ తీసుకునేందుకు, అనువుగా వుండేటట్లు చేయడమేకాక, వీలైనన్ని పరికరాల్ని కూడా సమకూర్చడానికి తీవ్రమైన కృషి చేస్తేనే తప్ప, కేవలం విద్యాప్రమాణాలు పడిపోతున్నాయని వాపోడంవల్ల, సమస్య ఎన్నటికీ పరిష్కరింపబడదు. తగిన పదుపాయాలు కలుగజేయ కుండా, ప్రతి సంవత్సరం కొత్త పాఠశాలలు ప్రారంభించడానికే ప్రాధాన్యతనీయరాదు. పటిష్టమైన విద్యాబోధన జరగాలంటే, ఏధిగా పేర్పేరు స్థాయిల్లో నున్న అందరు విద్యార్థులకు ఉపాధ్యాయుడు అందుబాటులో వుండే పరిస్థితిని కలుగ జేయడం, ఎంతైనా అవసరం. అప్పుడే, ప్రభుత్వం విద్యకై కేటాయించే నిధులు, అధిక దిగుబడినిచ్చి, శీఘ్రమే నత్ఫలితాల నివ్వగలదు. విద్యాప్రమాణాలు మెరుగుపర్చడమంటే, రేపు నిజజీవితంలో ఒకరిపై ఆధార పడకుండా, తన కాళ్ళపై తాను నిలబడగలధీమా సంపాదించడమన్న మాట. ఆ స్థితి పొందలేనివాడు, నేర్చుకొన్న విద్య నిరర్థకం, నిష్ప్రయోజనం.

-ఆర్. శ్యామసుందరరావు

అంతరిక్షంలో జంతు ప్రదర్శనశాల

తొమ్మిదవ సోవియట్ జీవయుక్త ఉపగ్రహం 14 రోజుల అంతరిక్ష యానానికై ప్రయోగించబడింది. గతంలో జరిగిన యిట్టి ప్రయోగాలలో 6 కోతులు, 202 ఎలుకలు, తాబేళ్లు, చేపలు, పక్షిగుడ్లు, పురుగులు, మొక్కలు, విత్తనాలు అనేకం వుండినాయి. శూన్య గురుత్వాకర్షణ, అంతరిక్ష యానానంతరం పరిస్థితులయెడ యీ జీవుల ప్రతిస్పందనపై జరిపిన అధ్యయనాలు అనేక కీలకమైన నిర్ధారణకు దారి తీశాయి. వారసత్వ లక్షణాల సంక్రమణంతోబాటు, జీవకణాలకు సంబంధించిన వివిధ ప్రక్రియలకు శూన్యగురుత్వాకర్షణవల్ల ప్రత్యక్ష నష్టం వాటిల్లిందని యీ ప్రయోగాలవల్ల తేలింది. జంతు కణ సముదాయాలలో తిరుగులేని, వ్యాధి కారక మార్పులు ఘటిల్లవని ఋజువయింది. దీర్ఘకాల అంతరిక్ష యాత్రలకై మనుషులను పంపడంతో ఈ నిర్ధారణ ఎంతో ఉపయుక్తంగా ఉంటుంది.

పంపిన ఉపగ్రహంలో ఇందుకుముందు ప్రయోగించిన ఏ ఒక్క ఉపగ్రహంలోకన్నా ఎక్కువ జీవులు, పరిశోధనా పరికరాలున్నాయి. ఈ ప్రయోగంలో హంగరీ, జి.డి. ఆర్., పోలెండ్, కెనడా, సోవియట్ యూనియన్, అమెరికా, ఫ్రాన్సు, జెకొస్లావేకియా, యూరపు అంతరిక్ష పరిశోధనా సంస్థలు పాలుపంచుకున్నాయి. ఈ ఉపగ్రహంలో రెండున్నర నెల్ల వయస్సుగల రెండు కోతులున్నాయి. చలితవ్యాధి ప్రక్రియ, శూన్యగురుత్వాకర్షణ స్థితిలో పని చేయగల శక్తి, వగైరాలపై నాడీమండల అధ్యయన ప్రక్రియల ద్వారా పరిశోధన జరుపుతారు.

అంతరిక్షంలో పరిభ్రమిస్తున్నప్పుడు అనివార్యంగా తగ్గిపోయే ఎముకల బలాన్ని గురించి ఎలుకలపై ప్రయోగాలు జరుపుతారు. గురుత్వాకర్షణకు అలవాటుపడే క్రమంలో తొలి వారంలోను, మలి వారంలోను ఎలుకలలో వ్యక్తమయ్యే శరీర ధర్మ సంబంధమైన ప్రతిక్రియలను సమోదు చేస్తారు. న్యూరో ఎండోక్రిన్ రెగ్యులేటర్ వ్యవస్థపైన, స్వయంచలనం, గుండె-రక్తనాళ వ్యవస్థ, అన్నవాహికలపై అంతరిక్ష భ్రమణం కలిగించే ప్రభావాలను గురించి జీవశాస్త్రవేత్తలు, వైద్యులు అధ్యయనం చేస్తారు.

సౌర మండలంలో మానవ విహార అవకాశాలు నానాటి పెరుగుతున్న దృష్ట్యా కాస్మిక్ రేడియేషన్ నుండి అంతరిక్ష యాత్రీకులకు రక్షణ కల్పించే పద్ధతులను గురించి శాస్త్రవేత్తలు తీవ్రంగా అధ్యయనం చేస్తున్నారు. నక్షత్ర మండలం నుండి ఉద్భవించే భారయుత కణాలు జీవరాసులపై -ముఖ్యంగా మొక్కలు, పెరిగే కణాలపై - కలిగించే ప్రభావాన్ని, అందలి నిర్దిష్ట అంశాలను ఈ ఉప గ్రహ ప్రయోగం ప్రత్యేకించి అధ్యయనం చేస్తుంది.

జనఘోష

స్వాభిమానపు దీపశిఖ, త్యాగమయ తేజస్సు

శనగన నరసింహస్వామి

"పురాణ మిత్యేవ న సాధువర్య

నిజాంపట్నం హార్బరులో శీతలీకరణ ప్లాంట్

నెల్లూరు, మార్చి 9 (నవవార్త) : మత్స్యకారుల అభ్యున్నతికి నిధులు మంజూరుతోపాటు పథకాలు అమలు చేస్తున్నట్లు రాష్ట్ర మత్స్య పరిశ్రమల సంస్థ మేనేజింగ్ డైరక్టర్ శ్రీ ఎన్. చెల్లప్ప వెల్లడించారు. నిజాంపట్నం ఫిషింగ్ హార్బరులో కోల్డు స్టోరేజ్ ప్లాంట్ నిర్మాణం పనులను నెల రోజులలో ప్రారంభిస్తామని ఆయన తెలిపారు. మత్స్యకారుల చిరకాల వాంఛగా మిగిలిపోయిన ఈ ప్లాంట్ విషయాన్ని ఆయన ప్రత్యేకంగా ప్రస్తావించారు. నిజాంపట్నంలో మినీ బోట్ యార్డును ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశానికి మండలాధ్యక్షులు శ్రీ మోపిదేవి వెంకటరమణారావు అధ్యక్షత వహించారు. చేపలవేటకు వెళ్లిన జాలరులలో ఎవరైనా మరణిస్తే గతంలో ఎం.ఆర్.ఓ. ధృవీకరిస్తే గాని మృతుల కుటుంబాలకు నష్టపరిహారం చెల్లించేవారు కాదు. అయితే మత్స్యశాఖ ఇన్స్పెక్టర్ హోదాలో వున్నవారు ధృవీకరిస్తే ఆర్థిక సహాయం అందేలా జి.ఓ. రూపొందించామని శ్రీ చెల్లప్ప వెల్లడించారు. సముద్రంలో వేటకు వెళ్లి కనీసం శవంకూడా లభ్యం కాకుండా పోయేవారి కుటుంబ సభ్యుల పేరిట ప్రభుత్వం అందించే సాయాన్ని 7 సంవత్సరాలకు ఫిక్స్డ్ డిపాజిట్ చేస్తామన్నారు. అనంతరం సంబంధిత కుటుంబాలవారు తీసుకునే వీలుంటుందన్నారు.

నిజాంపట్నం, బాపట్ల, రేపల్లె తీర ప్రాంతాల మత్స్యకారులకు ఉపయోగపడేలా ఉన్నతాధికారిని నియమించామని తెలిపారు. తమ సిబ్బంది పాలనా వ్యవహారాలను కూడా ఆయన పర్యవేక్షిస్తారన్నారు. మత్స్య శాఖ నుండి హార్బర్ మరమ్మత్తులకు రు. 56 లక్షలు ఇచ్చామన్నారు. నిజాంపట్నంలోని మినీ బోట్ యార్డును గంగపుత్రులకు అంకితం చేస్తున్నట్లు సౌర్వధ్యానాల మధ్య శ్రీ చెల్లప్ప ప్రకటించారు. మత్స్యకారుల అభివృద్ధికి డి.ఆర్.డి.ఎ. ద్వారా రూ. 50 లక్షలు మంజూరు చేయిస్తున్నామన్నారు.

ఇవిగాక జిల్లాలోని మత్స్యకారుల సంక్షేమానికి మరో రు. 25 లక్షలు మంజూరు చేశామన్నారు. నిజాంపట్నంలో ఫిషరీస్ కార్పొరేషన్ ద్వారా మరపడవల వారికి నష్టపరిహారం చెల్లించేందుకు సత్వరమే చర్యలు తీసుకోనవలసిన అవసరమున్న దృష్ట్యా ఆంధ్రప్రదేశ్ గవర్నరు వారు చట్టంలోని 5- A విభాగపు నిబంధనలు ఈ విషయానికి వర్తించరాదని యిందుమూలముగా ఆదేశించుచున్నారు.

షెడ్యూలు

జిల్లా:నెల్లూరు మండలం:కోవూరు గ్రామము:కోవూరు

స. నెం.	విస్తీర్ణము హెక్టార్లు ఎకరాలు	భూమి పట్టాదారు/ వివరము అనుభవదారు	సాగు/ బీడు
982/2	0-06-0 0-15	మాగాణిపట్టాదారు బండారు కమలమ్మ అనుభదారు పూనూరు నర్సమ్మ భర్త మస్తాన్ రెడ్డి	సాగు
983/2	0-52-0 1-28	" పట్టాదారు కొండపి మాదవయ్య మొ. అనుభదారు ఇందూరుపల్లి శ్రీనివాసులు తండ్రి వెంకయ్య	"
984/1ఎ1	0-13-0 0-32	" పట్టాదారు దొడ్డంరెడ్డి పెదవెంకురెడ్డి	"
984/1బి1	0-24-5 0-60	" పట్టాదారు సైమ వెంకటరమణారెడ్డి	"
984/1సి2	0-06-0 0-15	" పట్టాదారు దొడ్డంరెడ్డి పెదవెంకురెడ్డి అనుభదారు నందిపాటి హజరత్తయ్య పూనురు శ్రీనివాసులరెడ్డి తండ్రి వెంకటరమణారెడ్డి నందిపాటి హజరత్తయ్య	"
984/1డి2	0-04-0 0-10	" పట్టాదారు దొడ్డంరెడ్డి పెదవెంకురెడ్డి	"
992/1ఎ2బి	0-00-5 0-01	" పట్టాదారు పాదేల శ్రీరాములురెడ్డిమొ. అనుభదారు నందిపాటి హజరత్తయ్య పుత్తేటి రమణారావు తండ్రి లక్ష్మయ్య	"
992/1డి2	0-10-0 0-25	" పట్టాదారు చిట్టెంశెట్టి వెంకయ్య అనుభదారు పుత్తేటి శ్యాంప్రసాద్ తండ్రి లక్ష్మయ్య	"
992/2-2	0-00-5 0-01	" పట్టాదారు చిట్టమూరు చంద్రశేఖరరెడ్డి మొ. అనుభదారు పోలిదాసు వెంకటేశ్వర్లు తండ్రి వెంకటసుబ్బయ్య	"
993/1బి2	0-00-5 0-01	" పట్టాదారు చిట్టెంశెట్టి వెంకయ్య అనుభదారు పుత్తేటి శ్యాంప్రసాద్ తండ్రి లక్ష్మయ్య	"
993/1ఎ2	0-02-0 0-05	" పట్టాదారు దూడల రాధయ్య మొ. అనుభదారు పోలిదాసు వెంకటేశ్వర్లు తండ్రి వెంకటసుబ్బయ్య	"
993/2బి	0-07-0 0-17	" పట్టాదారు చిట్టమూరు చంద్రశేఖరరెడ్డి అనుభదారు పోలిదాసు వెంకటేశ్వర్లు తండ్రి వెంకటసుబ్బయ్య	"
994/1బి	0-52-0 1-26	" పట్టాదారు దూడల రాధయ్య అనుభదారు పోలిదాసు వెంకటేశ్వర్లు తండ్రి వెంకటసుబ్బయ్య పూనంరెడ్డి శ్రీనివాసమ్మ భర్త రామచంద్రరావు	"
994/2బి	0-05-0 0-12	మాగాణిపట్టాదారు సన్నపురెడ్డి కృష్ణారెడ్డి అనుభదారు పూనంరెడ్డి శ్రీనివాసమ్మ భర్త రామచంద్రరావు పోలిదాసు వెంకటేశ్వర్లు తండ్రి వెంకటసుబ్బయ్య	సాగు
994/3ఎ	0-03-0 0-07	" పట్టాదారు జట్టి చంద్రారెడ్డి అనుభదారు పోలిదాసు వెంకటేశ్వర్లు తండ్రి వెంకటసుబ్బయ్య పూనంరెడ్డి శ్రీనివాసమ్మ భర్త రామచంద్రరావు	"
995/ఎ2	0-21-0 0-52	" పట్టాదారు సన్నపరెడ్డి కృష్ణారెడ్డి మొ. అనుభదారు పోలిదాసు రమణమ్మ భర్త వెంకటసుబ్బయ్య	"
995/బి2	0-05-0 0-12	" పట్టాదారు దొడ్డంరెడ్డి పెదవెంకురెడ్డి అనుభదారు గిద్దలూరు బుజ్జమ్మ భర్త రమణయ్య	"
996/2	0-29-0 0-71	" పట్టాదారు దొడ్డంరెడ్డి పెదవెంకురెడ్డి అనుభదారు గిద్దలూరు బుజ్జమ్మ భర్త రమణయ్య	"
1001/1ఎ	0-32-0 0-79	" పట్టాదారు చేజర్ల సుబ్బరామిరెడ్డి మొ. అనుభదారు జక్కంరెడ్డి రమణారెడ్డి తండ్రి పిచ్చిరెడ్డి రాగాల శ్రీనయ్య తండ్రి చెంచయ్య పూనంరెడ్డి శ్రీనివాసమ్మ భర్త రామచంద్రరావు	"
1005/1	0-67-0 1-66	" పట్టాదారు మజ్జిగ వెంకటకృష్ణారెడ్డి అనుభదారు పూనూరు చంద్రశేఖరరెడ్డి తండ్రి వెంకటరమణారెడ్డి జక్కంరెడ్డి రమణారెడ్డి తండ్రి పిచ్చిరెడ్డి	"
1006/ఎ3బి	0-03-0 0-07	" పట్టాదారు పాదేళ్ళ శ్రీరాములురెడ్డి మొ. అనుభదారు పుత్తేటి రమణారావు తండ్రి లక్ష్మయ్య పూనూరు చంద్రశేఖరరెడ్డి తండ్రి వెంకటరమణారెడ్డి	"
1006/బి-2బి	0-12-0 0-30	" పట్టాదారు మజ్జిగ వెంకటకృష్ణారెడ్డి అనుభదారు పూనూరు చంద్రశేఖరరెడ్డి తండ్రి వెంకటరమణారెడ్డి	"
1013/1-ఎ2	0-64-0 1-59	" పట్టాదారు పాదేళ్ళ వెంకటసుబ్బారెడ్డి మొ. అనుభదారు పాదర్తి శ్రీరాములురెడ్డి జక్కంరెడ్డి హనుమారెడ్డి తండ్రి రమణారెడ్డి జక్కంరెడ్డి రమణమ్మ భర్త రమణారెడ్డి	"
1014/1సి-2బి1	0-20-0 0-51	" పట్టాదారు పాదేళ్ళ వెంకటసుబ్బారెడ్డి అనుభదారు పాదర్తి శ్రీరాములురెడ్డి	"
1016/ఎ1ఎ2	0-00-5 0-01	" పట్టాదారు మొలకల కృష్ణారెడ్డి అనుభదారు మొలకల గోపాలరెడ్డి	"
1016/బి2-బి2	0-02-5 0-06	" పట్టాదారు పాదేళ్ళ శ్రీరాములురెడ్డి మొ. అనుభదారు మొలకల గోపాలరెడ్డి	"
1018-2ఎ	0-15-0 0-37	" పట్టాదారు పాదేళ్ళ శ్రీరాములురెడ్డి మొ. అనుభదారు పాదర్తి శ్రీరాములురెడ్డి	"

(సం.) ఎం. వెంకట్రామయ్యచెట్టి,
డిప్యూటీ సెక్రటరీ టు గవర్నమెంటు.

భూసేకరణ ప్రకటన

Govt. Order Rt.No. 93, dt. 31-1-91
Collector's Rc. H4-3226/91, dt. 7-2-91
2-ఎ నమూనా

ఈ క్రింది షెడ్యూలులో నిర్దేశించిన నెల్లూరు జిల్లా, కోవూరు మండలం కోవూరు గ్రామంలో వున్న భూమి ప్రజాపయోగ నిమిత్తం అనగా నెల్లూరు పట్టణము నుండి 5 వ జాతీయ హైవె రోడ్డును కోవూరు గ్రామము గుండా వేయుటకు భూసేకరణ అవసరమై ఉన్నదని ప్రభుత్వము వారు భావించినందున 1923వ సంవత్సర భూసేకరణ (నవరణ) 38వ చట్టములోని 4వ విభాగపు (1వ) ఉపవిభాగంలోని నిబంధనలు మేరకు ఆ విషయం గురించి అందుకు సంబంధించిన వారందరి ఎరుక నిమిత్తం యిందు మూలముగా తెలియజేయడమైనది.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారు చట్టంలోని 4వ విభాగపు (2)వ ఉపవిభాగము ద్వారా లభ్యమైన అధికారములను వినియోగించేందుకు నెల్లూరు జిల్లా భూసేకరణ ప్రత్యేక తహశీల్దారును వారి సిబ్బందిని మరియు పనివారికి యిందుమూలముగా అధికారములు యిచ్చియున్నారు.

ఆ చట్టంలోని 17వ విభాగపు 4వ ఉపవిభాగము క్రింద ఈ విషయములో సత్వరమే చర్య తీసుకొనవలసిన అవసరమున్న దృష్ట్యా ఆంధ్రప్రదేశ్ గవర్నరు వారు చట్టంలోని 5- A విభాగపు నిబంధనలు ఈ విషయానికి వర్తించరాదని యిందుమూలముగా ఆదేశించుచున్నారు.

షెడ్యూలు

జిల్లా:నెల్లూరు మండలం:కోవూరు గ్రామము:కోవూరు

స. నెం.	విస్తీర్ణము హెక్టార్లు	ఎకరాలు	భూమి పట్టాదారు/ వివరము అనుభవదారు	సాగు/ బీడు
1	2	3	4	5
			పొందుగల పడవరేవు	రు.
1.	పొందుగల పడవరేవు	1-4-'91	31-3-'92	56,000

స. నెం.	పడవరేవుపేరు	వేలం నుండి	కాలపరిమితి వరకు	మోతుబరి ధృవపత్రపు పరిమితి	వేలము తేది	వేయు ధరావత్తు	వేలంమొదలు పెట్టుపరిమితి	వేలంవేయు స్థలము	వేలంవేయు ఆఫీసరువారు	రిమార్కులు
1	2	3	4	5	6	7	8	9	10	11
	పొందుగల పడవరేవు			రు.		రు.	రు.			
1.	పొందుగల పడవరేవు	1-4-'91	31-3-'92	56,000	15-3-'91	11,130	1,11,300	ర.భ ఇన్స్పెక్షన్ బంగళా దాచేపల్లి	కార్యనిర్వహక ఇంజనీరు(ర.భ) నరసరావుపేట	

(సం.) కె. సూర్యనారాయణ,
కార్యనిర్వహక ఇంజనీరు (ర.భ), నరసరావుపేట.

DIPR No.1057/Advt-I/C2/90-91/dt.6-3-91.

థాయ్ మాజీప్రధాని రాజకీయ పరిత్యాగం

బ్యాంకాక్, మార్చి 9 : పదవీచ్యుతుడైన థాయ్‌లాండ్ ప్రధానమంత్రి చాటిచాయ్ చూన్‌హవాన్ నేడు సైనిక కస్టడీలోనుంచి విడుదల చేయబడ్డారు.

తాను రాజకీయాలను పరిత్యజిస్తున్నానని ఆయన (శ్రీ చూన్‌హవాన్) ప్రకటించారు. ప్రజాస్వామిక పద్ధతుల ద్వారా దేశ సమస్యలు పరిష్కరించాలని తాము ప్రయత్నించామని, అయితే ఈ ప్రభుత్వం మరొక రీతిగా పరిష్కరించగల్గితే పరిష్కరించవచ్చునని ఆయన అన్నారు.

"అభిశంసన మా అభిమతంకాదు"

హైదరాబాద్, మార్చి 9 : లోక్‌సభను రద్దుచేయాలనే ప్రతిపక్షాల డిమాండ్‌ను అంగీకరించకపోతే రాష్ట్రపతి శ్రీ ఆర్. వెంకట్రామన్‌ను అభిశంసించాలనే డి.ఎం.కె. అధినేత శ్రీ ఎం. కరుణానిధి డిమాండ్‌తో తాను ఏకీభవించలేనని తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు శ్రీ ఎన్. టి. రామారావు అన్నారు.

ఢిల్లీనుండి తిరిగి వచ్చిన తర్వాత విలేఖరులతో మాట్లాడుతూ అభిశంసన డిమాండ్ సరైనది కాదన్నారు. ఢిల్లీలో అనిశ్చిత, ఉద్రేకభరిత వాతావరణం నెలకొని ఉన్నదన్నారు. తనకు అనుకూలంగా పరిస్థితిని మలుచుకునేందుకు అనేక శక్తులు రంగంలోకి వచ్చాయని అన్నారు.

మున్సిపల్ ఉద్యోగి హత్య

మంగళగిరి, మార్చి 9 (నవవార్త): బజారు నుండి ఇంటికి వెళుతున్న మున్సిపల్ ఉద్యోగస్తుడు శ్రీ ఎన్. సాంబయ్య అనేవ్యక్తిని మంగళగిరికి చెందిన ఇద్దరు వ్యక్తులు మారణాయుధాలతో గురువారం రాత్రి దాడిచేయగా సాంబయ్య అక్కడికక్కడే మరణించాడు.

ఈ కేసును సి.ఐ. శ్రీ కొండూ సింగ్ ఆధ్వర్యంలో యస్.ఐ. శ్రీ రమేష్‌కుమార్ దర్యాప్తు చేస్తున్నారు. పాత కక్షల్లో ఈ హత్యకు కారణమని తెలిసింది.

బావిలో శవం

స్థానిక కోర్టు ప్రక్కన ఉన్న బావిలో గుర్తు తెలియని ఒక వ్యక్తి శవం పడి ఉండగా స్థానికులు కొందరు చేసిన ఫిర్యాదు మేరకు శవాన్ని మంగళవారం టౌన్ పోలీస్‌లు బయటకు తీసారు. అతని మర్మావయాలు వాచి ఉండటంతో ఇది హత్యగా భావిస్తున్నారు.

హైదరాబాద్‌లోని అఖిల భారత పారిశ్రామిక ప్రదర్శనలో శుక్రవారం తెల్లవారుఝామున జరిగిన అగ్నిప్రమాదంలో పెక్కు స్టాల్స్ బస్మపటలమయిన దృశ్యం

ఆరోపణ సబబు కాదు

పొన్నూరు, మార్చి 9 (నవవార్త): పెదనందిపాడు ఎత్తిపోతల పథకానికి ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం అవరోధాలు కల్పిస్తున్నదని మాజీ మంత్రి శ్రీ దూళిపాళ్ళ వీరయ్య చౌదరి ఆరోపించటం సబబు కాదని శాసనసభ్యులు శ్రీ చిట్టినేని వెంకట్రావు అన్నారు. ఎత్తిపోతల పథకానికి అవసరమైన 12 ఎకరాల భూమికిగాను 9 ఎకరాల భూమి సేకరణ జరిగిందని మిగిలిన 3 ఎకరాల భూమి సేకరణకై జిల్లా కలెక్టరుతో సంప్రదించి కృషి చేస్తున్నట్టు శ్రీ వెంకట్రావు తెలిపారు.

నిడుబ్రోలు నుండి చందోలు (వయా) కోడూరు, పొండ్రపాడు నుండి లింగంగుంటపాలెం, పొన్నూరు నుండి కాకుమాను (వయా) గరికపాడు, పొన్నూరు నుండి పెదనందిపాడు (వయా) పొండ్రపాడు రోడ్ల నిర్మాణానికి నిధులు మంజూరు చేయవలసిందిగా రాష్ట్ర ముఖ్యమంత్రిని కోరినట్లు శాసన సభ్యులు శ్రీ చిట్టినేని వెంకట్రావు తెలిపారు. నిధుల విడుదలకు అన్ని చర్యలు తీసుకొనగలనని శ్రీ చిట్టినేని తెలిపారు. వల్లభరావుపాలెం నుండి గరికపాడు వరకు రోడ్డును పొడిగిస్తూ నిర్మాణం కొరకు రోడ్డు భవనముల శాఖా మంత్రి ఆమోదానికి పంపినట్లు శ్రీ వెంకట్రావు తెలిపారు.

డ్రైవరు, కండక్టర్లను కొట్టినందుకు జైలు

విజయవాడ, మార్చి 9: : సిటీ బస్సు సిబ్బంది డ్రైవరును, కండక్టరును కొట్టినందుకు రెండవ మెట్రోపాలిటను మేజిస్ట్రేటు శ్రీ టి. సూర్యనారాయణ ప్రయాణికుడు రామిశెట్టి రాధాకృష్ణకు 6 నెలలు కఠిన జైలు శిక్ష, రు. 500లు జరిమానా విధిస్తూ తీర్పు చెప్పారు.

ఈ నేరం 1989 జులై 2వ తేదీన జరిగింది. 25వ నెంబరు రూటు బస్సు ఇబ్రహీంపట్నం పోలీసు సబ్ ఇన్‌స్పెక్టరు కేసు బనాయించారు.

ప్రాసిక్యూషను తరపున మేజిస్ట్రేటు 7 గురు సాక్షులను విచారించారు. ప్రాసిక్యూషను తరపున ఒకటవ గ్రేడు అసిస్టెంటు పబ్లిక్ ప్రాసిక్యూటరు శ్రీ యం. రూజువెల్టు వాదించారు.

కొలంబో, మార్చి 9 : శ్రీలంకలో టెర్రరిస్టుల చేతుల్లో బలి అయిపోయిన తమకుమారులు, భర్తల స్మృతి చిహ్నంగా కొలంబో సివార్లలో నేడు వందలాదిమంది మహిళలు ప్రదర్శన జరిపారు. ఈ సందర్భంగా జరిగిన సభలో అధికార పార్టీ సభ్యులు, మంత్రులు పాల్గొన్నారు.

అమరావతిఆలయానికి నూతన పాలకవర్గం

అమరావతి, మార్చి 9 (నవవార్త): అమరావతిలోని సీతాసమేత శ్రీ కోదండ రామస్వామి దేవస్థానానికి నూతన పాలకవర్గం ఎంపిక అయినట్లు దేవాదాయశాఖ అసిస్టెంట్ కమీషనర్ తెలిపారు.

నూతనంగా ఎంపికైన ఆలయ చైర్మన్ శ్రీ మద్ది మల్లిఖార్జునరావును, కార్యవర్గ సభ్యులను అభినందించారు.

చైర్మన్‌గా శ్రీ మద్ది మల్లిఖార్జునరావు, కార్యవర్గ సభ్యులుగా శ్రీయుతులు వజినేపల్లి శివశంకరరావు, త్రిపురమల్లు సత్యనారాయణ, వలిచేటి లక్ష్మీనాగమల్లేశ్వరరావు, శ్రీమతి బచ్చు నాగమణి ఎంపికైనట్టు ఆయన తెలిపారు.

గత వైభవంపై ఎన్.టి.ఆర్. ఆశలు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 9 : లోక్‌సభకు మధ్యంతర ఎన్నికలు జరిగితే రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ గత వైభవాన్ని తిరిగి పుంజుకొనడం తథ్యమని తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు శ్రీ ఎన్. టి. రామారావు అన్నారు. ఢిల్లీ నుండి తిరిగివచ్చిన అనంతరం శనివారం నాడిక్కడ తన నివాస గృహంలో పత్రికా విలేఖరులతో మాట్లాడుతూ లోక్‌సభ ఎన్నికలు జరిగితే తెలుగుదేశం విజయం సాధిస్తుందని అన్నారు.

తాను ఇటీవల విజయవాడ, మదనపల్లి, వరంగల్‌లలో పర్యటించి నప్పుడు ప్రజల అభీష్టం చూస్తే ఇప్పుడే ఎన్నికలు పెట్టాలనే అభిమతం వున్నదని, తెలుగుదేశం పార్టీ మళ్లీ విజయం సాధించాలనే కొందరు అడబడుచులు కన్నీళ్లతో అభిమతాన్ని వ్యక్తం చేశారని శ్రీ ఎన్.టి.ఆర్. అన్నారు. రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ ప్రభంజనం పెల్లుబుకుతున్నదని ఆయన ఒక ప్రశ్నకు సమాధానంగా తెలిపారు. తెలుగుదేశంకి ఏడేళ్లపాటు ప్రజలు అధికారం ఇచ్చారు. మేము చేయగలిగింది చేశాం. పలు సంక్షేమ కార్యక్రమాలు అమలుచేశాం అని ఆయన అన్నారు.

అధికారం వారసత్వ పాక్కు అనే పద్ధతులతో ప్రజాబలాన్ని తాము ఆశించటం లేదని, పేదలకు సేవచేసే రాజకీయ సేవకులుగా మా పార్టీ సేవ చేసే వారి అభీష్టంతోనే అధికారంలోకి రావాలని ఎదురుచూస్తున్నదని ఆయన అన్నారు.

తమిళనాడులో తమిళ టైగర్లు అరెస్ట్

మద్రాసు, మార్చి 9 :తమిళనాడులో ఇద్దరు ఎల్.టి.టి.ఇ ఉగ్రవాదులు, ఒక శ్రీలంక తమిళుడితో సహా 12 మందిని అరెస్ట్ చేశారు. శుక్రవారం రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో జరిపిన దాడులలో అరెస్ట్‌లతో పాటు 360 జెలటిన్ పుల్లలు, 360 డిటోనేటర్లు, 120 గ్రాముల బంగారు, ఒక ఫైబర్ గ్లాసు పడవ, రెండు పడవ ఇంజన్లను స్వాధీనం చేసుకున్నారు. సేలంలో ముందుగా [illegible] జరగడంతో పోలీసులు ఒక అరెస్ట్ చేశారు. అతడి వద్ద నుండి 120 గ్రాముల బంగారం, రెండు పడవ ఇంజన్లను స్వాధీనం చేసుకున్నారు.

ఇంటిపై దాడి జరిపి ఇద్దరు తమిళ టైగర్లతో పాటు నలుగురు ఎల్.టి.టి.ఇ సానుభూతి పరులను అరెస్టు చేసినట్లు అధికార వర్గాలు తెలిపాయి. 10 జెలటిన్ పుల్లలు, 10 డిటోనేటర్లు, ఒక ట్రాన్స్‌మీటర్ యాంటెనాను వారి నుండి స్వాధీనం చేసుకున్నారు. పెరియార్ జిల్లాలోని సత్యమంగళంలో ఒక ఇంటిపై దాడి జరిపి అయిదుగురిని అరెస్ట్ చేసి పేలుడు పదార్థాలను పట్టుకున్నారు. మరొక సంఘటనలో తంజావూరు జిల్లాలో కస్టమ్స్ సిబ్బంది ఒక ఫైబర్ గ్లాసు పడవను వెంటాడి ఒక శ్రీలంక తమిళుడిని

గుణదల వి.పి.సి. సభలో శ్రీ పి.యల్. పరంజ్యోతికి అభినందన పత్రం అందిస్తున్న శ్రీ శామ్యూల్, శ్రీ కంభం వేదనాయకం.

వైభవంగా వెంతెకోస్తుసభలు

విజయవాడ, మార్చి 9 (నవవార్త) :గుణదలలో నిర్వహించబడిన ఇండియా వెంతెకోస్తు సభలలో రాష్ట్ర వ్యాప్తంగా పలుగ్రామాల నుండి దాదాపు 15 వేల మంది సభలను వీక్షించారు. ఈ ఆధ్యాత్మిక మహాసభలలో అఖిలభారత ఐ.పి.సి. అధ్యక్షులు, ప్రపంచ వ్యాప్తంగా 11 సార్లు పర్యటన జరిపి ఆధ్యాత్మిక సందేశములందించిన శ్రీ పి.యల్. పరంజ్యోతి 70 వ జన్మదిన వేడుకల్ని వైభవంగా నిర్వహించారు. సభకు ఆంధ్రప్రదేశ్ ఐ.పి.సి. అధ్యక్షులు రెవ.డా. అబ్రహాంశామ్యూల్ స్వాగతం పలుకగా గుణదల వైయోన్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ కంభం వేదనాయకం అభినందన పత్రాన్ని సమర్పించారు. ఉపవితరీతిని పి.యల్. పరంజ్యోతి సభకు కృతజ్ఞత తెలిపారు. పాస్టర్ పురుషోత్తం, పాస్టర్ కె.పి.దేవసహాయం, హాస్టల్స్, నోయల్ శామ్యూల్ సభలో పాల్గొన్నారు.

చోరులను తరిమి 'చావ'చితకబాదారు?

మీరట్, మార్చి 9 : సుసీల్‌అనే సైనిక జవాన్ తన కుటుంబ సభ్యులతో చర్చా సమీపంలో విన్న ఒక బండీలో ప్రయాణిస్తుండగా మోటారు సైకిలు పై వెళ్ళే ముగ్గురు పిస్తోలు చూపి బెదిరించి వారి వద్ద రు. 50 వేల విలువైన నగలు అపహరించుకు పోగా గ్రామస్థులు వెంబడించి వారిని చావచితకబాదడంతో, వారు ముగ్గురు నిజంగానే చనిపోయారు.

వారు అభరణాలు అపహరించగానే, సుసీల్ వారిలో ఒకనిని పట్టుకొని కేకలు పెట్టాడని పోలీస్‌లు తెలిపారు. పొలాలలో పనిచేసే గ్రామస్తులు ఆ కేకలు విని మిగిలిన ఇద్దరు దొంగలనూ తరిమిపట్టుకొని ముగ్గురినీ ఆ రీతిగా చచ్చేదాక చితకకొట్టారని పోలీస్‌లు వివరించారు.

వారి మృతదేహాలనుంచి రెండు పిస్టల్స్‌నూ, కొన్ని తూటాలాను పోలీస్‌లు స్వాధీనం చేసుకొన్నారు.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రప్రభుత్వము
రహదారులు మరియు భవనముల శాఖ
1991-92వ సంవత్సరమునకు పొందుగల పడవరేవు వేలం నోటీసు

నరసరావుపేట, రహదారులు మరియు భవనముల శాఖ విభాగములో చేరియున్న పొందుగల రేవును షెడ్యూలులో నిర్ణయించిన కాలపరిమితికి ఏడవ నడుపుకొనే పొక్కు దానికెదురుగా గుర్తింపబడిన తేదీలో ఉదయం 11 గంటలకు షెడ్యూలులో ఉదహరించిన ఆఫీసు వారిచే పాట వేయబడును. నడపు పాట తాలూకు అన్ని షరతులు మరియు రేవు వద్ద వసూలు చేయు రుసుము వివరములు కార్యనిర్వహక ఇంజనీరు, రోడ్లు మరియు భవనముల శాఖ, నరసరావుపేట వారి కార్యాలయములో పనివేళలందు పొందవచ్చును. పాట కాలమందు కావలసిన ధరావత్తు సొమ్ము మోతుబరి ధృవపత్రము ఎంత సొమ్మునకు ఇవ్వవలసినది ఈ దిగువ షెడ్యూలులో గుర్తించబడినది. మోతుబరి ధృవపత్రము 1990-91 సంవత్సరములో పొందినదై యుండవలెను. ఆదాయపు పన్ను చెల్లింపు ధృవపత్రమును 1990-91లో పొందినదై యుండవలెను. పాటదార్లు పాట కాలమందు తమ మోతుబరి ధృవపత్రము మరియు ఆదాయపు పన్ను ధృవపత్రము దాఖలు చేసుకొనుచూ, ధరావతు సొమ్ము షెడ్యూలులో ఉదహరించిన ఆఫీసరువారికి నగదు రూపమున చెల్లించవలయును.

(సం.) కె. సూర్యనారాయణ,
కార్యనిర్వహక ఇంజనీరు (ర.భ), నరసరావుపేట.

DIPR No.1057/Advt-I/C2/90-91/dt.6-3-91.

ఎన్నికలకు గ్రీన్ సిగ్నల్!

న్యూఢిల్లీ, మార్చి 9: : వచ్చే వారం లోక్‌సభను రద్దు చేయవచ్చునని, శ్రీ చంద్రశేఖర్ అవిశ్వాస తీర్మానం మధ్యంతర ఎన్నికలకు ఆ దేశాలు వెలువడవచ్చునని భావిస్తున్నారు. ఈ మేరకు రాష్ట్రపతి శ్రీ ఆర్.వెంకట్రామన్ సూచనప్రాయంగా ఇచ్చిన తగినంత సమాచారం మేరకు ఈ సంగతి తెలియవచ్చింది.

శ్రీ రాజీవ్‌గాంధీ ప్రత్యామ్నాయ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తారేమోనని నిన్న ఆందోళన వ్యక్తం చేసిన కాంగ్రెస్ (ఐ) యేతర ప్రధాన నాయకులు ఈరోజు ఉపశమించినట్లు, మధ్యంతర ఎన్నికలపై విశ్వాసిస్తున్నట్లు కనిపించింది.

సీనియర్ బి.జె.పి. నాయకుడు శ్రీ ఎ.బి.వాజ్‌పేయితో కలసి ఈరోజు ఉదయం ప్రతిపక్ష నాయకుడు, బి.జె.పి. నాయకుడు అయిన శ్రీ అద్వాని రాష్ట్రపతిని కలుసుకున్నారు. పరిస్థితులు, సంఘటనలు విధిగా మధ్యంతర ఎన్నికలవైపునకు దారితీస్తున్నాయని ఆయన విలేకరులకు ఆ తరువాత చెప్పారు.

రాష్ట్రపతి కచ్చితంగా ఏమి చెప్పారని అడుగగా ఆయన చెప్పినది చెప్పి డించడం తనకు మంచిది కాదని శ్రీ అద్వాని అన్నారు.

కాగా ఫ్రంటు ప్రిసిడియం అనంతరం ఎన్నికలు తప్పనిసరి అని మేము విశ్వసిస్తున్నాం అని నేషనల్ ఫ్రంటు నాయకులు చెప్పారు. పరిస్థితి ఈ దిశగా పయనిస్తుండటం విశేషం. ఏకాభిప్రాయం ద్వారా ఓట్ ఆన్ అకౌంటు ఆమోదింపబడాలన్న అభిప్రాయం శ్రీ చంద్రశేఖర్ ప్రభుత్వానికి స్థానే మరొక ప్రత్యామ్నాయం ఏర్పాటు కాలేదన్నది తెలుపుతున్నదని మాజీ న్యాయశాఖామంత్రి శ్రీ దినేష్‌గోస్వామి చెప్పారు.

శ్రీ చంద్రశేఖర్ ప్రభుత్వం అవిశ్వాసంగా కొనసాగడంలో తప్పులేదని, బి.జె.పి., నేషనల్ ఫ్రంటు నాయకులు అభిప్రాయపడ్డారు. రాజ్యాంగపరమైన విధులకు వ్యక్తిగత భేదాభిప్రాయాలు అడ్డురావని వారు చెప్పారు.

ఇదిలా ఉండగా కాంగ్రెస్ (ఐ) ప్రత్యామ్నాయ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయగలదని నిన్నటి వరకూ భావించిన ఆ పార్టీలోని ఒకవర్గం శ్రీ చంద్రశేఖర్ అవిశ్వాస తీర్మానం మధ్యంతర ఎన్నికలకు మనసు మార్చుకున్నట్లు కనిపిస్తున్నది. ఆ పార్టీ అప్పుడే ఎన్నికల ఏర్పాట్లు ప్రారంభించింది. ఈ రోజు ఆ పార్టీ ప్రచార విభాగం కమిటీ సమావేశమయ్యింది. కాంగ్రెస్ (ఐ) రాజకీయ వ్యవహారాలకమిటి ఎన్నికల వ్యూహం గురించి చర్చించడానికి సమావేశమయ్యింది. లోక్‌సభ ఎన్నికలయ్యేంత వరకూ పార్టీ సంస్థాగత ఎన్నికలు వాయిదా వేయాలనికూడా ఆ పార్టీ నిర్ణయించింది.

చర్చలకు గాను కాంగ్రెస్ (ఐ) ముఖ్యమంత్రులకు పిలుపులు వెళ్లాయి. పి.సి.సి.(ఐ) అధ్యక్షులకు, లెజిస్లేచర్ పార్టీ నాయకులకు కూడా ఎన్నికల ఏర్పాట్లపై సంప్రదింపులకు రావలసిందిగా ఆదేశాలు వెళ్లాయి.

గురువారంనాడు స్పీకర్ ప్రతిపక్షాలతో జరిపిన సమావేశానంతరం లోక్‌సభ సోమవారంనాటికి వాయిదాపడింది.

సోమవారం ఆర్థిక బిల్లు, రాష్ట్రపతి పాలన క్రింద ఉన్న రాష్ట్రాల బడ్జెట్‌లు చర్చకు వస్తాయి. ఇందుకు సంబంధించి తమ సహకారం అందిస్తామని రాజకీయ పక్షాలు రాష్ట్రపతికి, స్పీకర్‌కు హామీ ఇచ్చాయి.

ఇదిలా ఉండగా గతరాత్రి ఇక్కడకు వచ్చిన గుజరాత్ ముఖ్యమంత్రి శ్రీ చిమన్‌భాయ్‌పటేల్ ప్రధాని శ్రీ చంద్రశేఖర్‌తోను, శ్రీ రాజీవ్‌గాంధీతోనూ వేరు వేరు దఫాలు చర్చలు జరిపారు. దీనినిబట్టి ఉభయ పార్టీల మధ్య సమాధాన కుదిరే అవకాశాలున్నాయని తెలుస్తున్నది. యు.పి. ముఖ్యమంత్రి శ్రీ ములాయంసింగ్ కూడా ఈ రాత్రికి ఇక్కడికి రావచ్చునని తెలుస్తున్నది.

ఎన్టీఆర్ చర్చలు

న్యూఢిల్లీ, మార్చి 9:: నేషనల్ ఫ్రంటు చైర్మన్ శ్రీ ఎన్.టి. రామారావు శుక్రవారం నాడిక్కడ రాష్ట్రపతి శ్రీ ఆర్. వెంకట్రామన్‌ను కలుసుకుని ప్రస్తుత రాజకీయ పరిస్థితిగురించి చర్చించారు.

లోక్‌సభను తక్షణం రద్దుచేసి తాజాగా ఎన్నికలు జరపాలన్న ప్రతిపక్షాల డిమాండును రాష్ట్రపతికి శ్రీ రామారావు తెలిపినట్లు అభిజ్ఞవర్గాలు తెలిపాయి. రాజ్యాంగ సంక్షోభనివారణకు పార్లమెంటులో ఆర్థికబిల్లుల ఆమోదంలో ప్రతిపక్షాల సహకారంపై ఆయన రాష్ట్రపతికి హామీ ఇచ్చారు.

రాజకీయ పరిస్థితిపై వామపక్షాలతో కూడా శ్రీ రామారావు చర్చలు జరిపారు. ఎన్నికల సర్దుబాట్లపై వామపక్షాలు, ఫ్రంటు మధ్య సహకారానికి సాధ్యాసాధ్యాలు గురించి ఆ చర్చల్లో ప్రస్తావనకు వచ్చింది. శ్రీ రామారావు వెంట శ్రీ ఉపేంద్ర, శ్రీ ఎం. పద్మనాభం, శ్రీ చంద్రబాబునాయుడు ఉన్నారు.

ఎక్స్‌టెంజి దగ్ధం

సంగారెడ్డి, మార్చి 9: : మెదక్ జిల్లా దౌలతాబాద్ మండలంలోని రాయపోలు గ్రామంలో గల టెలిఫోన్ ఎక్స్‌టెంజికి గత అర్ధరాత్రి నక్సల్స్ నిప్పుపెట్టి దగ్ధం చేయడం ద్వారా రు. 1.2 లక్షలు నష్టం సంభవించింది. ఆ గ్రామ ప్రజలు రెండు ట్రాక్టర్లలో గజ్వేల్‌కు వెళ్లి అక్కడగల పత్రికా విలేకరుల ముందు నక్సల్స్ చర్యకు విరసన తెలిపారు. ఆ ప్రజలలో గతంలో లొంగిన మిలిటెంట్‌లు కూడా వుండటం మరొక విశేషం.

జీప్ ప్రేల్చివేత

వరంగల్, మార్చి 9: : వరంగల్ జిల్లాలోని నవాబ్‌పేట గ్రామ సమీపంలో ఒక సారాయి కంట్రాక్టరుకు చెందిన ఒక జీప్‌ను పీపుల్స్‌వార్ గ్రూప్ నక్సలైట్లు శుక్రవారంనాడు ప్రేల్చివేశారు.

పన్నెండుమంది సాయుధ నక్సలైట్లు జీప్‌ను దారికాసి ఆపి అందులో వున్నవారిని క్రిందకు దింపివేసి దానిని ప్రేల్చివేసినట్లు జిల్లా ఎస్.పి. శ్రీ పి. కోటేశ్వరరావు చెప్పారు. జీప్‌లో ఉన్న వారికి వారొక సందేశం అందజేశారు.

ఎన్నికలవైపుకే ధారి...

న్యూఢిల్లీ, మార్చి 9: : పరిస్థితులు దాక్షిణ్యరహితంగా మధ్యంతర ఎన్నికలవైపునకు దారితీస్తున్నాయని ప్రతిపక్ష నాయకులు, బి.జె.పి. నాయకుడు అయిన శ్రీ ఎల్.కె. అద్వానీ శుక్రవారంనాడు నొక్కి పలికారు.

రుతువవనాలు రావడానికిముందుగా ఎప్పుడో అప్పుడు ఎన్నికలు జరుగుతాయన్నది తన అభిప్రాయమని ఇక్కడొక పత్రికాగోష్ఠిలో ఆయన అన్నారు. దొడ్డిదారి ద్వారా ప్రభుత్వ ఏర్పాటుకు చేసే ప్రయత్నాలలో విజయం సాధించ ఉండనందున విసిగి ఎన్నికలకు సుముఖత వ్యక్తంచేస్తూ నిజానికి కాంగ్రెస్(ఐ) ఒక తీర్మానం ఆమోదించిందని శ్రీ అద్వానీ అన్నారు. ఇందుకు సంబంధించి ప్రతిపక్షం పేర్కొన్న భయోందోళనలు, తప్పుడు ఆరోపణలు చేసిన కాంగ్రెస్(ఐ) చర్యలను కూడా ఆయన ఖండించారు.

ప్రభుత్వ ఏర్పాటుకు కాంగ్రెస్(ఐ)ని కానీ, ఏ ఇతర గ్రూపునుగానీ రాష్ట్రపతి ఆహ్వానిస్తారా అని అడుగగా అలాంటి అవకాశం తనకి కనిపించట్లేదన్నారు. లోక్‌సభను రద్దు చేసి వెంటనే ఎన్నికలు జరపాల్సిన అవసరాన్ని గురించి మధ్యంతర ఎన్నికలకు ఆదేశించాల్సిన అవసరం గురించి వివరించేందుకు ఈ ఉదయం తాను, బి.జె.పి. నాయకుడు శ్రీ ఎ.బి. వాజ్‌పేయి రాష్ట్రపతిని కలుసుకున్నామన్నారు.

రాష్ట్రపతితో జరిపిన ఈ సమావేశం సందర్భంగా గురువారం లోక్‌సభ స్పీకర్‌తో ప్రతిపక్షాలు జరిపిన సమావేశంలో చర్చలగురించి కూడా వారు శ్రీ వెంకట్రామన్‌కు తెలిపారు. లోక్‌సభలో ప్రధాని శ్రీ చంద్రశేఖర్ రాజీనామాను ప్రకటించడానికి ముందే రాజ్యాంగ సంక్షోభ వివారణకు ద్రవ్య బిల్లులు ఆమోదానికి సహకరించేందుకు తమ సుముఖతను ప్రతిపక్షాలు వ్యక్తం చేసిన సంగతి కూడా వారు రాష్ట్రపతికి వివరించారు.

అందువల్ల బిల్లుల ఆమోదం విషయంలో ప్రతిపక్షాల సహకారానికి లోక్‌సభను తాను రద్దు చేస్తానని రాష్ట్రపతినుంచి ప్రతిపక్షాలు హామీకోరాయనడం నిజంకాదని ఆయన చెప్పారు. ఏదయినప్పటికి త్వరలో మధ్యంతర ఎన్నికలు జరిపించాలన్న తమ అభ్యర్థనను రాష్ట్రపతికి తెలియచెయ్యాలని ప్రతిపక్షాలు స్పీకర్‌ను కోరాయన్నారు.

ఎన్నికలు జరిగే అవకాశాలను నిరోధించే కాంగ్రెస్(ఐ) యత్నాలు ఇప్పుడు విఫలమయినట్లు కనిపిస్తున్నాయని, ప్రజలతిర్పు పొందకుండా ప్రభుత్వం ఏర్పాటుకు వారు తమ విముఖతను వ్యక్తం చేశారని శ్రీ అద్వానీ అన్నారు. ద్రాక్ష పళ్ళు అందుకొనడం సాధ్యంకానప్పుడు కాంగ్రెస్(ఐ) ద్రాక్షపళ్లు పుల్లగా ఉంటాయని చెబుతున్నదని శ్రీ అద్వాని పేర్కొన్నారు.

ప్రధాని శ్రీ చంద్రశేఖర్‌తోను, నేషనల్ ఫ్రంటు చైర్మన్ శ్రీ ఎన్.టి. రామారావుతోను టెలిఫోన్‌లో సంభాషించానన్నారు. ఎన్నికలు బి.జె.పి. వ్యూహానుసారం మధ్యంతరం లోక్‌సభ ఎన్నికల్లో 450 నుంచి 500 స్థానాలకు బి.జె.పి. పోటీ చేయాలని వ్యూహాన్ని ఫ్రీనల్ సమావేశంలో నిర్ణయించిందని ఆయన అన్నారు.

లోక్‌సభ రద్దయితే ఎన్నికల ప్రకటన ప్రస్తుత ఆర్థిక పరిస్థితి తేలగానిస్తుందని ఒక ప్రశ్నకు సమాధానంగా అన్నారు.

1989లో రాజీవ్‌గాంధీ ప్రభుత్వం పూర్తికాలం పని చేయలేదని, ఎప్పుడు లోక్‌సభను రద్దు చేయకుండా ఎన్నికలు ప్రకటించటం జరిగిందని పేర్కొంటూ, సాంకేతికపరంగా చూస్తే లోక్‌సభను రద్దుచేయాల్సిన అవసరం లేదని ఆయన అన్నారు

నేషనల్ ఫ్రంట్ సూచన

న్యూఢిల్లీ, మార్చి 9: : తక్షణం లోక్‌సభను రద్దుచేసి, తాజాగా ఎన్నికలు జరిపించవలసిందిగాను, తన రాజ్యాంగ విధిని నిర్వర్తించవలసిందిగా నేషనల్ ఫ్రంటు శుక్రవారంనాడు డిమాండు చేసింది.

లోక్‌సభతోపాటు పంజాబ్, అస్సాం, తమిళనాడు అసెంబ్లీలకు కూడా తక్షణం ఎన్నికలు జరపాలని, ఫ్రంటు డిమాండ్ చేసింది. ఫ్రంటు అధ్యక్షుడు శ్రీ ఎన్.టి. రామారావు అధ్యక్షతన నేడిక్కడ ప్రిసీడియం సమావేశం జరిగింది. ముఖ్యమైన అన్ని రాజకీయ పార్టీల వైఖరిని పరిగణనలోకి తీసుకొని, లోక్‌సభను రద్దు చేసి, తాజాగా ఎన్నికలు జరిపించడం ద్వారా తన రాజ్యాంగ విధిని నిర్వర్తించవలసిందిగా ఫ్రంటు ప్రిసీడియం రాష్ట్రపతికి విజ్ఞప్తి చేసింది. సమావేశానంతరం ఫ్రంటు ప్రతినిధి శ్రీ ఎన్. జైపాల్‌రెడ్డి పత్రికల వారికి సమావేశ నిర్ణయాల గురించి వివరిస్తూ తాజాగా ఎన్నికలు జరిపించడమొక్కటే ప్రస్తుత సంక్షోభంలో మార్గమని సమావేశం అభిప్రాయపడిందన్నారు. తాజాగా ఎన్నికలు జరిపే పనిని జాప్యంచేసే ఏ ప్రయత్నమయినా దేశంలో రాజకీయ వాతావరణాన్ని మరింత కలుషితం చేస్తుందని సమావేశం అభిప్రాయపడిందన్నారు. పంజాబ్ ప్రజలు ఎన్నికలకు సిద్ధంగా ఉన్నారని, ఆదేశంలో ప్రజాస్వామ్య క్రమాన్ని నిరవధికంగా జాప్యం చేయజాలమని సమావేశం భావించినట్లు ఆయన చెప్పారు.

పంజాబ్‌లో రాష్ట్రపతి పాలన పొడిగింపునకు రాజ్యాంగ సవరణ బిల్లు ఫ్రంటుకు ఆమోదయోగ్యం కాదా అని అడుగగా, ఈ విషయమై తుది నిర్ణయం తీసుకొనడానికి ముందు మా భాగస్వామ్య పక్షాలయిన వామపక్ష నాయకులతో ఈ అంశం చర్చించటం జరుగుతుందని శ్రీ జైపాల్‌రెడ్డి చెప్పారు.

అస్సాం, తమిళనాడులలో ఎన్నికయిన ప్రభుత్వాలు బర్తరఫ్ అయినందున ఆ రెండు రాష్ట్రాల్లో అసెంబ్లీ ఎన్నికలు జరగాలన్నారు. ఎన్నికలు జాప్యమయితే అస్సాం ప్రజలు మరింత చేరువపడిపోతారని ఆయన అన్నారు.

ఎన్టీఆర్ విమర్శ

సమావేశంలో ఫ్రంటు చైర్మన్ శ్రీ ఎన్.టి. రామారావు మాట్లాడుతూ చంద్రశేఖర్ ప్రభుత్వానికి ఎన్నడూ ప్రథమస్థానం ఇవ్వరాదన్నారు. చిన్న బుర్రగల పార్టీకి అధికారం అప్పగించబడిందని విమర్శిస్తూ గత నాలుగువేల్లో అనేకవిధాల అసహ్యకరమైన రాజీలతో జనతాదళ్ (ఎస్) ప్రభుత్వం దిగజారిపోయిందని, తమిళనాడు, అస్సాంలలోని ఎన్నికయిన ప్రభుత్వాలను రద్దుచేయడం ద్వారా ఇది అనేక దుశ్చర్యలు చేసిందని ఆయన విమర్శించారు. ప్రభుత్వం వైఫల్యం చెందిందని కాంగ్రెస్(ఐ) విశ్వాసఘాతకంవల్ల ప్రస్తుత పరిస్థితి తల ఎత్తిందని ఆయన ఆరోపించారు.

రద్దయ్యాకే ఎన్నికల కమిషన్ పని

న్యూఢిల్లీ, మార్చి 9: లోక్‌సభ రద్దయిన తరువాత మాత్రమే ఎన్నికల కమిషన్ రంగంలోకి వస్తుందని డిప్యూటీ ఎన్నికల కమిషనర్ శ్రీ ఆర్. పి. భల్లా శుక్రవారం నాడు చెప్పారు.

ఇంతవరకూ ఈ మేరకు సమాచారం లేదని ఆయన అన్నారు.

మేజస్ట్రేట్‌కు లొంగిన కృష్ణమాచారి

కొవ్వూరు, మార్చి 9.(నవవార్త) : బుట్టాయిగూడెం మండలం కనగాలవారి గూడెం ఆశ్రమ పాఠశాలలో బాలికలపై అనుచితంగా ప్రవర్తించిన టీచరు కృష్ణమాచార్యులు సోమవారంనాడు కొవ్వూరు సబ్ డివిజనల్ మేజస్ట్రేటు శ్రీ ఎన్. రామారావు పట్నాయక్ ఎదుట లొంగిపోయారు. కృష్ణమాచార్యులను 15 రోజులు రిమాండులో ఉంచవలసిందిగా మేజస్ట్రేట్ శ్రీ రామారావు పట్నాయక్ ఆ ఆదేశించారు.

కాంగ్రెస్(ఐ) సంస్థాగత ఎన్నికలు వాయిదా

న్యూఢిల్లీ, మార్చి 9: : లోక్‌సభకు రాబోయే మధ్యంతర ఎన్నికల దృష్ట్యా కాంగ్రెస్(ఐ) సంస్థాగత ఎన్నికలను వాయిదా వేసినట్లు కాంగ్రెస్ (ఐ) ప్రతినిధి శ్రీ వి.ఎన్.గాడ్గిల్ తెలిపారు.

ఈ ఎన్నికలను ఎప్పుడు జరిపేదీ తరువాత ప్రకటిస్తామని ఆయన తెలిపారు.

రాబోయే మధ్యంతర ఎన్నికల ప్రచార కార్యక్రమాల గురించి ఎ.ఐ.సి.సి.(ఐ) ప్రచార కమిటీ సమావేశమై చర్చలు జరిపారు.

మే 10నగాని, 18గాని లోక్‌సభకు ఎన్నికలు జరిగేందుకు కాంగ్రెస్ (ఐ) ఆసక్తి చూపుతున్నదని పార్టీ వర్గాల ద్వారా తెలిసింది.

రాజీవ్‌తో 'చంద్ర' టెలిఫోన్ చర్చ

న్యూఢిల్లీ, మార్చి 9: : అత్యంతరంగా సంభవించిన పరిణామంలో ప్రధాని శ్రీ చంద్రశేఖర్ శుక్రవారం నాడు కాంగ్రెస్(ఐ) అధ్యక్షుడు శ్రీ రాజీవ్‌గాంధీతో టెలిఫోన్‌లో సంభాషించారు.

వీరుభయులు టెలిఫోన్ సంభాషణ అయినవెంటనే వాణిజ్య మంత్రి డాక్టర్ సుబ్రహ్మణ్యస్వామి కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ రాజీవ్‌గాంధీని కలుసుకున్నారు. శ్రీ చంద్రశేఖర్, శ్రీ రాజీవ్‌ల మధ్య ఏ చర్చ జరిగిందో తెలియనప్పటికీ ఆ సంభాషణకు రాజకీయ వర్గాలు అత్యధిక ప్రాముఖ్యతనిస్తున్నాయి.

గుజరాత్ ముఖ్యమంత్రి శ్రీ చిమన్‌భాయ్ పటేల్ కూడా శ్రీ రాజీవ్‌గాంధీని కలుసుకున్నారు. కాంగ్రెస్(ఐ) మద్దతుతోనే గుజరాత్‌లో శ్రీ పటేల్ ప్రభుత్వం మనగల్గుతున్నది. నేడు ఢిల్లీకి వచ్చిన యు.పి.ముఖ్యమంత్రి శ్రీ ములాయం సింగ్ యాదవ్ కూడా శ్రీ చంద్రశేఖర్‌తో నేటిరాత్రి సుదీర్ఘంగా చర్చలు జరిపారు.

చంద్రకిది తగునా?

న్యూఢిల్లీ, మార్చి 9: : గురువారం జాతి నుద్దేశించి చేసిన ప్రధాని శ్రీ చంద్రశేఖర్ ప్రసంగంలో అనవసరంగా రాష్ట్రపతిని వివాదంలోకి లాగారని కాంగ్రెస్ (ఐ) ఆరోపించింది.

రాష్ట్రపతికి ధన్యవాదాలు తెలిపే తీర్మానం లోక్‌సభలో వీగిపోయిన పక్షంలో అది దేశ ఉన్నత పదవి పై ప్రభావం చూపుతుందని ప్రధానమంత్రి చెప్పడం ద్వారా ఈ పని జరిగిందని కాంగ్రెస్ (ఐ) ప్రతిపధి శ్రీ వి.ఎన్. గాడ్గిల్ పత్రికల వారికి చెప్పారు. పార్లమెంటు ఉభయసభల సంయుక్త సమావేశంలో రాష్ట్రపతి చేసిన ప్రసంగం ప్రభుత్వ విధానమని ప్రతి ఒక్కరికి తెలిసునని, ధన్యవాదాలు తెలిపే తీర్మానం ఆమోదించకపోవడం రాష్ట్రపతి పదవి మర్యాదకు సంబంధించినది కాదని ఆయన అన్నారు.

ప్రతి సంవత్సరం ప్రతిపక్షం ఆ తీర్మానానికి వ్యతిరేకంగానే ఓటు చేస్తున్నదని,అంటే అది రాష్ట్రపతి పదవిని కించపర్చటమా? అని ఆయన ప్రశ్నించారు.

లోక్‌సభలో ప్రధాని ప్రసంగాన్ని ప్రస్తావిస్తూ ప్రధాని కావడానికి ఎవరు ఎవరిని మోసగించింది మొత్తం దేశానికి తెలిసి ఉండగా తనను మోసగించటం గురించి ప్రధాని శ్రీ చంద్రశేఖర్ ఏ విధంగా మాట్లాడారని శ్రీ గాడ్గిల్ ఆశ్చర్యం వ్యక్తం చేశారు.

కాంగ్రెస్(ఐ) అధ్యక్షుడు శ్రీ రాజీవ్‌గాంధీ బుధవారంనాడు రాష్ట్రపతిని కలుసుకున్న అనంతరం పత్రికలవారితో మాట్లాడినప్పటి ఫోటో.

చాగల్లు డిస్టిలరీ కాలుష్యంనివారించాలి

చాగల్లు, మార్చి 9: (నవవార్త) : చాగల్లు మండల తెలుగుదేశం పార్టీ వర్షసభ్య సమావేశము అధ్యక్షులు శ్రీ కోడూరు రంగారావు అధ్యక్షతన జరిగింది. చాగల్లు యం.పి.పి. అధ్యక్షులు శ్రీ కేతా సాహెబు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. చాగల్లులోనున్న డిస్టిలరీ విడుదల చేయుచున్న కాలుష్యపు నీరును పేముల కాల్వలోకి వదలుచున్నందున ఆ నీరు విషపూరితమైన రైతులకు, వ్యవసాయానికి, పశువులుత్రాగుటకు పనికి రాకుండా పోతుందని వెంటనే దానిని నివారించాలని కోరారు.

దళ్(ఎస్)తో పొత్తుమాటకల్ల

న్యూఢిల్లీ, మార్చి 9: : ఒక రాజకీయ పార్టీగా జనతాదళ్ (ఎస్)తోను, దాని నాయకులతోను వివిధమైన పొత్తును జనతాదళ్ నేడు త్రోసిపుచ్చింది. ఆ పార్టీతో మేము సంబంధాలు పెట్టుకోము అని దళ్ ప్రతినిధి శ్రీ ఎస్. జైపాల్‌రెడ్డి విలేకరులకు చెప్పారు.

విలీనం లేదా పొత్తుకోసం తమ పార్టీని కాంగ్రెస్ (ఐ), అదేవిధంగా జనతాదళ్ కోరాయని జనతాదళ్ (ఎస్) పార్లమెంటరీ పార్టీ కార్యదర్శి శ్రీ హర్‌మోహన్ ధావన్ చేసిన ప్రకటనపై వ్యాఖ్యానిస్తూ శ్రీ జైపాల్‌రెడ్డి పై విధంగా అన్నారు.

కాంగ్రెస్ (ఐ)తో కలసి జనతాదళ్‌ను విలీనం అవకాశ వాదులుగానే జనతాదళ్ (ఎస్) నాయకులపై తమ అభిప్రాయం కొనసాగుతుందని ఆయన అన్నారు.

సాంఘిక న్యాయం, లౌకికవాద సిద్ధాంతాలకు సంబంధించి జనతాదళ్‌ను జనతాదళ్ (ఎస్) నాయకులు మోసగించారని ఆయన విమర్శించారు.

తప్పనిసరిగా జరుగనున్న లోక్‌సభ మధ్యంతర ఎన్నికల్లో తన నేషనల్ ఫ్రంటు, వామపక్ష పార్టీల మిత్రులతో కలసి జనతాదళ్ కచ్చితమైన మెజారిటీ సంపాదించగలదని గత సాయంత్రం జరిగిన దళ్ రాజకీయ వ్యవహారాల కమిటీ సమావేశం అభిప్రాయపడిందని ఆయన చెప్పారు.

నేషనల్ ఫ్రంటు సమన్వయ కమిటీ-వామపక్షాలుకూడా నిన్న సమావేశమై రాజకీయ పరిస్థితిని సమీక్షించాయి.

సద్దాంకు ఇరాన్ విజ్ఞప్తి

బహరిన్, మార్చి 9: : ఇరాకీ ప్రజల అభీష్టంమేరకు దిగిపోవలసిందిగా ఇరాక్ అధ్యక్షుడు సద్దాం హుస్సేన్‌ను ఇరాన్ అధ్యక్షుడు అలీ అక్బర్ హష్మి రఫీ సంజాని శుక్రవారంనాడు కోరారు. ప్రజా తిరుగుబాటును అణచివేసే ఏ చర్య అయినా ఇరాకీ నాయకత్వం తప్పు అవుతుందని ఆయన సద్దాంకు చెప్పారు.

తిరుగుబాటును అణచివేయడం సద్దాం, ఆయన బాత్ పార్టీ అత్యంత పెద్ద తప్పు అవుతుందని టెహరాన్‌లో వారం వారం చేసే శుక్రవారం ప్రార్థన ఉత్సవంలో రఫీసంజాని అన్నట్లు టెహరాన్ రేడియో పేర్కొన్నది. మీరు దిగివచ్చి ప్రజలతో ఒక అవగాహన చేసుకుంటే మంచిది అని ఆయన సద్దాంకు సలహా ఇచ్చారు.

"ఇరాక్ ఆధిపత్యాన్ని తీసుకొనడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నప్పుడు దానిని మీరు స్వాగతించండి. దేశ ప్రజలు గాని, ప్రాంతీయ ప్రజలు లేదా ప్రపంచం బాత్ పార్టీని గుర్తించనందున ఆ పార్టీకి పాలించడం అసాధ్యం" అని రఫీసంజాని అన్నట్లు ఆ రేడియో తెలిపింది.

ఇరాకి ప్రజల రక్తంతో తన రికార్డుకు రంగు లేనుకోవాలనుకోవడం బాత్ పార్టీ అత్యంత హేయమైన విధానమని ఆయన చెప్పారు. ఇరాక్‌లో ప్రభుత్వ వ్యతిరేక అల్లర్లు నిరంతరంగా జరుగుతున్నాయన్న వార్తల నేపథ్యంలో రఫీ సంజాని వ్యాఖ్యలు వెలువడ్డాయి.

అల్లర్లు ఇరాక్ రాజధాని బాగ్దాద్‌కు వ్యాపించాయని, షీతే పవిత్ర నగరాలు నజఫ్, కర్బలాలు తిరుగుబాటు దారుల చేతిలో ఉన్నాయని ఇరాక్, సిరియాలలో ఉన్న ఇరాకీ ప్రతిపక్ష గ్రూపులు చెప్పుకొన్నాయి.

బుధవారంనాడు సద్దాం నుంచి ఒక సందేశం అందుకున్న రఫీసంజాని పాలక బాత్ పార్టీతో సంకీర్ణ ప్రభుత్వ ఏర్పాటును యోచించవలసిందిగా ఇరాకి అనుమతి గ్రూపులకుకూడా విజ్ఞప్తి చేశారు.

కృష్ణాజిల్లాలో గృహనిర్మాణం నత్తనడక

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

విజయవాడ, మార్చి 9: కృష్ణాజిల్లాలో గృహ నిర్మాణ పనులు నత్తనడకతో సాగుతున్నాయని కార్మిక, గృహ నిర్మాణశాఖ మంత్రి శ్రీ పి. జనార్దనరెడ్డి పేర్కొన్నారు. మిగతా జిల్లాలకంటే అత్యంగా గృహ నిర్మాణ పనులు కృష్ణాజిల్లాలో జరుగుతున్నాయని, ఈ జిల్లాలో కూడా పనులు మరుగ్గా సాగటానికి చర్యలు తీసుకుంటున్నామని మంత్రి తెలిపారు.

ది నేషనల్ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ విజయవాడ వారు పాత బస్తీలోని మరుపిళ్ళ చిట్టి కేంద్ర కాంగ్రెస్ కార్యాలయంలో శుక్రవారం జరిగిన మున్సిపల్ కార్పొరేషన్ వర్కర్స్ యూనియన్ సమావేశంలో మంత్రి ప్రసంగించారు. కార్మికులకు గృహ సమస్యను పరిష్కరిస్తానన్నారు. మున్సిపల్ వర్కర్స్ త్యాగం చేసే పని ఆరోగ్యాన్ని క్షీణింప జేస్తుందని తెలిసినా పొట్టకూటి కోసం పనులు చేయక తప్పడం లేదని అన్నారు. మున్సిపల్ వర్కర్స్ అనేక సమస్యలున్నాయని, వాటిని పరిష్కరించడానికి కృషి చేస్తానని మంత్రి హామీ ఇచ్చారు. పొగాకు, సిమెంటు, మున్సిపల్ వర్కర్స్‌కు ఉన్నన్ని సమస్యలు ఇతర కార్మికులకు ఉండవన్నారు.

గృహనిర్మాణ మంత్రి ఒప్పుకోలు

సమావేశానికి మున్సిపల్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు శ్రీ పణుగు శేషగిరిరావు అధ్యక్షత వహించారు. శాసనసభ్యుడు శ్రీ ఎం.కె. బేగ్ మాట్లాడుతూ ఈ మున్సిపల్ వర్కర్స్ సంఘాన్ని కార్పొరేషన్ గుర్తించేలా మంత్రి చర్యలు తీసుకోవాలని కోరారు. సంఘ ప్రధాన కార్యదర్శి శ్రీ కె.వి. సత్యవర్ధనరావు, ఎం.ఎల్.ఎ. శ్రీమతి రత్నకుమారి మాట్లాడారు. లాగుడు బండ్ల సంఘ అధ్యక్షుడు శ్రీ రాంపిళ్ళ లక్ష్మణరావు, లాగుడు బండ్లకు పార్కింగ్‌కు స్థలం కేటాయించేందుకు మంత్రి కృషి చేయాలని కోరి వందన సమర్పణ చేశారు.

శుక్రవారం విజయవాడ ఎంప్లాయ్‌మెంట్ ఎక్చేంజిలో కంప్యూటరీ టెక్నాలజిని ప్రారంభించిన అనంతరం జరిగిన సభలో ప్రసంగిస్తున్న కార్మికమంత్రి శ్రీ పి. జనార్ధనరెడ్డి. వేదికపై శాసనసభ్యులు శ్రీమతి రత్నకుమారి, శ్రీ ఎం.కె.బేగ్ ఉన్నారు.

RAILWAY RECRUITMENT BOARD,
LALLAGUDA, SECUNDERABAD- 500 017.

NOTIFICATION OF RESUITS OF WRITTEN EXAMINATION/SPEED TEST

The Roll numbers of candidates who have been declared qualified for interview of the basis of written test speed est conducted by this Board are furnished below. The candidates have already been adivsed individually to attend the interview in this office with original certificate on the dates shown against the category. Qualjfied candidates who did not receive call letters may attend this office and obtain details.

EMPLOYMENT NOTICE No.5/89-Typist(English) - written examination held on 6.5.90 speed test on 03.11.90, 04.11.90 & 09.2.91, Interviews fixed on 21.03.91 & 22.3.91

Scheduled Caste: 11100063, 0998, 2133, 2149, 2464, 3270, 4653, 5017, 5519, 12100355, 13100751, 15100111.

Scheduled Tribe 11200262, 0717, 0767, 0853, 0999, 1099, 15200170, 15200243, 18200103, 19200038.

Unreserved 11300148, 0259, 1787, 2295, 2880, 3559, 3743, 4062, 4406, 4606, 4819, 5003, 11400112, 12300907, 1791, 1930, 2381, 2703, 13300057, 0084, 0263, 1570, 1699.

(Total fortyfive candidates only)

EMPLOYMENT NOTICE No.2/90-Junior stenographer (English)

Speed test conducted on 09.11.90 and 09.02.91 - Interviews fixed on 22.03.91

EX-SERVICEMEN:

217002, 217004.

(Total two only)

No.RRB/SC/Advt./91/4 dated 05.03.91. Chairman/RRB/SC.

RAILWAY RECRUITMENT BOARD, MADRAS

NOTIFICATION NO.43/90-91

Ref : Written Examination held on 27.1.1991 for Vocational Course in "Railway Commercial".

The following is the list of Roll numbers of candidates who have provisionally qualified in the written examination held by this Recruitment Board on 27.1.1991 at various centres for Vocational Course in "Railway Commercial". The date,time and venue for the interview will be advised to all these candidates individually.

Candidates are once again warned that any form of canvassing will disqualify them.

40110028	40110031	40110033	40110075	40110097	40110107
40110108	40110110	40110135	40110142	40110175	40110194
40110217	40110240	40110253	40110312	40110035	40115051
40115076	40115079	40115145	40115147	40115154	40115163
40115181	40115187	40115194	40115198	40115214	40115216
40115251	40115274	40115292	40115307	40115310	40115312
40115327	40115377	40115478	40115499	40115522	40115527
40115542	40115563	40115573	40115632	40215052

పడవ మునక: 12మంది దుర్మరణం

వెండ్యాలాన్ దేశ అధ్యక్షులు శ్రీ కార్లోస్ ఆండ్రెస్ పెరెజ్ శనివారంనాడు 12 కుటుంబాలకు తమ గాఢ సంతాప సర్వస్వాన్ని అందించారు. దేశ పడమటి తీరంలో శుక్రవారంనాడు ఒక బోటు మునిగిపోయింది. ఈ దుర్ఘటనలో 12 మంది- ఎక్కువమంది పిల్లలు-వీధిలో మునిగిపోయారు. బోటు అంం తాకిడికి తట్టుకోలేక తంత్రీదులవడంతో ఈ ప్రమాదం సంభవించింది. కరకస్‌కు దక్షిణంగా 420 కిలోమీటర్ల దూరంలో వున్న పైగురోట్ వద్ద నున్న టీచ్ సమీపంలో ఈ బోట్ అంం తాకిడికి గ్రోయబడి పెద్దపెద్ద కొండరాళ్ళపైకు తరలించబడి తంత్రీదులైంది. పరిసర ప్రాంతాలలో పాలను సేకరించి తిరిగి వస్తున్న ఈ బోట్‌లో 17 మంది వున్నారు.

ఈ దుర్ఘటన జరిగిన వెంటనే సంరక్షణా కార్యక్రమాలు ప్రారంభమైనాయి. నలుగురు పిల్లలు వీధిలో మునిగి వెలికితీయబడ్డారు. వారిని వెంటనే చికిత్స నిమిత్తం అస్పత్రికి తరలించారు. ఒక కుర్ర వాడి అచూకీ మాత్రం తెలియ లేదు. దేశాధ్యక్షులు ఈ దారుణ సంఘటనకు చలించిపోయి శనివారంనాడే అయా మృతుల కుటుంబాలకు తమ గాఢ సంతాప స్రకటనలను మాత్రం పంపించినే సారు.

వార్తాప్రసారంలో విప్లవాత్మకమైన ప్రగతి

కేప్‌కనవెరాల్‌లో మనుషులు లేని డెల్టా-2 రాకెట్ శుక్రవారంనాడు ప్రయోగించబడింది. సెట్‌లైట్ నెట్‌వర్క్‌కు సహాయకారిగా 100 మిలియన్ డాలర్ల వ్యయంతో నిర్మించబడానికిగాను ఈ రాకెట్‌ను ప్రయోగించారు. ఈ సెట్‌లైట్‌ను గల్ఫ్‌లో యుద్ధ వార్తావిశేషాలు ఉపయోగించారు.

ఈ రాకెట్‌ను 'మెడొవ్నెల్ డగ్లస్ స్పేస్ సిస్టమ్స్ కంపెనీ' వారు నిర్మించారు. కేప్ కనవెరాల్ నుంచి శుక్రవారం సాయంత్రం ఈ రాకెట్‌ను ఆవిష్కరించారు. రాకెట్ సమాయానంగా ఎటువంటి ఇబ్బందులు లేకుండా ప్రయోగించబడిందని మెడొవ్నెల్ డగ్లస్ ప్రతినిధి ఒకరు తెలిపారు.

లండన్ స్థావరంగా నిర్భరమవుతున్న అంతర్జాతీయ మరిటైం సెట్‌లైట్ ఆర్గనైజేషన్‌కు సంబంధించి ఆ సంస్థకి నిర్భరమవ్వ నాలుగు సెట్‌లైట్‌లు పరంపరలో ఈ 'డెల్టా-2' రెండవదానిని సరిగ్గా నిలబెడుతున్నది.

63 దేశాల సహకారం పొందిన ఈ బృహత్తర పథకాన్ని, కార్యక్రమాన్ని 'ఇన్మార్సాట్' అని పిలుస్తున్నారు. సూక్ష్మమైన సెట్‌లైట్ సెర్మినల్స్ ద్వారా మొబైల్ టెలిఫోన్ సర్వీస్ ప్రత్యేకంగా జరుగుతుంది. అంతేకాదు ఓడలో, విమానాలలో; భూతలం మీద గం వాహనాలలో ఈ సంచారక టెలిఫోన్ సౌకర్యాన్ని స్రపంచమంతటా ఉపయోగించుకోవచ్చును.

ఇన్మార్సాట్‌కు ప్రతిరూపమైన ఇన్మార్సాట్-2 - రెండవ సెట్ లైట్‌గా అట్లాంటిక్ సముద్రం ఉపరితలంపై 22 వేల మైళ్ళ పరిధిలో ఉపయోగించవచ్చు. మూడవ, నాలుగవ సెట్‌లైట్‌లు కూడా ఈ ఏడాదిలోనే ప్రయోగించబడనున్నాయి. సాంకేతిక శాస్త్ర పరిజ్ఞానంలో అంచెలంచెలుగా ఎదుగుతున్న శాస్త్రజ్ఞుల మేధస్సును మనం అభినందించి తీరవలసిందే.

'భర్తలను' చంపించిన వనితా శిరోమణి

న్యూఢిల్లీ ఈశాన్యప్రాంతంలో జిల్లా పోలీసులు ఒక మహిళను, ఆమె కొడుకును, అతని సహచరున్ని శుక్రవారం నాడు అరెస్టు చేసారు. కారణంమేమిటంటే ఈ నెల మొదటి వారంలో ఆమె రెండవ భర్త ఎంతో గొప్ప తెలివితేటలతో హత్య చేయబడటమే!

ఆ వనితారత్నం పేరు మాయు. ఈశాన్య ఢిల్లీలో జగత్‌పురిలో నివాసముంటున్నారు. పన్నెండేళ్ళ క్రితం ఈమెనారు తన మొదటి భర్తను కూడా మనంగా హత్య చేయించారన్న ఆరోపణ కూడా వుంది. మొదటి భర్త పేరు పూల్ చంద్. కైకుమార్ అనే ఇక్షువాడితో అక్రమ సంబంధం ఏర్పరచుకున్న మాయు పూల్ చంద్‌ను కైకుమార్ చేత చంపించారు. పూల్ చంద్ హతమైన తరువాత మామూలుగానే కైకుమార్ మాయుకు ద్వితీయ పతిదేవుడీనా మారాడు.

ఇక రెండవ పుట్టంలోకి వస్తే మరికొన్ని విషయాలు తెలుస్తాయి.మాయుకు అప్పటికే ఇద్దరు కూతుర్లు, ఇద్దరు కుమార రత్నాలు వున్నారు. ఇద్దరు కూతుర్లెంకు వివాహాలయి వెళ్ళిపోయారు. కైకుమార్‌కు మాత్రం ఈ మిగిలిన ఇద్దరు పుత్రరత్నాలు ఉండటం ఇష్టంలేదు. చిన్నపాటి మర్షణలు తరచుగా ప్రారంభమైనాయి. ఒక శుభముహూర్తంలో ఈ ఇద్దరి కొడుకులను బయటకు తరిమేశాడు.

ఇక ముచ్చటగా మూడవ పుట్టం. ఈ నెల 2వ తేదీన పెద్దకొడుకు సురేంద్ర మాతృదేవి దగ్గరకు వచ్చాడు. హర్యానాలోని సోనేపట్ జిల్లాలో గానా గ్రామానికి తనతో రావలసిందని కోరాడు. అక్కడ అతని సోదరి బాం తీవ్ర అస్వస్థతతో బాధపడుతున్నది. ఆమెను చూడటానికి తనతో ప్రయాణం కావలసిందిగా తల్లిని కోరాడు. అప్పటికే కైకుమార్‌తో మొహం మొత్తి విసిగిపోయిన మాయు నారు ముందు కైకుమార్ సంగతేమిటో ఒక మాట చూడమని సెలవిచ్చారు.

అంతే, సురేంద్ర, తన మిత్రుడు కల్లుతో కంసి తన సొంతూరు తండ్రినారిని లాంపూర్ గ్రామ సమీపంలోని ఒక వ్యవసాయక్షేత్రంలోకి మధ్యరాత్రి తీసుకువెళ్ళి చచ్చేవరకు బాదారు. ఇంతే సంగతులు. చావబాదటం హత్యగా పోలీసులతో గుర్తించబడింది. తల్లి కొడుకులను, అతని ప్రాణమిత్రుడు కల్లుని అరెస్టుచేసారు.

దినఫలం

ఆదివారం
10-3-1991
గంటల పంచాంగము

శ్రీ ప్రమోదనామ సం.ఫాల్గుణ మాసం, బ. నవమి : ఆదివారం

1991వ సంవత్సరము, మార్చి 10, ఆదివారం, ఆది: బ. నవమి: ఉ 7-57, మూల : వ. 8-04, శేష వర్జ్యం. : 8-04 వరకు, వర్జ్యం: సా. 6-49 మొదలు 8-37 వరకు.

1991వ సంవత్సరము, మార్చి 11, సోమవారం, సోమ: బ. దశమి: వ. 10-21, పూ.షా : వ. 10-56, వర్జ్యం: సా 7-45 మొదలు 9-31 వరకు.

మేషం : కార్యకలాపమందు అశ్రద్ధ అనవసరం. ధనలోపానికి దారితీయకండి. పత్రికా రంగాన ప్రసిద్ధియున్నది. గ్రహించాలి.

వృషభం : శుభదాయక దినం. ధనజిజ్ఞ, కార్యసాధన, యత్న కార్యానుకూలత, ఉద్యోగ వృత్తులందు మేలున్నది, గ్రహించాలి.

మిధునం : ప్రజారంగాన వృద్ధి, ఆశయసిద్ధి, కళారంగాన వృద్ధి, అయినవారి స్నేహం, శుభకార్యాలోచనకు ఆకరం. అప్పులు వసూలు కానున్నవి, గ్రహించాలి

కర్కాటకం : ధనలోపం లేదు, కార్యలోపం లేదు. ప్రతిష్ఠకు లోపం లేదు. వృత్తిలోపం రాదు. కళారంగాన వృద్ధి, ఆదాయమందు పెంపు.

సింహం : కళారంగాన ప్రసిద్ధియున్నది. అయినవారి సంబంధం నిశ్చయం కానున్నది. కళాసాహితి రంగాన అనుకూలత యున్నది, గ్రహించాలి.

కన్య : అభిమానులున్నారు. ఆదాయవృద్ధి. కళారంగాన వృద్ధి, పదిమందిలో కీర్తి, కొందరకు రాజకీయంగా మేలున్నది.

తుల : ధనలోపం లేదు. వ్యవహార విజయమున్నది. కార్యసిద్ధి, సభా మర్యాద, రాజకీయంగా మేలున్నది, నూతన మిత్ర సహాయం.

వృశ్చికం: పదిమందిలో ప్రతిష్ఠ రానున్నది. చిత్ర కళారంగాన వృద్ధి యున్నది. కార్యసిద్ధి, వ్యవహార రంగాన ప్రసిద్ధి యుండును.

ధనుస్సు : నూతన మిత్ర సమాగమం. ఆదాయవృద్ధి. కార్యసిద్ధి, బహుదూరం వెళ్లవలసిన అగత్యమున్నది. నూతన మిత్ర సమాగమం

మకరం : రాజకీయంగా అనుకూలం. కార్యసిద్ధి, యత్నకార్యసిద్ధి, ప్రతిష్ఠ, దూర ప్రయాణం చెప్పవచ్చు. వ్యవహారమున్నది, అయినా మేలే.

కుంభం : ధనలోపం లేదు. వ్యవహారమందు ప్రసిద్ధి ఏర్పడుతుంది. అపూర్వ వస్తు సేకరణకు ఆస్కారం. కృషిలోపం లేకుంటే అంతా మేలే సభా మర్యాదకు లోపం లేదు.

మీనం : సాధు సజ్జన సహవాసం, ఆదాయవృద్ధి, కార్యసిద్ధి, బంధువర్గీయుల రాక 'గురుని' అనుగ్రహాన శుభ కార్యాలోచనలు.

- విద్వాన్ కోటనత్యరంగయ్యశాస్త్రి

అయిదు ఇరాకీనగరాలపై తిరుగుబాటువర్గాలదుడుపు

లండన్, మార్చి 9 . తమ సుస్థితుడ్ల అయిదు ఇరాకీ నగరాలపై దుడుపు సాధించామనీ, అయితే ప్రెసిడెంట్ సద్దాం హుస్సేన్ ప్రభుత్వం, రెండు తిరుగుబాటుదార్ల కేంద్రాలను మెసలకుండా చుట్టుముట్టిందనీ, లండన్ ప్రాతిపదికగా నెలకొనివున్న ఇరాకీ తిరుగుబాటు బృందాలు శుక్రవారంనాడు తెలియచేశాయి

నజాఫ్, కర్బలా అనే రెండు పవిత్ర నగరాలను, సద్దాంకు విధేయమైన దళాలు చుట్టుముట్టినవని లండన్‌లో వెలువరించిన ఒక ప్రకటనలో ఇరాక్‌లోని ఎస్.సి.ఐ.ఆర్. ఐ అనగా ఇస్లామిక్ రివల్యూషన్ సుప్రీం కవున్సిల్ తెలియచేసింది.

అక్కడ తిరుగుబాటును అణచివేయుటకు అన్నిరకాలయిన ఆయుధాలను వుపయోగించటం జరుగుతుందని సైన్యం ఒక సందేశం పంపటాన్ని బట్టి రసాయనిక ఆయుధాలను, సామూహిక విధ్వంసాన్ని కల్గించే ఆయుధాలనూ ఉపయోగించేందుకు ఇది స్పష్టమైన సంకేతం అని ఆ ప్రకటనలో వివరించారు.

ఈ ఆటవిక ప్రయత్నం ఆపటానికి ప్రమేయం కల్పించుకొనవలసినదిగా, ఇరాక్‌లోని ఇస్లామిక్ రివల్యూషన్ కవున్సిల్ (అనగా ఎస్.సి.ఐ ఆర్ ఐ) ఇస్లామిక్ సమూహాలకు ప్రపంచ సమాజాలకూ విజ్ఞప్తి చేసింది

మేజర్ ఖలీద్ అబీద్ ఇబ్రహీం అనే ఒక ఆర్మీ ఆఫీసర్, తిరుగుబాటుదారులలో చేరి, తన సేనలను కూడా అట్లాగే చేయవలసిందిగా ఉత్తర్వు చేశారు అని ఎస్ సి.ఐ ఆర్.ఐ. తెలియచేసింది.

బస్రా దక్షిణ ప్రాంతంపై, నజాఫ్, అమరా, సురేమానియా, ఖానాకీన్ లపై తిరుగుబాటుదార్లకు పూర్తి అదుపు ఏర్పడి వుందనీ, స్థానికంగా ఎన్నుకొనబడిన కమిటీలు ఆ పట్టణాలలో పరిపాలన నిర్వహిస్తున్నవనీ, ఎస్.సి.ఐ. ఆర్.ఐ. తెలియచేసింది.

ఈశాన్య ఇరాక్‌లోని సులేమానియా రాష్ట్రం అంతా, కుర్దిష్ తిరుగుబాటుదార్ల అదుపులో వుంది అని, ఇరాకీ కుర్దిస్తాన్ ప్రంటుకు చెందిన జలాల్ తంబానీ చెప్పారు. ఆ రాష్ట్రంలో 32వ ఆర్మీడివిజన్ ప్రధాన కార్యాలయం స్వాధీనం చేసుకోబడిందని ఆయన అన్నారు.

ఇరాకీ సాయుధ దళాలలో పలువురు ప్రతిఘటన దళాలలో చేరిపోయారు. కొన్ని సందర్భాలలో భద్రతా దళాలు చెలరేగుతున్న అశాంతిని లగాడి వేయటానికి శతఘ్ని సహితమైన హెలికాప్టర్‌లను వుపయోగించారు అని శ్రీ తలబాన్ చెప్పారు.

ప్రదర్శకులలో ఎందరు చనిపోయారో, గాయపడ్డారో సరైన అంకెలు, వివరాలూ, లభించలేదు.

అనేక ఇరాకీ తిరుగుబాటు సంస్థల కలయిక అయిన ఎస్ సి.ఐ ఆర్.ఐ. తనకు సమాచారం టెహరాన్‌లోని ఆఫీస్ నుంచి అందినట్లు పేర్కొన్నది.

రెండు రోజులు బట్టీ పెద్ద ఎత్తున ప్రదర్శనలు జరుగుతున్న అనేక బాగ్దాద్ శివార్లను గురించి కూడా ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

30 వేలమంది తిరుగుబాటుదార్లు హతం

ఇరాక్‌లో వారంరోజులుగా ప్రెసిడెంట్ సద్దాం హుస్సేన్‌పై సాగుతున్న తిరుగుబాటులో, ఇప్పటివరకు 30 వేల మందికి పైగా మృతిచెందారని, ఇరాకీ ప్రతిపక్ష నాయకులొకరు పేర్కొన్నారు.

దక్షిణ ఇరాక్‌లోని అత్యధిక ప్రాంతాలలో ఇస్లామిక్ పోరాటవాదులు అదుపు వహించి వున్నారని కూడా, ఎస్.సి.ఐ.ఆర్ ఐ. నభ్యుడు, షేక్ అబూ మయిదమ్ అల్-సిగర్ చెప్పారు.

అయితే సగీర్ ప్రకటనను ధ్రువీకరించుకొనేందుకు దారికనపడలేదు.

అయితే, బేరూట్‌లో ఆయన ప్రధాన కార్యాలయంలో విలేఖర్ల గోష్ఠిలో ఈ కాలంలో అమరవీరులైన వారు 30 వేలకి మించారు. ఇంకా గాయపడ్డవారు పేరే వేల సంఖ్యలో వున్నారని ధ్రువంగా చెప్పారు.

రక్షించబోయి బుగ్గిపాలయ్యారు

ధర్మవరం, మార్చి 9- (నవవార్త) అనుకోకుండా అగ్నిప్రమాదం జరగటంతో, యింటిలోనున్న వారిని రక్షించబోయి, పరిసర గృహస్థులు తమ ప్రాణాలను పోగొట్టుకున్న సంఘటన ఫిబ్రవరి 27 రాత్రి ధర్మవరంలో జరిగింది

ధర్మవరంలోని ఒక సినిమాథియేటర్లో ఆపరేటరుగా పనిచేస్తున్న శ్రీ జింకల క్రిష్ణరంగయ్య, డ్యూటీపై వెళ్లిన తర్వాత రాత్రి 11-30 గంటల ప్రాంతంలో అతనియింటిలో కరెంట్ షార్ట్ సర్క్యూట్‌తో స్విచ్‌లోర్డు అంటుకొని, క్రింద నున్న కిరోసిన్ డబ్బా అంటుకోవటంతో మంటలు లేచాయి

ఈ మంటలను క్రిష్ణరంగయ్య యింటిలోని వారు కేకలు పెట్టటంతో, వారిని రక్షించు నిమిత్తం పక్కయింటి వారైన బూతూరి సత్యనారాయణ (54), షేక్ ఫైజల్‌వలి (35)లు ఆ యింటిలోనికి ధైర్యంగా వెళ్లారు, ఇంతలో మంట లదికం కావటంతో ఊపిరాడక,యిద్దరూ అక్కడే మరణించారు.

వలు కాలిన క్రిష్ణరంగయ్య కుమారుడు జింకల రాఘవేంద్ర (5) ధర్మవరం ఆస్పత్రిలో మరణించాడు. తీవ్రంగా కాలిన క్రిష్ణరంగయ్య భార్య అమారాధ, కూతుళ్లు సరళాదేవి అనంతపురం ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నట్లు పోలీసులు వివరించారు.

సత్యబాబు కుమారుడు జోసెఫ్ తన తండ్రిని రక్షించుకునేందుకు మంటల్లోకి ప్రవేశించి తీవ్రంగా గాయపడ్డ తండ్రిని మాత్రం రక్షించుకోలేకపోయాడు.

ఇరాకీ ప్రతిపక్ష వర్గాలతో ఇరానియన్ నేత చర్చలు

డమాస్కస్, మార్చి 9 : ఇరాన్ ఉపాధ్యక్షుడు హసన్ హబీబీ ఇరాకీ ప్రతిపక్ష నాయకులతో సమావేశం జరిపారు. దీనివలన యుద్ధానంతరం ప్రెసిడెంట్ సద్దాం హుస్సేన్‌పై చెలరేగిన తిరుగుబాటుకు ఇరానియన్ మద్దతు వ్యక్తం అయినట్లుగా కనిపిస్తున్నది. శుక్రవారం నాడు మత వర్గాలతోను, లౌకిక వర్గాలతోను కూడా జరిగిన ఈ సమావేశం వలన ఇరాక్‌లో ఇస్లామిక్ రిపబ్లిక్‌ను ఏర్పాటు చేయాలనే ఉద్దేశం ఇరాన్‌కు ఉన్నట్లు ఏమీ కనిపించలేదు. శ్రీ సద్దాం వారసుని ఎంచుకొనుటలో ఇరాకీ ప్రజల స్వేచ్ఛను ఇరాన్ మన్నిస్తుందని కూడా ఇది రుజువు చేస్తున్నదని ఇరాకీ ప్రతిపక్షం వారు ఒకరు చెప్పారు. ఈ సమావేశం మామూలు కార్యావరణ ప్రక్రియలో భాగంగా జరిగినదే అని ఇరాన్ అధికార వార్తాసంస్థ "ఇస్లామిక్ రిపబ్లిక్ న్యూస్ ఏజెన్సీ" (ఇర్నా) డమాస్కస్‌లోని ప్రతినిధి ఒకరు అభివర్ణించారు. లెబనాన్‌లోని పాశ్చాత్య బందీల విడుదల సమస్య గురించి కూడా చర్చించబడిందని మాత్రం తాము విశ్వసించటం లేదని ఆయన చెప్పారు. ఒకవేళ చర్చించి వుంటే అది మాకు తెలియచేయబడలేదు అని అన్నారు.

హోమీ బందీలను అట్టేపెట్టుకోవటం నిష్ప్రయోజనం అనే సంగతి ఈ యుద్ధంవలన ప్రజలు గ్రహించగలిగేట్లుగా తగిన మార్పులు కొన్ని వచ్చాయని ఆశించటం మాత్రమే మేము చేయగలిగింది అని సైట్‌హౌస్ ప్రతినిధి మార్టిన్ పిట్స్‌టాటర్ పేర్కొన్నారు.

డ్రైవర్‌కు జరిమానా

తిరుమల, మార్చి 9 (నవవార్త) : తిరుపతి నుండి తిరుమల ప్రయాణిస్తున్నప్పుడు బస్సుకు బ్రేకులు మంచిస్థితిలో వున్నప్పటికీ ప్రమాదానికి కారకుడైన డ్రైవర్ శ్రీ ముత్తప్పకు, సంచార కోర్టు మెజిస్ట్రేట్ శ్రీ చంద్రశేఖరరెడ్డి రు.150 లు జరిమానా విధించారు. బి. శ్రీనివాసులు అనే టాక్సీడ్రైవర్ తన టాక్సీలో యాత్రికులను తీసుకొని వస్తూ స్వల్ప ప్రమాదానికి కారకుడయాడన్న కారణంగా పోలీసులు కేసుమరిజిష్టరుచేసి కోర్టుకు హాజరుపరచగా అతనికి రు.250 లు జరిమానా విధించారు.

తిరుమల రెండవటౌన్ పోలీసులు మొత్తం 50 కేసులను కోర్టుకు హాజరుపరచగా మొత్తం రు.1430 లు జరిమానాగా వసూలుచేయటం జరిగిందని శ్రీ గురుమూర్తి, శ్రీ మొదిలప్పలు తెలిపారు.



ఉదయం:

7-00: ఉదయం ప్రసారాలు
8-00: బాలమందిరం
8-15: సుమాంజలి
8-30: ప్రాయోజిత కార్యక్రమం
9-00: నెట్‌వర్క్ కార్యక్రమాలు

మధ్యాహ్నం:

1-00: ప్రాంతీయ భాషాచిత్రం
3-45: క్రీడారంగం

సాయంత్రం:

5-30: తెలుగు చలనచిత్రం- బాలమిత్రుల కథ
7-30: వార్తలు
7-45: చలనచిత్రం తరువాయిభాగం
8-30: సమాచార్
9-00: ఇతిహాస్‌కాగవా
9-30: ఇంగ్లీషు వార్తలు
9-50: ఫోకస్
10-20: జాతీయ నృత్యకార్యక్రమం



ఉదయం:

6-10: భక్తిరంజని
7-00: సూక్తిసుధ
7-15: లలిత సంగీతం
7-35: సరసవినోదిని
7-45: వినుచిన్నారి
8-30: నాదస్వరం
9-30: బొమ్మరిల్లు
11-40: ఉన్నతపాఠశాల విద్యార్థులకు

మధ్యాహ్నం:

12-05: కథలపారి
2-10: పిహెచ్. కృష్ణకుమారి గాత్రం

సాయంత్రం:

5-30: యువవాణి
7-15: పంటసీమలు
7-45: కాంతిరేఖలు
8-00: లలితసంగీతం
8-15: నర్తనశాల బుర్రకథ

Printed and Published for Nageswararao Estates Ltd, by **S. Nageswara RAo**, *at the Andhra Patrika Press, Gandhinagar, VIJAYAWADA-520 003, Editor* **G. Sreerama Murthy**, *(Vijayawada), Phones Business: 61247, 61248, Editorial : 75667.*


గౌ॥ శ్రీ ఎన్. జనార్దన రెడ్డి
ముఖ్యమంత్రి, ఆంధ్రప్రదేశ్

శ్రీ రాయపాటి సాంబశివరావు
అధ్యక్షులు, 20 సూత్రాల కార్యక్రమం

ఆంధ్ర ప్రదేశ్ లో 20 సూత్రాల కార్యక్రమం సాధించిన ప్రగతి

ముఖ్యమంత్రి శ్రీ ఎన్. జనార్దనరెడ్డి గారి చైతన్యవంతమైన నాయకత్వంలో రాష్ట్రప్రభుత్వం సమాజంలోని అట్టడుగు వర్గాల ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని 20 సూత్రాల కార్యక్రమాన్ని ముమ్మరంగా అమలు చేస్తోంది. ఈ పథకం అమలు తీరుతెన్నులను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ, శీఘ్రగతిన ప్రగతి ఫలితాలు అంది వచ్చేందుకు కృషి చేసే ఉద్దేశంతో ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం శ్రీ రాయపాటి సాంబశివరావు అధ్యక్షతన ఒక కమిటీని నియమించింది.

1990-91 ఆర్థిక సంవత్సరం జనవరి నెలాఖరుకు రాష్ట్రంలో 20 సూత్రాల కార్యక్రమం క్రింద సాధించిన ప్రగతి వివరాలు :

- సమీకృత గ్రామీణాభివృద్ధి లక్ష్యంతో చేపట్టిన పనుల ద్వారా రూ 52 38 కోట్ల ఖర్చుతో 2,31,198 మంది బలహీనవర్గాల వారికి ఆర్థిక ప్రయోజనాలు.
- జవహర్ రోజ్‌గార్ యోజన క్రింద రూ. 104 40 కోట్ల ఖర్చుతో 475 51 లక్షల శ్రామిక పనిదినాల కల్పన
- రూ 7 95 కోట్ల వ్యయంతో 10,696 చిన్న పరిశ్రమల ఏర్పాటు
- రూ 2 50 కోట్ల వ్యయంతో 13,085 ఎ. విస్తీర్ణంలో పట్టుపరిశ్రమాభివృద్ధి
- మైక్రోవాటర్ షెడ్ పథకాలక్రింద రూ. 6.40 కోట్ల ఖర్చుతో 159 ప్రాంతాల్లో నీటి సాగు అభివృద్ధి.
- నిరుపేదలకు 24,651 ఎకరాలు మిగులు భూమి పంపిణీ - 5,882 మంది షెడ్యూల్డ్ కులాల వారితో సహా 15,558 కుటుంబాలకు ప్రయోజనం
- వెట్టిచాకిరి నుంచి విముక్తులైన 483 మంది శ్రామికులకు పునరావాసం
- రూ 7 51 కోట్ల వ్యయంతో 923 గ్రామాల్లో మంచినీటి వనర్ల ఏర్పాటు
- వ్యాధి నివారణ కార్యక్రమాల క్రింద 13 63 లక్షల బాలబాలికలకు ప్రయోజనం
- గ్రామీణ ప్రాంతాల్లో 692 సామూహిక మరుగుదొడ్లు ఏర్పాటు 7,370 కుటుంబాలకు మరుగుదొడ్లు నిర్మాణానికి ఆర్థిక ఫలితం
- 3,422 మంది వికలాంగులకు జీవనోపాధి
- 3.54 లక్షలకు పైగా స్టెరిలైజేషన్ శస్త్ర చికిత్సలు.
- 116 బ్లాకులలో సమీకృత శిశు అభివృద్ధి కార్యక్రమం అమలు
- 13,489 అంగన్ వాడీల ఏర్పాటు
- సమీకృత గ్రామీణాభివృద్ధి పథకాల క్రింద 2,12,064 మంది షెడ్యూల్డ్ కులాల అభ్యర్థులకు రూ. 55 10 కోట్లు ఆర్థిక సహాయం. 57,430 మంది షెడ్యూల్డ్ తెగల అభ్యర్థులకు రూ 15.70 కోట్లు ఆర్థిక సహాయం
- గ్రామీణ నివాసాలకు 38,467 ఇళ్లస్థలాల పంపిణీ 66,393 ఇళ్ల స్థలాల్లో గృహనిర్మాణానికి రూ. 48.36 కోట్లు ఆర్థిక సహాయం
- ఇందిరా ఆవాస్ యోజన క్రింద 3,586 మంది బలహీనవర్గాల అభ్యర్థులకు గృహవసతి.
- పట్టణ ప్రాంతాల్లో ఆర్థికంగా బలహీనవర్గాలకు చెందిన 4,149 కుటుంబాలకు గృహవసతి కల్పన
- మురికి వాడల్లోని సుమారు 1 85 లక్షలమంది బలహీనవర్గాల ప్రజలకు రూ 5.17 కోట్ల వ్యయంతో జీవన స్థితిగతుల మెరుగుదల
- రాష్ట్ర వ్యాప్తంగా 19 53 కోట్ల మొక్కలు నాటేందుకు రూ 4 80 కోట్ల వ్యయం
- కొత్తగా 110 చౌకధర దుకాణాల ఏర్పాటు
- 177 గ్రామాల విద్యుదీకరణ, 30,254 వ్యవసాయ పంపుసెట్ల విద్యుదీకరణ.
- బలహీన వర్గాలకు చెందిన ఇళ్లలో 64,855 పొగలేని పొయ్యిల ఏర్పాటు
- 4,263 బయోగ్యాస్ ప్లాంట్ల ఏర్పాటు



కమిషనరు, సమాచార, పౌరసంబంధాల శాఖ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

తృతీయ వర్ధంతి

జోహార్! జోహార్!

పేద ప్రజల అండే నీ గుండై - సర్వజన న్యాయం నీ లక్ష్యమై...
జీవించిన యువకిశోరం - U.S.O. కిష్టు శాఖ అధ్యక్షులు
న్యాయశాస్త్ర పరీక్షలు విజయవంతంగా ముగించి తిరిగి వస్తూ...
కిరాయి కిరాతక శక్తుల కసాయి హస్తాలకు బలై కన్ను మూసిన
అమర జీవి

దేవినేని మురళి M.A. B.L.,

మరియు నీకోసం ప్రాణాలిచ్చిన **ప్రాణ మిత్రులకు**
ఆర్తితో.. ఆర్ద్రతతో ఘటిస్తున్నాం శ్రద్ధాంజలి!

పరోపకారమే పాపమై
న్యాయమే అన్యాయమై
కుంకరించిన కసాయిలను
కానలేక కనుమరుగైన నేస్తం!
మరువలేము-మరచిపోము
నీ మమత - నీ సమత!

నీ బాటే ఒక పాఠమై
నీ ఆశే మా శ్వాసై
ఆశయాన్ని సాధిస్తాం
క్రాంతి పథాన నడిపిస్తాం!

నీ ఆశయాల స్ఫూర్తితో
ముందడుగు వేస్తాం!
నీ బాటలో
తుదివరకు సాగుతాం!

మదమెక్కిన కులపిశాచి
మత్తును వదిలిస్తాం!
కనుకానని కసాయిల
కళ్ళను తెరిపిస్తాం!

కుటిల కులరాజకీయాన్ని
కూకటి వ్రేళ్ళతో పెకలిస్తాం!
అంతదనుక - శాంతి చెందక
విశ్రాంతి పొందక
అవిశ్రాంతంగా ఆరాటంతో
పోరాడుతామని ప్రతిజ్ఞ చేస్తూ....

★ దేవినేని రాజశేఖర్ MLA
దేవినేని మురళి యూత్
★ యునైటెడ్ స్టూడెంట్స్ ఆర్గనైజేషన్ (USO)
★ క్రాంతి యూత్ అసోసియేషన్